

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 132, పేజీలు : 12 వెల : 6.50

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటను వేస్తూ.. వారి చదువుల భారాన్ని తన భుజాలకెత్తుకున్న జగనన్న ప్రభుత్వం..



వరుసగా నాలుగో ఏడాది.. ...2023-24 విద్యా సంవత్సరానికి

# జగనన్న విద్యా కానుక

...బడికెళ్ళడం ఇక వేడుక!!



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న **43,10,165** మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. **1,042.53** కోట్ల ఖర్చుతో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ..
నేడే పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగువల్ పాఠ్య పుస్తకాలు ( ఒక పేజీలో ఇంగ్లీష్, మరో పేజీలో తెలుగులో పాఠ్యాంశాలు), నోట్‌బుక్‌లు, వర్క్ బుక్‌లు, 3 జతల యూనిఫామ్ క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు తో పాటు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీ (6-10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ (1-5 తరగతి పిల్లలకు) తో కూడిన జగనన్న విద్యాకానుక కిట్..

## బడులు తెరిచిన తొలిరోజే అందజేత..

"జగనన్న విద్యాకానుక" కిట్‌కు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (QCI) తో సహా 4 దశల్లో నాణ్యతా పరీక్షలు..

ప్రతి విద్యార్థికీ దాదాపు రూ 2,400ల విలువైన జగనన్న విద్యా కానుక

| సంవత్సరం | వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|
| 2020-21 | 648.10 |
| 2021-22 | 789.21 |
| 2022-23 | 886.69 |
| 2023-24 | 1,042.53 |

ఇప్పటివరకు జగనన్న విద్యాకానుక పై చేసిన మొత్తం వ్యయం.. **3,366.53**

గత ప్రభుత్వంలో స్కూల్స్ తెరిచి 6-7 నెలలైనప్పటికీ యూనిఫామ్‌ల సంగతి దేవుడెరుగు, కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితి.. ఇక ఇతర వస్తువుల ఊసే లేదు..

ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ జగనన్న ప్రభుత్వంలో పాఠశాలలు తెరిచిన రోజే 10 వస్తువులతో కూడిన "జగనన్న విద్యా కానుక" కిట్ అందజేత..













## తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| **పథకం పేరు** | **లబ్ధిదారుల సంఖ్య** | **అందించిన మొత్తం రూ. కోట్లలో** | **పథకం వివరాలు** |
| జగనన్న అమ్మ ఒడి పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 19,674.34 | లేదు |
| జగనన్న విద్యా కానుక | 47,40,421 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| జగనన్న గోరు ముద్ద (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో మొత్తం 45,975 స్కూల్స్‌లో అభివృద్ధి పనులు.. | 15,715 (స్కూల్స్) 22,344 (స్కూల్స్) | 3,669.00 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) కట్టుబాట్ల నుండి స్వేచ్ఛలోకి.. | 10,01,860 | 32.00 | లేదు |
| డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ... 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు | 5,18,740 | 685.87 | లేదు |
| జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ళ తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| జగనన్న వసతి దీవెన వసతి, భోజన ఖర్చుల కోసం.. | 25,17,245 | 4,275.76 | |
| జగనన్న విదేశీ విద్యా దీవెన QS మరియు TIMES ర్యాంకుల ప్రకారం వరల్డ్ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి రూ. 318 కోట్లు ఫీజు బకాయిలు.. |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | | **రూ. 60,329.42 కోట్లు** | |

## కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా..

రాబోయే రోజుల్లో ప్రతి బడిలో ఇంగ్లీషు మీడియంతో సీబీఎస్ఈ సిలబస్ తీసుకువస్తూ... డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు బోధించే దిశగా తొలిదశ "మనబడి నాడు నేడు"లో అభివృద్ధి పరిచిన 6 నుండి 10వ తరగతి వరకు ఉన్న 30 వేల పైచిలుకు క్లాస్ రూములలో బైజూస్ కంటెంట్ తో కూడిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ తద్వారా సులభంగా అర్థమయ్యేలా డిజిటల్ బోధన.. ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు.. 1-5 వరకు ప్రతి స్కూల్లో ఉండేలా 10 వేల స్మార్ట్ టీవీలు కూడా ఏర్పాటు దిశగా అడుగులు..

మొదటిదశ "మనబడి నాడు నేడు"లో పనులు పూర్తయిన 15,715 స్కూళ్లలో ఈ ఏడాది జూలై 12 నాటికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (IFP) ఏర్పాటు పూర్తి.. రెండో దశలో భాగంగా 22,344 స్కూళ్లలో ఈ ఏడాది డిసెంబర్ 21 నాటికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏర్పాటు పూర్తి.. ఇక మిగిలిన స్కూళ్లకు మూడోదశలో ఐఎఫ్‌పీలు..

8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్‌లు.. 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బైజూస్ కంటెంట్.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్.. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్ నెట్ అందించేందుకు చర్యలు..

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో దీన్ని ప్రవేశపెడుతూ తర్ఫీదు ఇస్తూ టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. అమెరికన్ సంస్థ ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం...

"జగనన్న విద్యా కానుక "ద్వారా పొందిన వస్తువుల్లో ఏమైనా ఇబ్బందులుంటే విద్యార్థులు తమ స్కూల్ హెడ్మాస్టర్ కు వాటిని అందిస్తే వారం రోజుల్లో రీప్లేస్ చేస్తారు.
మరే ఇతర ఫిర్యాదులున్నా **14417** టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయండి..



థాంక్యూ జగన్ మామయ్య..

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి 12 జూన్, 2023 నాడు ఉదయం 9 గంటలకు "జగనన్న విద్యా కానుక" క్రింద విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానల్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వారాణసిలో ఆదివారం జరిగిన జి-20 సదస్సులో కళాకారుల డోలు వాయిస్తున్న జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రి టకెయ్ షన్‌కేసుకే

# తెలంగాణలో వడగాల్పులకు 15 రోజుల్లో 17 మంది మృతి

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కడా తగ్గడం లేదు. మృగశిర కార్తె వచ్చినా ఉష్ణోగ్రతల్లో మార్పు రావడం లేదు. భానుడు భగ భగ మంటుండటంతో ప్రజలు ఠారెత్తిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో రాష్ట్రం ఉడికి పోతోంది. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకూ అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 40 నుండి 45 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీనికి తగినట్లుగా మరోపక్క వడగాల్పులు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 57 మండలాల్లో వడగాలులతో వణికిపోతున్నారు. కాలు తీసి బయటపెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి కలుగుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు ప్రస్తుతం తీవ్ర మైన వడగాలులు వీస్తుండటంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బకు గురవుతున్న వారిలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న రైతులు, కూలీలు ఎక్కువగా ఉంటుండగా, వీరితో పాటు వాహన డ్రైవర్లు, హమాలీలు కూడా అస్వస్థలకు గురవుతున్నారు. కేవలం 5 రోజుల్లో 17 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితులకు అద్దం పడుతోంది. మే నెల 25వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకూ తెంగాణ వ్యాప్తంగా 17మంది వడదెబ్బకు గురై ప్రాణాలువదిలారు. రాష్ట్రంలోనే ఎక్కువగా ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఎక్కువ వడదెబ్బమరణాలు సంభ వించాయి.

ఈ నెలలో భూపాలపల్లి, మహబూబాబాద్, మెదక్, హన్మకొండ జిల్లాల్లో దాదాపు 6 గురు వడదెబ్బతో మృతి చెందినట్లు అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో 17 ఏళ్ల వయస్సు కలిగిన యువకుడు, జనగామ జిల్లా పాలకుర్తిలో 11 బాలుడు, సిరిసిల్లా జిల్లా చందుర్తిలో 17 ఏళ్ల యువకునికి వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురై ప్రణాలు వదిలారు. ఈ బాలుడు ఆరుబయట ఆటలాడటంతో సాయంత్రం పూట వాంతులు అయి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు పాలకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి తదుపరి మెరుగైన వైద్యానికి వరంగల్‌కు తరలిస్తుండా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబీకులు కన్నీరుమున్నీరు అయ్యారు.

# మన విద్యార్థులు

మరోక కీలక నిర్ణయం తీసుకుంది.బైలింగువల్ పాఠ్యపుస్తకాలను రూపొందంచి విద్యార్థులకు అందించింది. జగనన్న విద్యాకానుక కింద సైన్స్,సోషల్ స్టడీస్, మాథమెటిక్స్ సబ్జెక్టుల్లో బైలింగువల్ టెక్ట్‌బుక్స్‌ను అందించింది. ఇంగ్లీషులో భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు ల్యాబ్స్ కుడా ఏర్పాటు చేసింది. మరో అడుగు ముందుకు వేస్తూ 2021-22లో ఆరవ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని అందించింది. మూడవ తరగతి నంచి సబ్జెక్ట టీచర్ల కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. విద్యార్థులకు బోధనలో ఇదొక కీలకమార్పు అన్నారు. సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి విద్యాశాఖ జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి విద్యార్థులతో పోటీ పడేలా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ వచ్చేలా 2022-23లో ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.విద్యార్థులకు సైన్స్,సోషల్, మాథమేటిక్స్ అత్యుత్తమ పాఠ్యంశాలను అందించడానికి బైజూస్‌తో ఒప్పందం చేసుకుంది. విద్యార్థులకు మరింత సులువుగా ,మరింత సమర్థవంతంగా పాఠ్యంశాలు అర్థమయ్యేలా ఉండేందుకు ఆడియో, విజువల్ రూపంలో బైజూస్ కంటెంట్‌ను విద్యార్థులకు అందించింది. దీని కోసం ఎనిమిదో తరగతి చదువుతున్న 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబులు అందించింది.ఇందులో బైజూస్ కంటెంట్ యాప్‌ను లోడ్ చేసారు.అందులో పాఠ్యాంశాలు ఆడియో, వీడియో రూపంలో ఉండడంవల్ల పిల్లలు సులభంగా నేర్చుకోగలుగుతున్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుగా ప్రభుత్వం - పాఠశాలల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను విస్తృతంగా చేపట్టింది,.నాడు,నేడు కార్యక్రమంలో పూర్తి చేసుకున్న 30.123 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్లానెల్స్(ఐఎఫ్‌పీ)ను ఏర్పాటు చేస్తోంది.ఈ విద్యా సంవత్సరం జూలై నాటికి ఈ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరో 10,038 తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేస్తున్నారు.మిగిలిన పాఠశాలల్లో ఈ ఏడాది డిసెంబరు నాటికి ఐఎఫ్‌పీలు, స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయనున్నారు.

ప్రపంచ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడాలంటే ఇంగ్లీషులో ప్రావీణ్యం అవసరమని సీఎం జగన్ మొదటి నుంచి అభిప్రాయపడుతున్నారు.అందుకే ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆయన పాఠశాల స్థాయిలో ఇంగ్లీషు మీడియం అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ప్రపంచ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంగ్లీషులో పరిజ్ఞానం అన్నది చాల ముఖ్యాంశం అని సీఎం జగన్ స్పష్టం చేసారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.దీంతో పాటు భవిష్యత్తు టెక్నాలజీలపై పిల్లలను సుశిక్షితులుగా తయారు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధపెట్టింది. అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,లార్జ్ ల్యాంగ్వే జ్ మోడల్స్(ఎల్ఎల్ఎం) సిద్ధం చేసింది.ఈ ప్లాట్ ఫాం మీదకు వచ్చే డేటా అనలిటిక్స్ ఛాట్ జీపీటీ,వెబ్ 3.0 ,ఆగ్‌మెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెంట్రల్ బ్యాంక్ డిజిలిటల్ కరెన్సీ,అటానమస్ వెహికిల్స్, త్రీడీ ప్రింటింగ్,గేమింగ్ తదితరంశాలపై విద్యార్థులకు నైపుణ్యం ఇచ్చే అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను, మార్పులను సూచించేం దుకు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు.విద్యాభ్యాసం ఆరంభం నుంచే ఈ తరహా టెక్నాలజీపై బోధన, సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాఠ్యాంశాలు, పాఠ్య ప్రణాళిక,ఇవ్వాల్సిన శిక్షణ తదితరంశాలపై ఈ వర్కింగ్ గ్రూపు ద్వారా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. పాఠ్య ప్రణాళిక,మౌలిక సదుపాయాలు,మానవ వనరులు,లెర్నింగ్ కంటెంట్,ల్యాబులు తదితర అంశాలు పాఠశాలల్లో ఎలా ఉండాలన్న దానిపై ఈ వర్కింగ్ గ్రూపు ఖరారు చేయనుంది.పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దీనికి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సెక్రటరీ మెంబరుగా ఉంటారు. పాఠశాలలు మౌలిక సదుపాయాల కమీషనర్ కన్వీనరుగా వ్యవహరిస్తారు.స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్, మైక్రో సాఫ్ట్ ఇండియాకు చెందిన అశుతోష్ చద్దా, ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇండియాకు చెందిన షాలినీ కపూర్, గూగుల్‌కు చెందిన ప్రతినిధి ఇంటెల్ ఏసియాకు చెందిన ప్రతినిధి, నాస్కాం ప్రతినిధి సెంటర్ ఫర్ డిజిటల్ ఎకానమీ పాలసీ రీసెర్చ్ అధ్యక్షుడు జైజిత్ భట్టాచార్య, నీతి ఆయోగ్ డిజిటల్ కమ్యూనికేషన్స్ మాజీ సలహదారు అర్చనా,జి.గులాటి వర్కింగ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు.జూలై15 ,2023 నాటికల్లా ఈవర్కింగ్ గ్రూపు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

# అవినీతిమయం

గడిచిన కాంగ్రెస్ పాలనలో 12లక్షల కోట్ల అవినీతి జరిగింది. జగన్మోహన్‌రెడ్డి పాలన అవినీతి ఆరోపణలు కుంభకోణాలు తప్ప ఏమిలేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు, బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్, ఎంపిలు జివిఎల్ నరసింహారావు, సిఎం రమేష్, సుజనాచౌదరి, టిజి వెంకటేష్, పురందేశ్వరి, విష్ణుకుమార్‌రాజు, సోము వీర్రాజు, పివిఎన్ మాధవ్, కాశీవిశ్వనాథ్‌రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన జాతీయ శిక్షణ మహాసదస్సుకు హాజరైన ప్రధాని మోదీ

# కష్టాలు తీరుస్తాం

కోసం టిడిపి రూ.11700 కోట్లు ఖర్చు చేయగా అందులో 10 శాతం కూడా జగన్ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అలాగే బద్వేలులో కూడా ఈసారి ప్రజల మద్దతుతో తెలుగుదేశం అభ్యర్థి గెలిస్తే ఈ ప్రాంత సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. పంటల భీమా పక్కాగా అమలు చేస్తామన్నారు. అలాగే సోమశిల నుండి సాగు, త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇసుక, మద్యం పేరుతో ప్రజల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారని, ఇప్పటికే ఇసుకతో నాయకులు కోట్లు సంపాదించారని, ప్రతి రోజూ ఇసుక ద్వారా రూ.3 కోట్లు రానిదే జగన్‌మోహన్ రెడ్డి నిద్రపోవడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్ రెడ్డి, లింగారెడ్డి, డా॥ ఓబులాపురం రాజశేఖర్, వెంగల్‌రెడ్డి, కొంకల రాంబాబు, గంగసాని వేణుగోపాల్ రెడ్డి, అబ్రహాం, రామచంద్రారెడ్డి, కోనసముద్రం శ్రీనివాసులురెడ్డి, అట్లూరు, బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు నియోజక వర్గ రైతులు పాల్గొన్నారు.

# బెజవాడలో కారు బీభత్సం

వివరాల ప్రకారం బైక్ టాక్సీ నడుపుతున్న పారుపల్లి లక్ష్మణరావు అనే యువకుడు హైదరాబాద్ నుండి వస్తున్న ఓ ప్రయాణీకుడిని ఎక్కించుకొని బస్టాండ్ నుండి బిఆర్టీఎస్ రోడ్డు మీదుగా రామవరప్పాడు కూడలిలో దింపడానికి వెళుతుండగా, అదే రోడ్లో వస్తున్న కారు వెనుక నుండి వీరిని ఢీ కొట్టింది. బైక్‌ను నడుపుతున్న పడమట,చేపల మార్కెట్ వద్ద నివసించే లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. గాయాలపాలైన శ్రీనివాసరావును 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారును గుణదల స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో కారు నజీమా అనే ఆమె పేరు మీద ఉందని, కారు ప్రమాదానికి గురైనపుడు ఆమె సోదరుడు నజీర్ కారును డ్రైవ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుణదల పోలీసులు తెలిపారు.

# టెంపోను ఢీకొన్న లారీ

వాహనం ముందు భాగంగా నుజ్జు నుజ్జుగా కాగా అందులో ప్రయాణిస్తున్న గిరిజ(35), రేవంత్(30), లారీ డ్రైవర్ శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను 108లో తిరుపతి రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రేఖ(24), అజయ్‌కుమార్(25) మృతి చెందారు. టెంపో వాహనం డ్రైవర్ యుగంధర్ పరారయ్యాడు. పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 389465
2nd Prize Rs.7000/- 05191
3rd Prize Rs.3500/-
00046 16951 21604 24022 28560
31043 37035 68709 73233 89557
4th Prize Rs.200/-
0045 4393 4670 5130 5658 5808 5944
7818 8731 9451
5th Prize Rs.100/-
0370 1331 2045 2055 3589 4970 5317
6050 7249 9336
6th Prize Rs.50/-
0066 1830 2993 4637 5537 7415 9152
0067 1856 3015 4638 5642 7465 9276
0087 1888 3127 4800 5876 7603 9305
0261 1903 3295 4862 6174 7616 9374
0487 1905 3516 4954 6207 7984 9421
0583 1910 3805 4958 6249 8072 9507
0669 1970 3955 5134 6348 8101 9635
0892 2001 4040 5161 6496 8458 9842
0956 2028 4325 5205 6689 8528 9947
0957 2054 4349 5213 6739 8669 9959
1109 2208 4365 5364 6912 8881
1137 2530 4394 5369 7100 8992
1388 2555 4546 5378 7189 9032
1727 2880 4550 5443 7302 9070
1808 2925 4601 5526 7350 9133

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 292876
2nd Prize Rs.7000/- 28480
3rd Prize Rs.3500/-
01251 01727 22127 22379 42439
43427 45249 46220 70682 97082
4th Prize Rs.200/-
4833 6292 7031 7643 8372 9467 9650
9922 9924 9940
5th Prize Rs.100/-
0216 0798 2211 2475 2879 2980 4085
6850 7883 9072
6th Prize Rs.50/-
0053 1615 3054 4128 5425 6968 8533
0062 1631 3071 4191 5678 7042 8607
0071 1790 3264 4410 5842 7143 9004
0228 1906 3269 4430 5940 7153 9155
0271 1978 3290 4634 6005 7234 9230
0398 2126 3460 4790 6028 7474 9312
0468 2219 3567 4837 6122 7805 9531
0620 2267 3643 4860 6411 8092 9564
0656 2301 3753 4899 6655 8072 9577
0723 2302 3794 4904 6702 8296 9748
0913 2307 3800 4912 6824 9053
0983 2410 3880 4953 6857 9400
1159 2442 3882 5187 6876 9447
1248 2493 3890 5203 6926 8435
1493 2968 4111 5359 6965 8486

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:11/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 117597
2nd Prize Rs.7000/- 71225
3rd Prize Rs.3500/-
10766 11124 23997 37547 38496
45810 56371 62341 71843 95473
4th Prize Rs.200/-
0093 2473 3424 4654 4875 5443 7305
7360 8213 8602
5th Prize Rs.100/-
0734 0867 1401 2740 4150 4947 7778
8960 9050 9443
6th Prize Rs.50/-
0006 0989 1983 3433 4695 7262 9043
0090 1126 2168 3460 4765 7347 9097
0118 1150 2377 3477 5231 7354 9137
0173 1343 2512 3553 5354 7381 9396
0209 1355 2666 3599 5555 7593 9542
0245 1388 2685 3714 5564 7609 9553
0380 1478 2821 3790 5863 7934 9587
0420 1504 2910 3903 5888 8084 9593
0461 1538 2989 4046 5934 8122 9642
0507 1707 3098 4100 6360 8314 9819
0534 1752 3176 4193 6417 8533
0805 1807 3198 4227 6864 8737
0809 1858 3235 4305 6907 8848
0894 1947 3242 4552 6984 8857
0912 1956 3334 4582 7121 9008

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 448822
2nd Prize Rs.7000/- 59933
3rd Prize Rs.3500/-
03823 07926 22560 34135 36988
63283 65669 68995 76295 87666
4th Prize Rs.200/-
0391 0518 1150 2062 4063 7413 8697
8917 9178 9784
5th Prize Rs.100/-
2065 2468 3975 4162 5311 5607 5977
6942 7077 7535
6th Prize Rs.50/-
0022 1264 2414 3830 5344 7163 8693
0044 1337 2444 3878 5381 7258 8944
0076 1429 2473 3992 5419 7557 8945
0328 1729 2552 4008 5609 7943 8990
0404 1891 2558 4521 5849 7977 9019
0418 1924 2644 4581 5945 8071 9238
0633 1939 2750 4612 6004 8317 9311
0745 1966 2834 4642 6055 8338 9324
0793 1977 2921 4802 6272 8409 9355
0817 2040 3050 5026 6480 8451 9488
0924 2057 3090 5029 6560 8453
0938 2095 3122 5078 6628 8498
1150 2123 3156 5120 6666 8544
1083 2233 3490 5178 6678 8668
1148 2299 3748 5315 6806 8670

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 362508
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
03816 21980 27122 28051 31329
44406 49305 76809 79977 82005
4th Prize Rs.200/-
0698 2578 4250 5692 5845 7959 8111
8157 8753 9990
5th Prize Rs.100/-
0265 1208 2632 4007 4365 6512 7331
7498 7702 8273
6th Prize Rs.50/-
0128 1394 2477 4686 5930 7651 9243
0194 1434 2481 4741 6062 7856 9291
0307 1440 2881 4747 6124 7974 9322
0382 1497 2995 4978 6391 8015 9521
0450 1681 3186 5126 6444 8073 9558
0459 1746 3191 5168 6447 8123 9581
0627 1719 3274 5187 6447 8140 9687
0657 1729 3283 5231 6469 8177 9726
0682 1782 3340 5394 6655 8188 9742
0790 1841 3503 5402 6988 8290 9796
0835 1921 3551 5416 7145 8507 9908
0865 2175 3568 5433 7233 8717
1110 2219 3570 5484 7386 8749
1125 2229 3598 5830 7437 8761
1139 2335 3724 5901 7518 8787
1312 2378 4663 5927 7542 9033

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 256410
2nd Prize Rs.7000/- 60985
3rd Prize Rs.3500/-
00145 24358 36174 74065 87414
90061 93212 93361 93535 99123
4th Prize Rs.200/-
3209 3392 4221 4840 6852 7402 8309
9227 9373 9755
5th Prize Rs.100/-
2928 3526 6078 6548 6562 7357 7748
8214 9092 9782
6th Prize Rs.50/-
0030 1740 3550 4469 5551 6960 9089
0137 1744 3580 4572 5552 7189 9153
0340 1950 3630 4601 5656 7195 9272
0391 2016 3657 4731 5800 7356 9393
0400 2070 3759 4781 6009 7384 9393
0542 2270 3781 4897 6047 8068 9465
0579 2285 3889 4919 6115 8085 9695
0602 2574 3951 4964 6247 8124 9710
0764 2581 3993 4985 6330 8271 9749
0801 2923 4034 5161 6336 8432 9918
0836 3144 4063 5183 6658 8469
1076 3159 4248 5200 6696 8673
1092 3253 4332 5221 6886 8710
1238 3372 4366 5316 6931 8713
1659 3482 4432 5363 6943 8934

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 938387
2nd Prize Rs.7000/- 41775
3rd Prize Rs.3500/-
00732 04566 09506 39064 51689
53918 59172 67609 67709 71518
4th Prize Rs.200/-
0395 2214 2415 3169 4090 4191 6782
8522 9423 9934
5th Prize Rs.100/-
0738 0981 3763 4755 5506 6119 7375
7608 9358 9494
6th Prize Rs.50/-
0023 1824 3297 5407 6553 8025 9077
0182 1915 3539 5469 6555 8104 9289
0388 2071 4122 5492 6663 8219 9448
0496 2156 4137 5496 6748 8255 9530
0533 2247 4431 5618 7000 8294 9656
0572 2257 4668 5877 7227 8363 9767
0655 2299 4753 5951 7538 8518 9839
0702 2467 4754 6003 7543 8564 9898
0816 2574 4863 6058 7627 8612 9924
0833 2661 4928 6129 7629 8667 9950
1176 2715 5103 6335 7642 8769
1195 2842 5161 6386 7695 8806
1629 3083 5237 6393 7742 8822
1674 3089 5294 6438 7773 8996
1793 3291 5345 6442 7829 9006

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 296259
2nd Prize Rs.7000/- 00844
3rd Prize Rs.3500/-
07797 32303 33887 50399 51668
58020 65716 66367 78722 86129
4th Prize Rs.200/-
0116 2462 2611 2747 2771 3230 3848
7110 9544 9978
5th Prize Rs.100/-
1787 3660 4493 5026 5513 5976 6251
6496 9055 9379
6th Prize Rs.50/-
0050 1227 2715 4214 6125 7430 9277
0102 1233 2730 4236 6159 7433 9302
0179 1304 2819 4249 6164 7697 9308
0348 1406 2972 4440 6206 7715 9438
0352 1407 3099 4464 6326 7720 9447
0365 1484 3117 4505 6400 7926 9458
0393 1544 3181 4606 6441 8097 9742
0493 1781 3289 4648 6443 8183 9861
0545 2000 3382 4688 6623 8215 9868
0723 2189 3594 4724 6669 8276 9916
0786 2316 3719 5000 6710 8674
0899 2383 3825 5004 6799 8688
0996 2441 4013 5054 6948 8697
1003 2489 4030 5160 6957 8751
1150 2571 4195 5383 7020 9147

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 939646
2nd Prize Rs.7000/- 32178
3rd Prize Rs.3500/-
18927 31421 38587 47144 54750
54831 55617 69512 96410 98585
4th Prize Rs.200/-
0429 3436 4248 4890 5179 5432 6989
7392 7618 9318
5th Prize Rs.100/-
1992 2567 2945 4132 6673 6781 7408
7773 7922 8846
6th Prize Rs.50/-
0004 1969 2896 3873 5648 7051 8309
0171 2027 2983 3901 5707 7396 8344
0189 2103 3143 3963 5755 7412 8579
0294 2157 3156 4001 6052 7483 8905
0467 2215 3170 4265 6097 7525 9121
0519 2330 3217 4394 6146 7704 9132
0621 2431 3341 4402 6259 7716 9583
0725 2456 3471 4447 6508 7793 9601
0952 2464 3535 4581 6547 7882 9881
1000 2584 3569 4621 6595 7977 9909
1106 2592 3691 4677 6679 7984
1452 2597 3719 4761 6696 7997
1568 2680 3737 4881 6744 8083
1903 2681 3761 5290 6778 8267
1930 2712 3786 5486 7018 8300

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 756422
2nd Prize Rs.7000/- 47651
3rd Prize Rs.3500/-
18943 41219 41990 45057 53430
55343 57288 81415 87495 98713
4th Prize Rs.200/-
0441 2058 2141 2516 3511 3623 4845
7144 7825 9805
5th Prize Rs.100/-
0125 0620 4355 4827 7245 7414 7531
7540 9736 9840
6th Prize Rs.50/-
0189 1854 3259 4969 6410 7599 9081
0427 1890 3432 5211 6438 7863 9126
0545 1900 3442 5308 6650 7900 9172
0559 1912 3955 5327 6758 7907 9189
0565 2075 3987 5361 6837 7993 9254
0875 2246 4184 5396 6878 8179 9363
1104 2526 4276 5472 6968 8263 9573
1139 2566 4340 5489 6971 8310 9745
1203 2579 4345 5543 7039 8450 9746
1269 2776 4560 5705 7097 8514 9772
1296 2806 4626 5756 7229 8528
1309 2831 4655 6083 7370 8638
1552 2934 4769 6144 7533 8639
1577 3014 4822 6370 7546 8683
1707 3235 4867 6389 7584 9051

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 187804
2nd Prize Rs.7000/- 98618
3rd Prize Rs.3500/-
19610 21330 32515 32913 43749
54621 54828 65237 76413 87144
4th Prize Rs.200/-
1218 2160 2433 3219 3912 5688 6688
8568 9454 9631
5th Prize Rs.100/-
1158 1613 1636 2669 3068 4906 5320
5687 8133 9376
6th Prize Rs.50/-
0067 2250 3546 5423 6971 8175 9385
0081 2265 3684 5607 7105 8386 9473
0376 2344 3694 5624 7249 8421 9526
0570 2587 3750 5739 7271 8423 9576
0618 2591 4043 5878 7290 8439 9604
0696 2606 4454 5902 7337 8451 9606
1055 2680 4595 5906 7471 8464 9685
1093 2828 4641 6004 7501 8535 9696
1143 2871 4728 6249 7523 8606 9780
1180 2880 4802 6302 7593 8667 9799
1423 2938 4869 6419 7739 8767
1679 3073 5033 6493 7853 8851
1792 3305 5035 6740 7980 8945
1804 3361 5037 6744 8026 8997
2128 3486 5308 6787 8043 9237

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 564300
2nd Prize Rs.7000/- 75234
3rd Prize Rs.3500/-
18688 29338 31531 42620 53709
64580 75769 86561 97263 97618
4th Prize Rs.200/-
1108 1494 1568 1574 1772 5619 6552
7490 7982 8052
5th Prize Rs.100/-
0400 1808 2181 2353 3802 4961 7029
8453 8508 9428
6th Prize Rs.50/-
0091 1705 2886 4827 6368 8000 9247
0104 1773 2937 4885 6384 8015 9339
0118 1780 3082 4938 6500 8054 9365
0452 1833 3163 4994 6651 8186 9621
0495 1870 3216 5419 6881 8193 9693
0668 1905 3385 5466 7404 8292 9846
0672 2119 3413 5599 7439 8416 9871
0685 2133 3493 5624 7471 8437 9881
0773 2140 3700 5758 7501 8484 9935
0912 2244 3818 5782 7591 8681 9992
0921 2318 3844 5892 7616 8748
0997 2467 4299 6213 7733 8964
1054 2605 4380 6228 7787 9008
1132 2621 4408 6265 7871 9046
1233 2623 4489 6279 7915 9065

# గోల్డ్ స్కీం నిర్వాహకుల ఆత్మహత్య




రామారావు, దుర్గాదేవి (ఫైల్

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** భవానీపురానికి చెందిన గోల్డ్ స్కీం నిర్వాహకులు దివి తారక రామారావు,తుపాకుల దుర్గాదేవిలు శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతంపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భవానీపురంకు చెందిన దివి తారక రామారావు ఒన్‌టౌన్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. అదే ప్రాంతంలోని బాలబాస్కరనగర్‌లో నివాసం ఉండే తుపాకుల దుర్గాదేవితో పరిచయం ఏర్పడగా ఇద్దరూ కలిసి దుర్గాదేవి గోల్డ్ స్కీం పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించారు. నెలకు కొంత మొత్తం చెల్లిస్తే బంగారు ఆభరణాలిస్తామంటూ నమ్మబలికారు. దుర్గాదేవి గతంలో తాను చేసిన చీరెల వ్యాపారంలో జనాలతో ఉన్న పరిచయంతో మహిళల నుండి డబ్బులు వసూలు చేసి చాలా మందిని గోల్డ్ స్కీంలో సభ్యులుగా చేర్పించారు. ఇదే కాక ప్రైవేటుగా చీటీలు చీటీలు వేయడం,వడ్డీలకు డబ్బులు తీసుకోవడం కూడ చేసారు.

సుమారు రూ.2 కోట్లకు పైగానే డబ్బులు ప్రజల నుండి వసూలు చేశారు. కొంత కాలం నుండి రామారావు,దుర్గాదేవిలు చేస్తున్న వ్యాపారంలో నష్టాలను చవిచూడంతో స్కీం సభ్యులకు ఆభరణాలు ఇవ్వడం ,అప్పు ఇచ్చిన వారికి తిరిగి చెల్లించడం కష్టంగా మారింది. దీంతో ఒకరి నుండి డబ్బులు తీసుకొని,మరొకరికి చెల్లిస్తూ రొటేషన్ చేసి నెట్టుకొచ్చారు. చీటీ పాడుకున్న వారికి రూ.2,3 వరకు వడ్డీ ఇస్తామంటూ నమ్మించారు. చీటీలు వేసిన వారు కూడ వారికి లక్షల్లోనే డబ్బులిచ్చారు. ఈ నేపథ్యంలో తారక రామారావు అనారోగ్యానికి గురికావడంతో ఖాతాదారులకు డబ్బులు చెల్లించడం కష్టతరమయ్యింది. తీర్చే పరిస్థితి లేకపోవడంతో వీరిద్దరు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దుర్గాదేవి నివాసంలో ఇద్దరూ కలిసి శనివారం సాయంత్రం పురుగుల మందు త్రాగారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని బంధువులు ఆస్పత్రికి తరలించగా వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వారి ఇళ్ళ వద్దరు సమాచారం తెలుసుకున్న భాధితులు భారీగా చేరి లబోదిబోమన్నారు. రూ.లక్షల్లో డబ్బులిచ్చామంటూ పోలీసుల వద్ద మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నారు.

# ఇంకా ఎప్పటికి?

దని అంచనాతో ఈ పనులు మరింత ఆలస్యం చేశారు.దీంతో ఈ ఆనందనిలయం బంగారుతాపడం పనులు మళ్ళీ కొంతకాలం ఆలస్యం జరిగే సూచనలు లేకపోలేదు. ఈ ఏడాది అధికమాసం కావడంతో కలియుగవైకుంఠవాసుడు...ఏడుకొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబర్‌లో 17వ తేదీ నుంచి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో 14వతేదీ నుంచి 23వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిపించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాల సమయానికి ముందుగానే ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టే వీలులేదు. దీంతో ఈఏడాది నవంబర్ మొదటి వారంలోగానీ ఈ పనులు మొదలుపెట్టే ఆలోచన కూడా టిటిడి వర్గాల్లో ఉంది. ఇప్పటికే పలుదఫాలు బంగారుతాపడం పనులు విషయంపై చర్చించినా ఆ దేవదేవుడు కరుణాకటాక్షాలు లభించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ పనులు లాంఛనంగా మొదలుపెట్టాలని యోచించినా ముందుకు సాగలేదు.

**భక్తుల రద్దీకారణంగానే....పనులు జాప్యం!:**

దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు గత ఏడాది మార్చినెల నుంచి తిరుమలకు వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతోంది. సరాసరి ప్రతినెలా 22లక్షలమంది వరకు భక్తులు ఇష్టదైవం తిరుమలేశుని దర్శనం చేసుకోగలుగుతున్నారు. ఈ సమయంలో ఆనందనిలయం విమానగోపురం బంగారుతాపడం పనులు మొదలుపెట్టడానికి ముందు వైఖానస ఆగమం ప్రకారం ముందుగానే బాలాలయం నిర్మించుకోవాలి. బాలాలయాన్ని ఆలయం ప్రాంగణం లోపల పాతకల్యాణోత్సవమండపంలో ఏర్పాటుచేసేందుకు కూడా ఆగమపండితులు, అర్చకులు నిర్ణయించారు. దీనికంటే ముందు ఆనందనిలయంలో బంగారువాకిలిలో కొలువైన దివ్యమంగళరూపం వెంకన్న మూలవిరాట్టులోని దివ్యశక్తిని దారుశిల్పం బింబంలోకి పంపుతారు. ఆ తరువాత పనులు మొదలైతే బాలాలయంలోని వేంకటేశ్వరునితోబాటు బంగారువాకిలిలోని మూలవిరాట్టును కూడా భక్తులు దర్శించుకునేలా టిటిడి అధికారులు ఏర్పాట్లలో ప్రణాళికలు రూపొందించుకున్నారు. అయితే బంగారుతాపడం పనులు మొదలైతే రోజుకు 30వేలనుంచి 40వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పించే అవకాశం ఉంటుంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అసౌకర్యం కలిగించలేక టిటిడి ఈ పనులు వాయిదావేసుకుంది. గతంలో 1957వ సంవత్సరంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టినట్లు రికార్డుల్లో ఉంది. అప్పట్లో భక్తుల సంఖ్య తక్కువగా ఉండేది. దాదాపు 60ఏళ్ళ తరువాత మళ్ళీ వెంకన్న ఆనందనిలయం విమానగోపురం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ముహూర్తం ఖరారుచేసినా వాయిదాపడింది. ఇక ఈ ఏడాది ఆపదమొక్కులవాడి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత బంగారుతాపడం పనులు మళ్లీ మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేయనున్నారనేది తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

**12-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
నవమి మ.01-24; ఉత్తరాభాద్ర 04-49
వర్జ్యం రా.04-20 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్మహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** వృథా కాలక్షేపం చేస్తారు. మానసిక ఆందోళన చెందుతారు.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా వుండండి. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**వృశ్చికం:** శ్రమ అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. స్వల్ప ధన లాభం.

**మకరం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మానసిక వత్తిడి ఉంటుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 132, పేజీలు : 12 వెల : 6.50

## మణిపూర్ అల్లర్లలో 50వేలమంది నిరాశ్రయులు

9లో

## ఒకే వేదికపై 2153 జంటలకు వివాహాలు

# గ్లోబల్ సిటిజన్లుగా మన విద్యార్థులు



### విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలకు సిఎం జగన్ శ్రీకారం
### విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం వర్కింగ్ కమిటీ

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక కార్యచరణ చేపట్టారు.సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఫలితాలను సాధించాలని ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సాంకేతిక విద్యారంగంలో విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడంతో పాటు వారు విశ్వవ్యాప్తంగా ఏ దేశానికి చెందిన వారినైనా ఎదుర్కొనే దిశలో వారిని సిద్దం చేసేందుకు మరో అడుగు ముందుకు వేసారు. సిఎంఒ, సమాచార, పౌర సంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అందించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలకు మించిన విద్యా ప్రమాణాలకన్నా వినూత్న స్థాయిలో రాణించాలని సిఎం జగన్ ఆకాంక్షిస్తున్నారు.ఆ దిశలోనే ఆయన పాఠశాల విద్యా స్థాయిలో సంస్కరణలు తీసుకుని వస్తున్నారు.భవిష్యత్తు టెక్నాలజీ రంగానికి అవసరమయ్యే నేపుణ్యాలతో ప్రభుత్వ విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిద్ది వారికి హైఎండ్ టెక్నాలజీ రంగంలోని ఉన్నత ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.దీని కోసం ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, గ్లోబల్ టెక్ కంపెనీల ప్రతినిధలతో ఉన్నత స్థాయి వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసారు. పాఠ్య ప్రణాళిక, ఉండాల్సిన మావనవనరులు, సదుపాయాలపై వచ్చే నెల జూలూ16 నాటి కల్లా వర్కింగ్ గ్రూపు నివేదిక ఇవ్వనుంది.సిఎం జగన్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చారు.అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెన, విద్యాదీవెన లాంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పాఠ్యప్రణాళికపరంగా,మౌలిక సదుపాయాల పరంగా ఎన్నెన్నో మార్పులు తీసుకుని వచ్చారు, దీంట్లో భాగంగా 2019-20 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోల ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో 41 లక్షల మంది విద్యార్ధులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుతున్నాయి. దీనికి అనుగుణంగా విద్యార్ధులకు చక్కగా అర్ధమయ్యేలా ప్రభుత్వం 2020-21 విద్యాసంవత్సరంలో సిఎం జగన్ ప్రభుత్వం ≫2

# జగన్ పాలన అంతా అవినీతిమయం





ఆదివారం సాయంత్రం విశాఖలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమితషా, హాజరైన జనసందోహం

### రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడోస్థానం
### ప్రధాని మోడీ ఇస్తున్న బియ్యానికి జగన్ తన ఫోటో పెట్టడమేమిటి?
### 10 లక్షల కోట్లు ఇచ్చాం.. ఏదీ అభివృద్ధి?
### విశాఖ బహిరంగసభలో అమిత్‌షా

**విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త :** విశాఖలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల రైల్వే గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మోడీ సర్కారు గత తొమ్మిదేళ్లలో 8 లక్షల కోట్లు కేటాయించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మోడీ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని వివరించారు. ఏపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలన అంతా అవినీతిమయం అని తెలిపారు. రైతులు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3 స్థానంలో ఉంది ఈ విషయంలో జగన్ సిగ్గుపడాలని మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోడీ ఇస్తున్న ఉచిత బియ్యానికి జగన్ ఫోటో పెట్టుకుంటున్నారని అన్నారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు దోపిడీ చేస్తున్నారని అన్నారు. 25 పార్లమెంటు జిల్లాలో సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. 10 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చాము ఆ అభివృద్ధి ఎక్కడ కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం నుంచి రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లను ఇచ్చామని తెలియజేశారు. అనంతరం ≫2



# 'నైరుతి' వచ్చేసింది..

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోకి నైరుతి పవనాలు ప్రవేశించాయి. తిరుపతి జిల్లా శ్రీహరి కోట సమీప ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరించాయని విజయవాడ(అమరావతి) వాతావరణ శాఖా కేంద్రం అధికారులు వెల్లడించారు. నైరుతి పవనాలు ఉత్తర కోస్తా శ్రీహరికోట, కర్ణాటక, తమిళనాడులోని ధర్మపురి,రత్నగిరి, శివమొగ్గ, హసన్ తదితర ప్రాంతాలపై ఉన్నట్లు ఐఎండి తెలిపింది. కర్ణాటక, తమిళనాడ,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి పవనాలు విస్తరించేందుకు అనువైన పరిస్థితులున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 24గంటల్లో రాష్ట్రంలోని మరి కొన్ని ప్రాంతాలకు నైరుతి ప్రభావంతో సన్నటి జల్లులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని ఐఎండి అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. రోజుకు సగటున ప్రాంతాన్ని బట్టి 42 డిగ్రీల నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం కుడా రాష్ట్ర వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత 42 డిగ్రీలున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో నైరుతి పవనాలు రాష్ట్రంలో ప్రవేశించడంతో కనీసం వాతావరణం చల్లబడి ఉపశమనం లభిస్తోందని ప్రజలు భావిస్తున్నారు.

## గోల్డ్ స్కీం నిర్వాహకుల ఆత్మహత్య 2లో
### డబ్బులు చెల్లించలేకే ఆత్మహత్యకు పాల్పడిన వైనం

## బెజవాడలో లేడీ బాక్సింగ్ కోచ్‌పై దాడి 10లో

# కడప రైతుల కష్టాలు తీరుస్తాం

● పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే ● రైతులతో ముఖాముఖిలో లోకేష్



ముంపు సమస్యలను పరిష్కరించాలని లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

**బద్వేలు, జూన్ 11 ప్రభాతవార్త :** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, ఈ ప్రాంతం అంతా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున రైతుల కష్టాలను తీరుస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా అట్లూరు మండలం నబియాబాద్‌లో బద్వేలు నియోజకవర్గ రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ సోమశిల ముంపు బాధితులకు వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో న్యాయం చేస్తామని ఎంపీ అవినాష్ రెడ్డి మాట ఇచ్చి కూడా తప్పడమే కాకుండా 4 సంవత్సరాలైనా ఇంత వరకూ ముంపు సమస్యలను పరిష్కరించకపోవడం దురదృష్టకరం అన్నారు. బద్వేలు తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 వేల ఎకరాలు మాత్రమే సాగులో ఉన్నాయని, 83 చెరువులు ఉన్నా నీరు లేదని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షా 70 వేల ఎకరాలు సాగులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోవర్ సీలేరు ప్రాజెక్టు ఆధునీకరణ చేస్తామని హామీ ఇచ్చి జగన్ మోసం చేశారని, రాయలసీమ రైతులకు నీరు ఇస్తే బంగారు పండిస్తారనే ఉద్దేశ్యంతో వారిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నారా లోకేష్ వివరిస్తూ రాయలసీమ కష్టాలను తీర్చేందుకు ప్రత్యేక దృష్టిపెడుతామని, ఈ యువగళం ద్వారా రైతుల కష్టాలు తెలుసుకోవడం జరిగిందని, ఖచ్చితంగా న్యాయం చేసి మళ్లీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉపాధి హామీని హార్టికల్చర్‌కు అనుసంధానం చేయించాలని రైతులు కోరారు. సగిలేరు ప్రాజెక్టు గేట్లు పోయి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. పోరుమామిళ్ళ నుండి నక్కలగండి వరకు ఉన్న కాలువలపై దృష్టిపెట్టక పోవడంతో పంటలకు సాగునీరు లేక ఇక్కట్లు పడుతున్నామన్నారు.

పోరుమామిళ్ళ, అట్లూరు, బి.కోడూరు ప్రాంతాలలో భూములు ఉన్నా పంటలు పండించలేని దుస్థితిలో ఉన్నామని రైతులు లోకేష్‌కు వివరించారు. రాయలసీమలో వైఎస్సార్సీకి అధికారం ఇచ్చారని, కానీ మీ సమస్యలను పరిష్కరించలేదని, ఈ సారి రాయలసీమ ప్రజలు తెలుగుదేశంకు మద్దతిస్తే మీ కష్టాలు తీరడమే కాకుండా రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి మీ ముందుకు వస్తామన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చి ఎంతో మంది రైతులను ఆదుకోవడం జరిగిందని, వైసీపీ వచ్చాక డ్రిప్‌ఇరిగేషన్‌నుకూడా నిర్లక్ష్యంచేశారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల ≫2



# నేటినుంచే బడులు

### వారం రోజులు ఒంటిపూట

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర తర్జనభజనల అనంతరం రాష్ట్రంలో నేటినుంచే పాఠశాలలను పునః ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వేసవి ఎండలు రాష్ట్రమంతటా 42 నుంచి 44 సగటు ఉష్ణోగ్రతల్లో నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పాఠశాలల పునః ప్రారంభంపై ఆలోచన చేయాలని అన్ని వర్గాల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలలను ముందుగా ప్రకటించినట్లుగా సోమవారం యధావిధిగా తెరవాలని నిశ్చయించింది. అయితే వారం పాటు అంటే ఈ నెల 17వ తారీఖు వరకు ఉదయం 7.30గంటల నుంచి 11.30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఉష్ణోగ్రతలు, వడగాల్పులు అధికంగా ఉన్న దృష్ట్యా వేసవి సెలవులు వాయిదా వేయాలని విద్యార్ధి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విపక్షపార్టీలు,తల్లిదండ్రుల కమిటీలు కోరుతున్నాయి.అయితే విద్యా సంవత్సరం నడవడికలో ఇబ్బంది ఉండకూడదని,వేళల మార్పుతో పాఠశాలలను రేపటి నుంచే తెరవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అంతే కాకుండా ఈ నెల 12నుంచి 17వ తేది వరకు జగనన్న విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది,ఈ నెల 19వ తేది నుంచి విద్యా ప్రణాళిక షెడ్యూలు ప్రకారం పాఠశాలలు పూర్తి స్థాయిలో నడుస్తాయని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. విద్యార్ధులకు పాఠశాల తెరచినరోజే జగనన్న విద్యా కానుకను అందించేందుకు ఏర్పాట్లు చేసింది.

## ఇమ్రాన్‌పై మరో భూ ఆక్రమణ కేసు 9లో



# బెజవాడలో కారు బీభత్సం

### యువకుని మృతి

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** శనివారం అర్ధరాత్రి బిఆర్టీఎస్ రోడ్డులో కారు బీభత్సం సృష్టించింది.కారు వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడినట్లుసమాచారం. ప్రమాదం జరిగిన తర్వాత కారు సెన్సార్ బ్లాక్ అవడంతో కారును నిర్వాహకులు అక్కడే వదిలి పరా రయ్యారు. పోలీసులు తెలిపిన ≫2

# టెంపోను ఢీకొన్న లారీ

### ఐదుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు
### వడమాలపేట టోల్ ప్లాజా వద్ద ఘోర ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన టెంపో

**వడమాలపేట, జూన్ 11 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం తిరుపతి-చెన్నై జాతీయ రహదారిలో టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. తిరుపతిలోని ఎస్ఆర్ ఇండియా ప్రైవేటు ప్రాపర్టీస్ కంపెనీలో పని చేసే ఉద్యోగి అంజేరమ్మ కనుమలో ఆదివారం పొంగళ్లుపెడుతుండగా కార్యక్రమానికి హాజరయ్యేందుకు బంధువులు, కంపెనీలో పని చేసే వారు తిరుపతి నుంచి టెంపో ట్రావెల్స్ వాహనంలో బయలుదేరారు. వడమాలపేట టోల్‌ప్లాజా నుంచి రాంగ్ రూట్‌లో అంజేరమ్మ కనుమకు వెళుతుండగా పుత్తూరు నుంచి తిరుపతికి వెళుతున్న పాల లారీ ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈప్రమాదంలో టెంపో ట్రావెల్స్ ≫2



### బ్రహ్మోత్సవాలకు మరో మూడు నెలలే వ్యవధి
### ఏవో కారణాలతో పనుల్లో పెరుగుతున్న జాప్యం

# 'బంగారు తాపడం' ఇంకా ఎప్పటికి?


**పి.పద్మనాభమ్/తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం విమాన గోపురం బంగారుతాపడం చేయాల్సిన పనులు ఈఏడాది ఇక ఎప్పుడు మొదలవుతాయనే అనుమానాలు అటు వెంకన్న భక్తుల్లో ఇటు టిటిడి వర్గాల్లో మొదలయ్యాయి. ఈ పనులు ముందుగానే అనుకున్న ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చేపట్టేందుకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. అయితే తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ గోపురం బంగారుతాపడం పనులు చేపట్టే కాంట్రాక్టర్ నిర్ణయించిన గడువులోపు పూర్తిచేయలేదనే ఒకే కారణంతో తిరుమల ఆనందనిలయం బంగారు తాపడం పనులు వాయిదావేశారు. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఆనందనిలయం బంగారు తాపడం పనులు చేపట్టే అంశంపై ఆలయ అర్చకులు, ఆగమపండితులు, టిటిడి ఉన్నతాధికారులు సంయుక్తంగా సుదీర్ఘంగా చర్చించారు. బంగారుతాపడం పనులకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేశారు. ఇందుకు అవసరమైన బంగారు కూడా దాతల నుంచి సేకరించడంతోబాటు టిటిడి వద్ద ఉన్న బంగారును వినియోగించుకోవాలని నిర్ణయించారు. దీనిపై అటు ఆగమ పండితులు, టిటిడి పాలకమండలి కూడా ఆమోదం తెలిపింది. అయితే ఈ పనులు మొదలుపెడితే ఆరునెలలు సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఇందుకు తగ్గట్లు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా రెట్టింపడం,రోజువారీగా లక్షమంది వరకు వస్తుండటం జరుగుతుంది. అంతేగాక ఏప్రిల్ నెలనుంచి జూన్ 30వరకు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు నేపథ్యంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుం ≫2


వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.
-డేవిడ్ హ్యూమ్

# ఆత్మహత్యలపై నిషేధం!

దేశంలో దుర్భిక్ష వాతావరణం నెలకొని నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, సామాన్యుడు జీవించలేని పరిస్థితులు ఏర్పడిన తరుణంలోనే ఆత్మహత్యలు ఎక్కువ కొనసాగుతాయి. ఏదేని కుటుంబంలో ఏర్పడిన వివాదాలు, ఆస్తుల తగాదాల్లో అమాయకంగా బలయిన ప్రాణులు కూడా విధిలేని పరిస్థితుల్లో తమ సమస్యలకు పరిష్కారం ఆత్మహత్యలేనన్న నిర్ధారణకు వచ్చి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఏదేశంలో అయినా సరే దుర్భర దారిద్ర్యం, కడుపేదరిక జీవనమే భవిష్యత్తు అంధకారం అవుతుందన్న ఆక్రోశం ఈ కుటుంబాలను ఆత్మహత్యల వైపు పురిగొలుపుతోంది. ఏదేశంలో అయినా సాధారణంగా జరిగే ఆత్మహత్యలు ఆర్థిక బాధలే ప్రధానంగా కనిపిస్తాయి. కానీ ఉత్తర కొరియాలో ప్రజలకు జీవనం మరింత దుర్భరంగా ఉంటుంది. నియంతపాలనలో ఉత్తరకొరియా ప్రజలు ఆ దేవుడు చెప్పిందే వినాలి. అదే ఆచరించాలి. ఫలితంగా వారి జీవనశైలి దుర్భరంగా మారుతోంది. ఈ నియంత ఆంక్షలు, నియంత్రణలో బతుకు దుర్భరం అయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిత్యం అణుపరీక్షలు, క్షిపణుల తయారీలో నిమగ్నం అయి అగ్రరాజ్యాలకు సవాలుగా మారుతున్న కిమ్ ఇపుడు దేశంలో ఎదుర్కొంటున్న పరిస్థితులకు జవాబు దారీ కావాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఒక్కటే మార్గం అనుకున్నారోఏమో కానీ ప్రపంచంలో మరే ఇతర దేశాధినేత చేయలేని విధంగా కొత్త ఉత్తర్వులు తీసుకువచ్చారు. ఆత్మహత్యలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేసి ప్రపంచదేశాలను విస్తుపోయేలా చేసారు. దేశంలో గత ఏడాది కంటే 40శాతం ఆత్మహత్యలు పెరిగాయని అందువల్లనే హడావిడిగా తన కేబినెట్ సహచరులతో చర్చించి అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో ఆత్మహత్యలపై నిషేధం ప్రకటించారని రేడియోఫ్రీ ఆసియా ప్రకటించింది. అంతేకాకుండా పొరుగుననే ఉన్న దక్షిణకొరియా జాతీయ నిఘా సేవల సంస్థ కూడా ఈ నివేదికను ప్రకటించింది. ప్రస్తుతం కిమ్ రాజ్యంలో అంతర్గత సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారు. నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి. క్రైమ్‌రేటు కూడా పెరిగింది. ఇదంతా కూడా సులభతర జీవనవ్యవస్థలు లేకపోవడం వల్లనేనని పొరుగుదేశం చెపుతోంది. ఉత్తర హాంగ్యాంగ్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో 35 ఆత్మహత్యల కేసులు నమోదయినట్లు కిమ్‌దృష్టికి తెచ్చారు. కొన్ని కుటుంబాలయితే సమిష్టిగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కూడా అధికారులు కిమ్‌దృష్టికి తెచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం వెతకలేకపోయిన అధికార యంత్రాంగం ఈపరిస్థితికి కారణం తీవ్రస్థాయి పేదరికం, ఆకలి దప్పులేనని మాత్రం తేల్చింది. వీటన్నింటికీ పరిష్కారం నిషేధం విధించడమే అని భావిస్తున్న ఈ యువ నియంత దేశంలో ఎక్కడికక్కడ స్థానిక ప్రభుత్వాలే ఈ ఆత్మహత్యలు నిలిపివేతకు బాధ్యతలు తీసుకోవాలని కూడా హుకుం విధించారు. ఆకలి మంటలు భరించలేక కొన్ని కుటుంబాలు ఎలుకల మందులు తిని ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు అధినేత దృష్టికి వచ్చింది. అంతేకాకుండా ఆత్మహత్యలు అనేది సోషలిజానికి వ్యతిరేకం అని దేశద్రోహ నేరంగా కిమ్ అభివర్ణించి ఉత్తర్వులు కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ రహస్య ఉత్తర్వులతో దేశంలో ఆత్మహత్యలు ఆగుతాయా అంటే సందేహమే. కిమ్ విధానాల కారణంగా నిత్యావసర వస్తువులు చుక్కలనంటే స్థాయికి చేరింది. ద్రవ్యోల్బణం పతాకస్థాయికి చేరడంతో నిత్యం వినియోగించే ఆహార ఉత్పత్తులు సైతం దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆర్థికవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటున్నా కిమ్ మాత్రం తన అణుపరీక్షల్లో నిమగ్నం అవుతూ ప్రజలను పట్టించుకోవడంలేదన్నది నగ్నసత్యం. కొన్నేళ్లుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి మందగించింది. ఈ ఏడాది సుమారు ఎనిమిది లక్షల టన్నుల బియ్యం కొరతను ఎదుర్కొంటున్నట్లు దక్షిణకొరియా వేగుల సంస్థ ఎన్ఐఎస్ ప్రకటించింది. దేశంలో కరవు పరిస్థితులు మరింతగా విజృంభించడంతో ప్రజలు గత్యంతరం లేక చావును కోరుకుంటున్నారు. ఈ ఆహార కొరత వల్లనే దేశ జనాభాలో 42 శాతం మందికి పౌష్టికాహారం అందడంలేదని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కమిటీ కూడా నిర్ధారించింది. ప్రతి లక్ష మంది జనాభాలో 8.2 ఆత్మహత్యలు నమోదవుతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి.ఆత్మహత్యల రేటింగ్ లో ప్రపంచ దేశాల్లో ఉత్తరకొరియా 45వ స్థానంలో నిలిచింది. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజలకు ఆహార కొరత లేకుండా చూడాల్సిన కిమ్ తన నియంతృత్వ వైఖరిని మరోసారి బయటపెట్టుకున్నారు. ఏకంగా ఆత్మహత్యలపైనే నిషేధం విధించారు. ఆపడం ఎలా సాధ్యం అన్నది పక్కనపెడితే ఇపుడు కిమ్ రాజ్యంలో అధికారులకు ఈ ఉత్తర్వులు అమలు చేయడం కూడా చావును కొనితెచ్చుకోవడం లాంటిదే. గడచిన 12 ఏళ్లుగా ఉత్తర కొరియాను ఏకఛత్రాధిపత్యంగా ఏలుతున్న కిమ్ చెప్పిందే వేదం, పలికిందే శాసనం అన్నట్లుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కిమ్‌జాంగ్ ఏ నిర్ణయం ప్రకటించినా కూడా అది ప్రపంచదేశాల్లో విస్తృతస్థాయిలో చర్చనీయాంశంగా మారుతుంది. పొరుగున ఉన్న చైనా నుంచే కొవిడ్ వచ్చే ప్రమాదం ఉందని తెలిసిన కిమ్ ఏకంగా సరిహద్దులన్నింటినీ మూసివేసి నిత్యావసరాలకు కొరతను తెచ్చిపెట్టారు. ఇలాంటి దుందుడుకు చర్యల్లో భాగమే ఇపుడు కొత్తగా వచ్చిన ఆత్మహత్యలపై నిషేధం. ఈ ఉత్తర్వులపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలు ఎలా స్పందిస్తాయో ఆదేశ ప్రజలకు ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి అన్న ప్రశ్నలకు కాలమే సమాధానం చెపుతుంది.

> వివేకశూన్యుడైన మిత్రుడు వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.
>
> 
>
> షేక్స్పియర్

> ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.
>
> 
>
> స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### బాధ్యులెవరు?

విజయవాడ, గుంటూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో చెత్త తరలింపునకు 8 నెలలక్రితం తెప్పించిన ఆటోలను ఇంతవరకు వినియోగించకుండా ఉంచడంతో వాటిలో చాలా వరకు పని చేయని స్థితిలోకి వెళ్లాయి. ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు ఈ విధంగా దుర్వినియోగం అవ్వడం చాలా బాధాకరం. ప్రజలు పన్నులు కడుతుంటే మీడియాకు బాధేంటి అని తుంటరి ప్రశ్నలు వేసిన సదరు అధికారి ఇప్పుడు ప్రజలకు తమ నిర్వాకంపై ఏమి సంజాయిషీ ఇస్తారు? భారీ వేతనాలు, సకల సౌకర్యాలతో ఏసి గదుల్లో కూర్చుని ప్రజలకు చేస్తున్న సేవలు ఏమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్తీలపై నిఘా పెట్టాలి

కేకులు, స్వీట్లు, ఐస్‌క్రీములు, వంటనూనెలు ఇలా నిత్యావసరాలన్ని కల్తీచేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు కొందరు వ్యాపారులు. ఇలాంటి కేటుగాళ్లపై నిఘా ఉండాలి. ప్రతి రెండు నెలలకొకసారైనా ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలుచేపట్టాలి. హోటళ్ల రెస్టారెంట్లల్లో వినియోగించే నూనెలు, ఇతర ఆహారపదార్థాలు నాణ్యమైనవో లేవోతనిఖీ చేపట్టాలి. హోటళ్లలోపరిశుభ్రమైన వాతావరణంఉండేలా చర్యలు తీసుకునేలా నిఘా ఉంచాలి. కిరాణా షాపులలో ఇటీవల కాలంలో నూనె ప్యాకెట్లు,సబ్బులు తదితర వస్తువులను కాలం చెల్లిన తరువాత కూడా విక్రయిస్తున్నారు. ఇలాంటివి జరగకుండా ఆహారపదార్థాల కల్తీలు చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టాలి.

-తోట యోగేందర్ మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### సఖ్యతతో పనిచేయాలి

కర్ణాటకలో చిత్తుగా ఓడి అధికారాన్ని కోల్పోయిన బిజెపి నాయకులు చేతులు కట్టుకుని కూర్చోరు. అవకాశం కోసం గోతికాడి నక్కల్లాగా ఎదురు చూస్తుంటారు.అసమ్మతి నాయకులని రెచ్చగొట్టి రాజకీయ సంక్షోభం సృష్టించాలని చూస్తారు. ఏమాత్రం అలసత్వంవహించినా 2019పరిణామాలు పునరావృతం అవుతాయి.ఆరాష్ట్రంలోని కాంగ్రెస్‌నాయకులతో కలిసి తెలంగాణకు చెందిన నాయకులు కూడా కర్ణాటకలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడ్డారు. ఇద్దరి కష్టం బూడిదలో పోసిన పన్నీరు కాకూడదు. 135 స్థానాలలో ఘనవిజయం సాధించామన్న సంతోషం మూడునాళ్ల ముచ్చట కాకూడదు ఇద్దరు బలమైన నాయకులు ఎన్నికలకు ముందు ఎలా కలిసిమెలిసి సఖ్యతతో పనిచేసారో ఇప్పుడు కూడా అలానే పనిచేయాలి.

### మహిళా రిజర్వేషన్‌కు మోక్షం ఎప్పుడు?

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం గత మూడు దశాబ్దాలుగా నలుగుతున్నా, ఇప్పటికీ దానికి మోక్షం లేకపోవడం బాధాకరం. దీనికి సంబంధించి రాజ్యసభలో 2010లో 108వ రాజ్యాంగ సవరణ ఆమోదం పొందినా కూడా ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. 2014,2019లో రెండు లోక్‌సభల గడువు తీరి రద్దయి ఉనికిలోకి వచ్చిన మూడవ సభలో కూడా ఇంత వరకు ఆమోదం పొందలేదు. 2008లో యుపిఏ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లునుఆమోదం తెలిపింది. తరువాత లోక్‌సభ, సగానికిపైగా రాష్ట్రాలు ఆమోదం తెలిపి ఉంటే అది చట్టరూపం దాల్చి ఉండేది. ఇంతవరకు అది జరగలేదు. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్చ కూడా జరగకపోవడం ఈ దేశంలో మహిళలు చేసుకున్న దురదృష్టం.మహిళలకు రిజర్వేషన్లు కల్పించకపోగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో కేవలం తొమ్మిది శాతమే సగటున ఉండడం చూస్తుంటే మహిళలకు రాజకీయ స్వయం ప్రతిపత్తి కల్పించడంలో అన్ని ప్రధాన పక్షాలు ఎంతటి వివక్షతను చూపిస్తున్నాయో ఇట్టే అర్థం అవుతుంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలి

ప్రపంచంలో హిందూ భక్తులందరూ కొలిచే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికొలువుండే తిరుమల గగనతలంపై నుండి విమానాలు వెళ్తున్నాయి. ఆగమశాస్త్రం ప్రకారం తిరుమలపైనుండి విమానాలు సంచరించకూడదు. నిఘావర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమల భద్రత, రక్షణ రీత్యానే కాకుండా హిందువుల మనోభావాలను కూడాదృష్టిలో పెట్టుకొని తిరుమల గగనతలాన్నినోఫ్లయింగ్ జోన్‌గా కేంద్రప్రభుత్వం ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యమంత్రి కానీ,మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతుల కష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు చోద్యంచూశారు. ధాన్యం కొనుగోలుచేయడంలేదు, చేసినదానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి!

**అన్నిప్రభుత్వ పాఠశాలలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపా ధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి.**

**నరేందర్ రాచమల్ల**

వేసవి సెలవులు పూర్తవుతూ బడులు తెరుచుకోనుండడంతో పిల్లలంతా ఆటపాటలకు స్వస్తిపలుకుతూ సందడి చేస్తుంటే ప్రభుత్వ బడుల నుండి అభ్యసన పట్ల హామీ లభించడం లేదంటూ పేరెంట్స్ అందరూ ప్రైవేట్ పాఠశాలలవైపు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాలంటే భారీ ఫీజులు. ఈ ఫీజుల వివరాల విషయంలో తల్లిదండ్రుల గుండెల్లో అలజడి చెలరేగి వారిని ఏ పాఠశాలలో చేర్పించాలో సంకటస్థితి ఎదుర్కొంటున్న సందర్భం. సమాజం ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోవడంతో దేశ విద్యారంగంలో గత రెండు దశాబ్దాలుగా ఎనలేని మార్పులు చోటు చేసుకున్నాయి. సమాజంలో నానాటికీ చిన్న కుటుంబాల సంఖ్య పెరగడం, వారి పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి విద్యనుతమ పిల్లలకు అందించాలనే స్పృహ కూడా తల్లిదండ్రులలో బాగా పెరిగిపోయింది. ఈ ఆలోచనను పునాదిగా చేసుకొని కొందరు నిరుద్యోగులైన విద్యావంతులు ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేసుకుని తమ జీవితాలను వెలిగించుకోవాలని భావిస్తున్న తరుణంలో విద్యారంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ గ్రూపులు ప్రవేశించి వ్యాపార దృక్పథంతో కోట్లు గడించే కామధేనువుగా మార్చేశారు. ప్రాథమిక స్థాయి నుండే కాన్సెప్ట్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లను స్థాపించి మధ్యతరగతి వారిని, ఆ పైస్థాయి వర్గాన్ని కూడా విశేషంగా ఆకర్షిస్తున్నారు. దీంతో ఇన్నాళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద వర్గాలు కూడా కార్పొరేట్ విద్యకు వెంపర్లాడటం ప్రారంభించారు. ఇందుకు కారణం భిన్న నేపథ్యాలున్న కార్పొరేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాలు సరిలేవన్న నమ్మకం సన్నగిల్లడమే. కానీ ఇది అభి లషణీయం కాదు. ఆంగ్లభాషా వ్యామోహం, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల కొరత వంటి కారణాలతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత లోపించిందని దుష్ప్రచారం చేస్తూ పేద, మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు. కానీ నేటికి కూడా పేదవర్గాలకు చాలా వరకు అండగా నిలుస్తున్నవి ప్రభుత్వ పాఠశాలలే. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నా వాటివైపు చూసేందుకు జనం జడుస్తున్నారంటేకారణం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపంతో ప్రభుత్వ పాఠశాలల నుండి జవాబుదారీతనం లేకపోవడం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు అలంకారప్రాయంగా మారడం, ప్రతిరెండు సంవత్సరాలకు జరిగే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎలక్షన్స్ సకాలంలో నిర్వహించకపోవడం, వనరులు, మౌలిక వసతులతోపాటుగా విద్యాశాఖ సకాలంలో ప్రమోషన్స్ నిర్వహించకపోవడం, పర్యవేక్షణ లోపించడం కూడా ప్రధానమైన కారణాలుగా అంగీకరించకతప్పదు. విద్యాబోధన అంటే విద్యార్థిని అక్షరాస్యుడిగా మార్చడమే కాదు. సర్దుబాటు, సమతుల్యం,సమగ్ర మూర్తిమత్వం గల పౌరునిగా రూపాంతరం చెందడం అనే ముఖ్యమైన అంశాన్ని విద్యాబోధనలో విస్మరించి కేవలం అంకెలు, అక్షరాలు నేర్పే యంత్రాలుగా మారుస్తున్నారు. తత్ఫలితంగా సమాజంలో ఊహాజనిత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.అంటే కారణం కొఠారి కమిషన్ చెప్పినట్లు పాఠశాలలో సరైన విధంగా నైతిక విద్య, విలువల విద్యను అందించకపోవడమే. కాబట్టి కొఠారి కమిషన్ సూచనలు పరిగణనలోకి తీసుకోవడం తప్పనిసరి. అప్పుడే ఊహాజనిత పరిణామాలకు చెక్‌పెట్టవచ్చు. కాబట్టి ఆ




దిశలో విద్యాబోధన జరగాలి. సమాజం అంచనాలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ప్రారంభించినా సామాన్యులు సైతం వాటివైపు మొగ్గు చూపడంలేదంటే జరుగుతున్న పొరపాటు ఎక్కడా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంతోపాటు ఉపాధ్యాయులపైన కూడా ఉంది. అందుకని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు సరైన మార్గదర్శకం చేస్తూనే ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీచేసి ఇన్‌ఛార్జీల పాలనకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో నేడు అత్యధిక లాభాలు అందించే పరిశ్రమగా విద్యావ్యాపారం నడుస్తున్న తరుణంలో తమకున్న ఒకరిద్దరు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల తపనే అవకాశంగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కళ్లముందుఅందాల బృందావనాలు చూపిస్తూ ఎక్కడికక్కడ లెక్కకుమించి ప్రకటనలతో ఆకర్షిస్తున్నారు. వాస్తవానికి నాణ్యమైన వసతులతో, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ఉన్న ప్రమాణాలతో నడిచే పాఠశాలలు కొద్ది మాత్రమే ఉన్నాయి. అత్యధిక పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కుపిండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యావ్యాపారంలో లాభాలు గడిస్తున్నాయి. బాగా చదివే విద్యార్థులను ఎంచుకొని తమతమ పాఠశాలల్లో చేర్చుకొని దండన, శిక్షలతో వారికి కాస్త మెరుగుపెడుతున్నాయి. విద్యార్థి సామర్థ్యాన్ని తమ ప్రతిభగా చెప్పుకుంటూ మా పాఠశాలలో చేరితే అందరిని ఇలాగే మార్చేస్తామంటూ లక్షలు ఖర్చు చేసి ప్రకటనలు గుప్పిస్తూ కోట్లు ఆర్జిస్తున్నారు. ఇదే వాస్తవమని భ్రమపడుతూ మనో విజ్ఞానశాస్త్రపరంగా అసాధ్యమనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తించడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో నూతన పోకడగా ఆటస్థలమనేది లేకుండా, అపార్ట్‌మెంట్‌లలో తరగతి గదులలోనే ప్రార్థన నిర్వహిస్తూ మానసిక ఉల్లాసానికి ఆటలు, వ్యాయామ విద్య ఇతర సహపాఠ్య కార్యక్రమాలకు అవకాశం లేకుండా ఉదయం 8నుంచి రాత్రిపూట8వరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారు. పైతరగతుల పాఠాలు కింది తరగతిలోనే బోధిస్తుండడంతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది. వేలాది రూపాయలు చెల్లించి తమ పిల్లలను బట్టీ పట్టే యంత్రాలుగా తల్లిదండ్రులే మార్చుకుంటున్నారు. పక్కింటి వాళ్ల అబ్బాయో, అమ్మాయో టెక్నో స్కూళ్లలో చేరారని సమాజంలో తమ స్టేటస్ తగ్గకూడదు అంటే మా పిల్లలను కూడా కార్పొరేట్ పాఠశాలలో చేర్పించాలనే మనస్తత్వాన్ని విడిచిపెట్టాలి. స్థానికంగా ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలకు హాజరై విద్యార్థుల అభ్యసన విషయంలో ప్రశ్నించడం మొదలు పెట్టినప్పుడు ఆటోమేటిక్‌గా ఉపాధ్యాయులు జవాబుదారీతనం వస్తుందని గ్రహించాలి. ప్రభుత్వం ప్రతి ప్రభుత్వపాఠశాలలో పౌష్టికాహారంతోపాటు వారానికి మూడు గుడ్లను కూడా అందిస్తుంది. అంతేకాదు ఈ విద్యాసంవత్సరం నుండే రోజు తప్పించి రోజు ఉదయం పిల్లలకు రాగిజావ అందించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు,ఈ విద్యాసంవత్సరం నుండి 1-5 తరగతుల విద్యార్థులకు ఉచిత వర్క్‌బుక్‌లు 6-10 తరగతి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్‌ను కూడా అందించనుంది.అన్నిప్రభుత్వ పాఠశాలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపాధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి. ●

# బాలకార్మిక వ్యవస్థ అంతమే పంతం కావాలి!

**బుర్ర మధుసూదన్ రెడ్డి**

కరోనా వాతావరణ ప్రతికూల విపత్తుల ఫలితంగా బాలకార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 217 మిలియన్ల బాలకార్మికులు (ప్రతి పది మందిలో ఒకరు) ఉన్నారని గమనించాలి. బాలకార్మిక వ్యవస్థ ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేధింపులు, విద్యకు దూరం కావడం, శరీరక మానసిక ఎదుగుదల మందగించడం, అసంఘటిత కార్మికుడిగా బతుకు భారం కావడం లాంటివి వస్తాయి. 5-14 లోపు వయస్సు కలిగిన బాలల్ని పనిలో వినియోగించడం చట్టపరంగా నేరంగా చూడబడుతుంది. కౌమారదశలో 14-18 ఏళ్లలోపు యువతను పరిమిత గంటలు సురక్షిత పనులకు మాత్రమే వినియోగించవచ్చుని ప్రమాదకర వాతావరణం, రసాయనాలు లాంటి పరిశ్రమల్లో పనికి వినియోగించవద్దని చట్టం చేయబడింది. విపత్తుల విజృంభణతో పేదలందరూ నిరుపేదలుగా, ఉద్యోగులు నిరుద్యోగులుగా మారడం చూస్తుండగానే జరిగిపోయింది. ఆర్థిక అభద్రత, కుటుంబ ఆదాయం తగ్గడం, సాంఘిక భద్రత కొరవడడం, పాఠశాలలు లేకపోవడం లాంటి కారణాలతో పేదకుటుంబాల పిల్లలు కార్మికులుగా అవతారమెత్తడం మినహా మరోమార్గం లేకుండాపోయింది. లాక్‌డౌన్‌లు పేదలపాలిట అశనిపాతంగా మారిన విషయం మరిచిపోలేదు. పని లేకపోవడంతో ఆకలి చావులకు ఆస్కారం ఏర్పడింది. విద్యాలయాల మూసివేతతో కనీసం మధ్యాహ్న భోజన వసతులకు కూడా దూరం కావడం జరిగింది. బాలల హక్కులను, స్వేచ్ఛను హరించే బాలకార్మిక వ్యవస్థ అనే దురాచారాన్ని రూపుమాపడానికి 2002 నుంచి ఐరాస, యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థసంయుక్తంగా ప్రతియేటా జూన్ 12న ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస తీర్మానం ప్రకారం2021 యేడాదిని అంతర్జాతీయ బాలకా ర్మికవ్యవస్థ నిర్మూలన సంవత్సరంగా కూడా జరుపుకోవడం చూశాం. ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2025 నాటికి




బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలని సంకల్పించి తగు కార్యాచరణను అమలు పరుస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోనే 90 శాతం బాలకార్మికులు ఉన్నారని అర్థం అవుతున్నది. ఆఫ్రికాలో 72 మిలియన్లు (20 శాతం) ఆసియా-పసిఫిక్‌లో 62 మిలి యన్లు (7 శాతం,) అమెరికాలో 11 మిలియన్లు (5 శాతం,) యూరప్ సెంట్రల్ ఆసియాలో 1 మిలియన్ (4 శాతం) అరబ్ ప్రాంతంలో 3 శాతం బాలకార్మికులు ఉన్నారని అంచనా. సహజంగానే పేద ఆర్థికంగా వెనుకబడిన దేశాల్లో చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్లుపడుతున్నాయి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో 9 శాతం ఉన్నత మధ్యతరగతి ధనికదేశాల్లో 7శాతం బాలకార్మి కులు ఉన్నారు. 5-17ఏళ్లలోపు వయస్సు ఉన్న 73మిలియన్ల బాలలు ప్రమాదకర విషవలయంలో మగ్గుతున్నారు. బాలకార్మికుల్లో 5-11ఏళ్ల వారు 48 శాతం, 12-14 ఏళ్లవారు 28 శాతం, 15-17 ఏళ్లలోపు వారు 24 శాతం ఉన్నారు. బాలకార్మికులు ముఖ్యంగా 71శాతం వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల్లోనే పనిచేస్తున్నారని, 17 శాతం సేవారంగంలో, 12శాతం పారిశ్రామికరంగంలో గడుపుతున్నారని తేలింది.ప్రపంచ బాలకార్మికవ్యవస్థ వ్యతిరేకదినం2023 నినాదంగా వీక్ ఆఫ్ ఆక్షన్ అగెనెస్ట్ చైల్డ్ లేబర్ అనే అంశాన్ని తీసుకున్నారు. విపత్తులతో నిరుపేద కుటుంబాలకు చెందిన అభాగ్యబాలలు అక్రమ రవాణా,అమ్మాయిలు, బలవంతపుకార్మిక సంకెళ్లు, పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకొని లొంగదీసుకోవడం లాంటి వాటికి లోనయ్యారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం వేదికగా వారంరోజులపాటు పలు కార్యక్రమాలను నిర్వహించతలపెట్టారు.ఇటుకబట్టీలు,మట్టి తట్టలు,బాణసంచా తయారీలు, వ్యవసాయ కూలీలు, గృహసం బంధపనులు, వెట్టి చాకిరీలు, శ్రమదోపిడీ, అమానవీయ చర్యలు, వలసలు, గృహవసతి లేమి లాంటిప్రమాదకర పనుల్లో చిన్నా రులు బతుకులు చితికిపోవడం అమానవీయం. దీనిని గమనించి ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు, కార్మిక సంఘాలు, పౌరసమాజం సమన్వయంతో నడుంబిగించి బాలలకువేసిన కార్మిక సంకెళ్లనుతొలగించే ముమ్మర ప్రయత్నాలుచేయాలి.బాలల్ని శారీరక, మానసిక, సాంఘిక,మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్టచర్యలు చేపట్టాలి. ●

# మాతాశిశు సంక్షేమమే ప్రగతికి గీటురాయి!

**డా.మధుపాళి**

ప్రతి వెయ్యి మంది జన్మించిన ఐదు యేళ్లలోపు శిశువుల్లో మరణించిన వారి సంఖ్యను శిశుమరణాల రేటు (ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్, ఐయంఆర్)గా వర్ణిస్తారు. దేశ శిశుమరణాల రేటు ఆధారంగా ఆ దేశ ప్రజల ఆరోగ్య సంక్షేమం ఉంటుందని మనకు తెలుసు. ఇటీవల విడుదల చేసిన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం ప్రస్తుత శిశుమరణాల రేటు 28 (ప్రతి వెయ్యి శిశు జననాల్లో 28 మరణాలు) ఉందని తెలుస్తున్నది. గత వివరాల ప్రకారం భారతదేశ శిశుమరణాల రేటు 44 నుంచి నేడు 28కి తగ్గించడం కొంత విజయమే అయినా ఈ సమస్యను ప్రధానమైందని తలచి మరింత కృషి చేయాల్సి ఉందని గమనించాలి. యూనిసెఫ్- 2020 నివేదిక ప్రకారం శిశుమరణాల రేటు అతి తక్కువగా ఉన్న దేశాల జాబితాలో 1.54తో ఐస్‌లాండ్, 1.56తో సాన్ మరీనో, 1.65తో ఎస్టోనియా, 1.76తో స్లోవియా, 1.79తో నార్వే, 1.82తో జపాన్, 1.85తో సింగపూర్, 1.88తో ఫిన్‌లాండ్, 1.95తో మాంటెనిగ్రో, 2.15తో స్వీడెన్‌లు ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2022లో ప్రపంచ దేశాల సగటు శిశుమరణాల రేటు 27 ఉంది. అత్యధిక శిశుమరణాల రేటు నమోదైన దేశాల జాబితాలో సియెరా లియోన్‌లో 80 సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లికన్‌లో 76, సోమాలియాలో 73, నైజీరియాలో 72, కాంగోలో 64, సౌత్ సూడాన్‌లో 63, మాలిలో 59 అగ్రభాగాన నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో యేడాదికి నాలుగు మిలియన్ల (75 శాతం) మరణాలు నమోదు అవుతున్నాయి. 2020లో తొలి మాసంలోనే 2.4 మిలియన్లు 1 మిలియన్ తొలి గంటలో (ఐదేళ్లలోపు మరణాల్లో 47 శాతం) శిశు మరణాలు నమోదు కావడం విచారకరం. ఆఫ్రికన్ ప్రాంతంలో యేడాదిలోపు శిశువుల మరణాల రేటు 52 ఉండగా, యూరోప్ ప్రాంతంలో ఏడు ఉన్నది. గ్రామీణ భారతంలో ఐయంఆర్ 48 నుంచి 31వరకు, పట్టణాల్లో 29 నుంచి 19 వరకు తగ్గడం గమనించారు. అంతర్ రాష్ట్రాలు, పట్టణాలు, గ్రామాల మధ్య శిశుమరణాల రేటులో వ్యత్యాసాలు కొన్ని ప్రమాదకర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా శిశుమరణాల రేటు తగ్గినా ప్రతి 36 మంది శిశువుల్లో ఒకరు యేడాదిలోపు మరణించడం గమనించారు. భారతదేశంలో క్రమంగా శిశుమరణాల రేటు తగ్గినప్పటికీ మన ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే మనం వెనుకబడి ఉన్నామని తెలుస్తున్నది. బంగ్లాదేశ్, నేపాల్‌లో ఐయంఆర్ 24, భూటాన్‌లో 23, శ్రీలంకలో ఆరు ఉండగా పాకిస్థాన్‌లో మాత్రం 56 వరకు ఉండడం గమనించాలి. పెద్ద దేశాలైన బ్రెజిల్, చైనాల కన్నా భారత శిశుమరణాల రేటు ఎక్కువగా ఉందని తెలుస్తున్నది. భారత రాష్ట్రాల్లో అత్యల్ప ఐయంఆర్ మిజోరాంలో 3, కేరళలో 6 నమోదైంది. చిన్న రాష్ట్రాల్లో శిశుమరణాలు తక్కువగా నమోదు



కావడం గమనించారు. యంపిలో 43, యూపిలో 38, ఛత్తీస్‌గఢ్‌లో 38, బీహార్‌లో 27, జార్ఖండ్‌లో 25 శిశుమరణాల రేటు అధికంగా ఉండడం విచారకరం. దేశంలో తొలిపుట్టిన రోజు ఉత్సవాలు జరుపుకోకుండానే శిశువులు తుదిశ్వాస విడవడం గర్హనీయం. డబ్ల్యూహెచ్‌ఓ వివరాల ప్రకారం భారతీయ శిశువుల్లో పోషకాహారలోపం అధికంగా ఉండడంతో సాధారణ బాల్య జబ్బులైన డయేరియా, న్యూమోనియా, మలేరియా లాంటి అనారోగ్యాలకు కూడా శిశు బలికావడం శోచనీయం. పోషకాహారలోపంతో వ్యాధినిరోధకశక్తి పడిపోవడం, మరణాల రేటు పెరగడం సహజంగా జరుగుతోంది. 2022లో ఆంధ్రాలో 24, తెలంగాణలో 21 శిశుమరణాల రేటు ఉండడం విచారకరమే. 2021లో దేశంలో ఐయంఆర్ 30 ఉండగా, పట్టణాల్లో 20, పల్లెల్లో 34గా నిర్ధారించబడింది. తెలంగాణలో శిశుమరణాల రేటు 23 (గ్రామీణంలో 26, పట్టణాల్లో 18) ఆంధ్రప్రదేశ్‌లో25 (గ్రామీణంలో 28, పట్టణాల్లో 19గాన మోదైంది. 2018లో ఐయంఆర్ దేశంలో 32, తెలంగాణలో 27, ఆంధ్రప్రదేశ్‌లో 29గా నిర్ధారించబడిన విషయం మనకు తెలుసు. 2014లో తెలంగాణలో ఐయంఆర్ 39 ఉండేదని గమనించాలి. తెలంగాణలో మాతాశిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం, మాతాశిశు ఆరోగ్యం కొంత మెరుగుపడడం గమనించబడింది. శిశు సంబంధ ఔషధాల కొరత, నైపుణ్యం కలిగిన వైద్యసిబ్బంది లేమి, తాగేనీటి అలభ్యత, పోషకాహారలోపం లాంటి సమస్యలు ప్రజారోగ్యాన్నే కాకుండా శిశుమరణాల రేటును ప్రభావితం చేస్తున్నాయని విధితమవుతోంది. తీవ్రాతితీవ్రమైన పోషకాహారలోపం (సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్, యస్‌ఏయం) భారతీయ బాలల్లో ప్రమాదకరంగా మారింది.ఒక మోస్తారు పోషకాహారలోపం (మాడరేట్ మాల్ న్యూట్రిషియన్, యంఏయం)తో బాధపడుతున్న భారత బాలలు కూడా మరణాల అంచున ఉన్నారని అర్థం అవుతున్నది. భారత్‌లో తక్కువ బరువు కలిగిన శిశు జననాలు మరో తీవ్ర సమస్యగా నిలుస్తున్నది. ఇండియాలో ఆస్పత్రి ప్రసవాలు కొంత పెరిగినా, అన్ని ఆస్పత్రుల్లో సమాన అవసర వసతులు లేవని, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది కొరత కూడా ఐయంఆర్ సమస్యాగ్నికి ఆజ్యంపోస్తున్నది. భారతీయ మాతల్లో పోషకాహార సమస్య కూడా శిశు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. తాజా నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే వివరాల ప్రకారం 15-49 ఏళ్ల వయస్సు గల భారత గర్భిణీ స్త్రీల్లో 52శాతం రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. తల్లీబిడ్డల్లో రక్తహీనతతో మాతాశిశు ఆరోగ్యం దెబ్బతింటున్నది. ప్రభుత్వాలు జిడిపిలో ఒక్క శాతం మాత్రమే వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం సమస్య తీవ్రతను జటిలం చేస్తున్నది. ఢిల్లీ, త్రిపుర, లాంటి రాష్ట్రాలు జిడిపిలో 10 శాతం వరకు వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం హర్షదాయకం. అనుసరణీయం. నేటి శిశువులే రేపటి పౌరులు. నేటి శిశు ఆరోగ్యమే రేపటి దేశ సౌభాగ్యం. శిశురక్షణ మనందరి బాధ్యత. శిశు ఆరోగ్య యజ్ఞంలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమతమ కర్తవ్యాలను నిర్వహించాలి. పోషకాహార భద్రత ప్రాథమిక మానవ హక్కు కావాలి. శిశు మరణాలు జాతికి మాయని మచ్చలని, పోషకాహార లభ్యతే సరైన ఔషధమని గుర్తిద్దాం. మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వాలు కళ్లుతెరవాలి. కుటుంబాలకు పోషకాహార భద్రత కల్పిద్దాం. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరబూసేలా ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలి. మన పిల్లలే మనదేశ భవ్యభవిత వెలుగులని నమ్ముదాం. ●

## బీఆర్టీఎస్ రోడ్‌లో
# కారు భీబత్సం
### ప్రమాదంలో యువకుని మృతి

**విజయవాడ క్రైం, జూన్ 11, ప్రభాతవార్త**

శనివారం అర్థరాత్రి బిఆర్టీఎస్ రోడ్డులో కారు బీభత్సం సృష్టించింది. కారు వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన తర్వాత కారు సెన్సాన్ బ్లాక్ అవడంతో కారును నిర్వాహకులు



బెజవాడలో ప్రమాదానికి కారణమైన వాహనం

అక్కడే వదిలి పరారయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బైక్ టాక్సీ నడుపుతున్న పారుపల్లి లక్ష్మణరావు అనే యువకుడు హైదరాబాద్ నుండి వస్తున్న ఓ ప్రయాణీకుడిని ఎక్కించుకొని బస్టాండ్ నుండి బిఆర్టీఎస్ రోడ్డు మీదుగా రామవరప్పాడు కూడలిలో దింపడానికి వెళుతుండగా, అదే రోడ్లో వస్తున్న కారు వెనుక నుండి వీరిని ఢీ కొట్టింది. బైక్‌ను నడుపుతున్న పడమట, చేపల మార్కెట్ వద్ద నివసించే లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. గాయాలపాలైన శ్రీనివాసరావును 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారును గుణదల స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో కారు నజీమా అనే ఆమె పేరు మీద ఉందని, కారు ప్రమాదానికి గురైనపుడు ఆమె సోదరుడు నజీర్ కారును డ్రైవ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుణదల పోలీసులు తెలిపారు.

# గడప గడపకు మనప్రభుత్వం
### - మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:**

పట్టణంలోని 10వ వార్డు పరిదిలోని గుర్రాలచావిడి ప్రాంతంలో ఆదివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ



పట్టణంలో గుర్రాలచావిడి ప్రాంతంలో గడప గడప కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్దిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఆయా ఇంటి యజమానులకు మంత్రి రజిని అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని విధాల అండదండలుగా ఉంటున్న జగనన్నకు రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ సిహెచ్ గోవిందరావు, డిఈ తోట వెంకట రమణ, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, పార్టీ నాయకులు, వైసిపి కౌన్సిలరు ,, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవాడ వార్త

## మాదిపాడు - ముత్యాల వద్ద కృష్ణానదిపై వారధి

**క్రోసూరు, జూన్ 11 ప్రభాతవార్త :**

మాదిపాడు - ముత్యాల వద్ద కృష్ణానదిపై వారధిని నిర్మించేందుకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేస్తున్నారు. పల్నాడు - ఎన్టీఆర్ జిల్లాలను కలుపుతూ అచ్చంపేట మండలం మాదిపాడు వద్ద వారధిని నిర్మించనున్నారు. రూ.60 కోట్ల వ్యయంతో 600 మీటర్ల పొడవున 12 మీటర్ల వెడల్పుతో వంతెన నిర్మించనున్నారు. మండలంలో ఉన్నటువంటి సిమెంట్ ఫ్యాక్టరీల యజమానులు గతంలో వారధి నిర్మించేందుకు ముందుకు వచ్చ్చినా అది కార్యరూపం దాల్చలేదు. మాదిపాడు గ్రామ ప్రజలు ఎరువులు, పురుగుమందులు, జీవనోపాధి కోసం పడవల ద్వారానే నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. మాదిపాడుతో పాటు నది అవతల వేదాద్రి, పెనుగంచిప్రోలు, కోటిలింగాలు వంటి పుణ్యక్షేత్రాలకు యాత్రికులు పడవలు, బల్లకట్టు ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ వారధికి సంబంధించి ఇప్పటికే ప్లాన్ కూడా సిద్ధం చేశారు. వారధి నిర్మాణం పూర్తైతే మాదిపాడు మీదుగా నల్లగొండ, హైదరాబాద్‌లకు ప్రయాణం చేయవచ్చు. అదే విధంగా సత్తెనపల్లి, నరసరావుపేట మీదుగా చెన్నైకు వెళ్లవచ్చు. ప్రయాణికులకు టోల్‌గేటు భారం కూడా తగ్గుతుంది.

# నేడు సిఎం క్రోసూరు పర్యటన

**- ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి సభాస్థలిని పరిశీలించిన సిఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్, మంత్రి విడదల రజిని**

క్రోసూరు, జూన్ 11 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయని వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజిని అన్నారు. క్రోసూరు మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక వద్ద సిఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు సమీక్ష నిర్వహించారు. అంతకుముందు సభా వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. బహిరంగ సభ వద్ద ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. లక్షలాదిగా తరలి వచ్చే ప్రజల కోసం పార్కింగ్, మంచినీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు ముఖ్య మంత్రి వైఎస్‌జగన్ క్రోసూరుకు చేరుకుంటారని, అంతకముందే కార్యకర్తలు, అభిమానులు, నాయకులు సభా వేదిక వద్దకు చేరుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజిని, కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే శంకరరావు, తలశిల రఘురామ్ తదితరులు

# గోల్డ్ స్కీం నిర్వాహకుల ఆత్మహత్య

**- స్కీం పేరుతో ప్రజల నుండి రూ.2 కోట్లకు పైగా వసూలు**

**- డబ్బులు చెల్లించలేకే ఆత్మహత్యకు పాల్పడిన వైనం**

**విజయవాడ క్రైం, జూన్ 11, ప్రభాతవార్త**

భవానీపురానికి చెందిన గోల్డ్ స్కీం నిర్వాహకులు దివి తారక రామారావు, తుపాకుల దుర్గాదేవిలు శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతంపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భవానీపురంకు చెందిన దివి తారక రామారావు ఒన్‌టౌన్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. అదే ప్రాంతం లోని బాలబాస్కరనగర్‌లో నివాసం ఉండే తుపాకుల దుర్గాదేవితో పరిచయం ఏర్పడగా ఇద్దరూ కలిసి దుర్గాదేవి గోల్డ్ స్కీం పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించారు. నెలకు కొంత మొత్తం చెల్లిస్తే బంగారు ఆభరణాలిస్తామంటూ నమ్మబలికారు. దుర్గాదేవి గతంలో తాను చేసిన చీరెల వ్యాపారంలో జనాలతో ఉన్న పరిచయంతో మహిళల నుండి డబ్బులు వసూలు చేసి చాలా మందిని గోల్డ్ స్కీంలో సభ్యులుగా చేర్పించారు. ఇదే కాక ప్రైవేటుగా చీటీలు చీటీలు వేయడం, వడ్డీలకు డబ్బులు తీసుకోవడం కూడ చేసారు. సుమారు రూ.2 కోట్లకు పైగానే డబ్బులు ప్రజల నుండి వసూలు చేశారు. కొంత కాలం నుండి రామారావు, దుర్గాదేవిలు చేస్తున్న వ్యాపారంలో నష్టాలను చవిచూడంతో స్కీం సభ్యులకు ఆభరణాలు ఇవ్వడం, అప్పు ఇచ్చిన వారికి తిరిగి చెల్లించడం కష్టంగా మారింది. దీంతో ఒకరి నుండి డబ్బులు తీసుకొని, మరొకరికి చెల్లిస్తూ రొటేషన్ చేసి నెట్టుకొచ్చారు. చీటీ పాడుకున్న వారికి రూ.2,3 వరకు వడ్డీ ఇస్తామంటూ నమ్మించారు. చీటీలు వేసిన వారు కూడ వారికి లక్షల్లోనే డబ్బులిచ్చారు. ఈ నేపథ్యంలో తారక రామారావు అనారోగ్యానికి గురికావడంతో ఖాతాదారులకు డబ్బులు చెల్లించడం కష్టతరమయ్యింది. తీర్చే పరిస్థితి లేకపోవడంతో వీరిద్దరు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దుర్గాదేవి నివాసంలో ఇద్దరూ కలిసి శనివారం సాయంత్రం పురుగుల మందు త్రాగారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని బంధువులు ఆస్పత్రికి తరలించగా వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వారి ఇళ్ళ వద్దరు సమాచారం తెలుసుకున్న భాధితులు భారీగా చేరి లబోదిబోమన్నారు. రూ.లక్షల్లో డబ్బులిచ్చామంటూ పోలీసుల వద్ద మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నారు.



ఆత్మహత్యకు పాల్పడిన గోల్డ్ స్కీం నిర్వాహకులు దివి తారక రామారావు, తుపాకుల దుర్గాదేవి

# బెజవాడలో దారుణం

### - లేడీ బాక్సింగ్ కోచ్‌పై యువకుల దాడి

**విజయవాడ క్రైం, జూన్ 11, ప్రభాతవార్త** బెజవాడలో మరో దారుణం వెలుగు చూసింది. లేడీ బాక్సింగ్ కోచ్‌పై ఒక హోటల్‌లో యువకులు మద్యం మత్తులో దాడికి తెగబడ్డారు. వారిని వారించడానికి వచ్చిన మరో కోచ్‌తో పాటు ఆమె సహాయకునిపై కూడ సదరు యువకులు దాడికి తెగబడటంతో సహాయకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఫిర్యాదు మేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ లోని ఆంధ్ర లయోలా కళాశాలలో బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. దీని కోసం లయోలా కళాశాలకు టెక్నికల్ ఆఫీసర్‌గా కృష్ణాజిల్లా పెనమలూరు మండలం, వణుకూరుకు చెందిన బాక్సింగ్ కోచ్ గూడూరు రమ్య వచ్చారు. వీరికి బస నిమిత్తం కళాశాల ఎదురుగా ఉన్న ఒక హోటల్‌లో గదిని కేటాయించారు. ఈ నెల 9న కళాశాలకు వెళ్ళేందుకు హోటల్ గది నునండి బయటకు వస్తున్న బాక్సింగ్ కోచ్ రమ్యతో పక్క గదిలో ఉన్న 6గురు యువకులు అసభ్యంగా ప్రవర్తించారు. ఆమె ప్రతిఘటించడంతో దాడికి దిగారు. ఇది చూసి వారిని వారించేందుకు యత్నించిన మరో లేడీ కోచ్, ఆమె సహాయకుడైన వినయ్‌పై కూడ వారు దాడికి తెగబడాదరు. అతనిని గాజు డోర్‌కు కొట్టడంతో తలకు బలమైన గాయం అయ్యింది. అనంతరం రమ్యపై దాడికి తెగబడ్డారు. హోటల్ సిబ్బంది వచ్చి ఘర్షణను నివారించి దాడికి తెగబడ్డ 6గురు యువకులను పోలీసులకు అప్పగించారు. యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గ్రహించారు. కేసు నమోదు చేసిన మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులు దీనిని గోప్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తోంది.

## స్టేడియం దురావస్థ పాపం కాంగ్రెస్,టిడిపి,వైసీపీలదే

### -జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్

**గుంటూరు విద్య, జూన్ 11, ప్రభాతవార్త :**

ఎంతోమంది జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులను అందించిన బిఆర్ స్టేడియంపై కొన్ని దశాబ్ధాలుగా పాలకులు చూపిన నిర్లక్ష్యం భవిష్యత్ క్రీడాకారులకు శాపంగా మారిందని గుంటూరు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ఆవేదన వ్యక్తంచేశారు. శిథిలావస్థకు చేరిన స్టేడియాన్ని ఆయన ఆదివారం పార్టీ శ్రేణులతో కలసి పరిశీలించారు. ఐదు దశాబ్దాలుగా ఎంతోమంది మేటి క్రీడాకారులను దేశానికి అందించిన మైదానం ఈ రోజు పాలకుల నిర్లక్ష్యానికి గురై నిరూపయోగంగా పడి ఉండడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిటి ఉష, అశ్విని నాచప్ప వంటి గొప ్ప క్రీడాకారిణీలు ఇక్కడే ఓనమాలు నేర్చుకున్నారని గుర్తుచేశారు. శనివారం రాత్రి పడిన కొద్దిపాటి వర్షానికే స్టేడియంలో నిలిచి ఉన్న నీరు చెరువును తలపించడంపై ఆయన



క్రీడాకారులతో మాట్లాడుతున్న నేరేళ్ళ సురేష్

పాలకులపై, శాప్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శిథిలావస్థకు చేరిన కట్టడాలు, విరిగిపోయిన గ్యాలరీలను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు లేకపోవడంపై విస్మయాన్ని వ్యక్తంచేశారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందాన స్టేడియం ఇంతటి దురావస్థకు చేరటంలో గత కాంగ్రెస్, టిడిపిలతోపాటు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాపమూ ఉందని పేర్కొన్నారు. గత పాలకులు అందరూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయకపోగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకే స్టేడియాన్ని ఉపయోగించుకున్నారని మండిపడ్డారు. బ్యాడ్మింటన , ఫుట్‌బాల్, క్రికెట్ తదితర ఆటలు ఆడే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేయలన్నారు. తద్వారా పేద, సామాన్య, మధ్యతరగతి పిల్లలు క్రీడలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల అనంతరం జనసేన పార్టీ అధికారంలోనికి రాగానే అధిక ప్రాధాన్యత క్రమంలో స్టేడియాన్ని పునర్నిర్మాణం చేస్తామని నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర ఉపాధ్యాక్షులు చింతా రేణుకా రాజు, కొండూరు కిషోర్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు, ఎడ్ల నాగేశ్వరరావు, కటకంశెట్టి విజయలక్ష్మి, చామర్తి ఆనంద్‌సాగర్, సూరిశెట్టి ఉపేంద్ర, నగర కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, పలు డివిజన్ల అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న పాలకులకు తిరోగమనమే

## జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

తెనాలి, జూన్ 11, ప్రభాత వార్త : ఒక్క అవకాశమని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక సంక్షేమం మాటున సంక్షోభాన్ని ప్రజలకు చేరువ చేస్తూ మోసం చేస్తున్న పాలకులకు తిరోగమన సమయం ఆసన్నమైందని జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక 11వ వార్డు పుట్టారాఘవమ్మ మిల్లు సెంటర్‌లో ఆదివారం ఆ వార్డు మాజీ కౌన్సిలర్ హరిదాసు గౌరీశంకర్, మరి కొంత మంది నాయకులు వైసిపి నుండి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ఎంతో అట్టహాసంగా కొనసాగింది. తొలుత విఎస్ఆర్ కళాశాల నుండి బారీ ర్యాలీగా తెనాలి పురవీధుల మీదుగా 11వ వార్డుకు చేరుకున్న జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా తమ అభిమానాన్ని చాటుకుంటూ యువత కేరింతల నడుమ ర్యాలీ ఆద్యంతం చూపరులను ఆలోచింపచేసింది. అనంతరం జరిగిన సభలో వైసిపి నుండి హరిదాసు గౌరీశంకర్‌తో



పాటుగా అత్తోట గ్రామానికి చెందిన వైసిపి మండల పార్టీ అధ్యక్షులు యర్రు వెంకటేశ్వరరావు, టిడిపి నుండి దావులూరి నాగరాజు, పాలడుగు లక్ష్మీనారాయణ, కేతావత్తు బాలునాయక్, మరి కొంత మంది వైసిపి కార్యకర్తలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి నాదెండ్ల మనోహర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జనసేన పార్టీ ఓటు ఎందుకు వేయాలి, అధికార వైసిపికి గాని, మరో పార్టీకి గాని ఓటు ఎందుకు వేయకూడదు అనే అంశంపై విశ్లేషణాత్మక



వివరణ ఇచ్చారు. కార్యక్రమానుద్దేశించి పార్టీలో చేరిన హరిదాసు గౌరీశంకర్ మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్‌తో తమకున్న అనుబంధాన్ని వివరించారు. 2004నుండి 2009వరకు తెనాలిలో జరిగిన అభివృద్దే నేటికి కనబడుతుందన్నారు. ఆ తరువాత వచ్చిన నాయకులు ఈ రోజు వరకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పార్టీలో చేరిన నాయకులందరూ జనసేన విజయం కోసం అవిశ్రాంతం పని చేస్తామంటూ మనోహర్‌కు అండగా ఉంటామంటూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. సభనుద్దేశించి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తాను వ్యక్తిగత విమర్శలకు ఎప్పుడూ దూరంగా ఉంటానని, ప్రజలు ఎన్నుకున్న నాయకులుగా ఈ నాలుగేళ్ళలో విధానపరమైన నిర్ణయాలు అమలు చేయడం విస్మరించిన విధానాన్నే ప్రశ్నిస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్మోహనరెడ్డిని నమ్మి అవకాశాన్ని ఇస్తే ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. కౌలు రైతులకు అండగా నిలుస్తున్న పవన్‌కళ్యాణ్ ఆశయ సిద్దిని ప్రజలు గమనించాలన్నారు. కౌలు రైతులకు ఈ ప్రభుత్వం చేసిన సహాయం ఏమిటో చెప్పాలన్నారు. జగన్ పాలనలో ఈ నాలుగేళ్ళలో 3వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారందరికి ఏ న్యాయం జరగలేదన్నారు. ఆ కుటుంబాల ఆర్తనాధాలకు చలించిన తమ పార్టీ అధినేత తన కష్టార్జితాన్ని మరణించిన కౌలు రైతుకు లక్ష రూపాయలు చొప్పున అందజేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం 6లక్షల కోట్లు అప్పులు చేశారని, ప్రజలపై అప్పుభారం మినహా వరిగింది ఏమీ లేదన్నారు. నేడు విద్యుత్ బిల్లులు చెల్లించలేక సాధారణ మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారని ఏ సామాజిక వర్గానికి ఈ ప్రభుత్వం వల్ల వనగూరిన ప్రయోజనం లేదన్నారు. రానున్న రోజుల్లో జనసేన అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు విశేషంగా జనసేన సైనికులు పాల్గొన్నారు.

# మంత్రి మండలిలో సిఎం నిర్ణయాలు హర్షణీయం

**గుంటూరు, జూన్11, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీల కుటుంబాల్లో సంతోషం నింపేలా వైఎస్ జగన్ ప్రభుత్వం ఇటీవల మంత్రి మండలిలో తీసుకున్న నిర్ణయాలు ప్రజాక్షేమం కోరుకునేలా ఉన్నాయని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు హర్షం వ్యక్తంచేశారు. ప్రధానంగా ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరిపిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, కాంట్రాక్టు ఉద్యోగులు, పార్ట్‌టైం ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ

**-కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు**

**-క్వాలిఫైడ్ టీచర్ల విషయంలో ప్రభుత్వం శ్రద్ధచూపాలి**

**-సిఎంకు ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన' వినతి**



మూడు విధానాల్లో రాష్ట్రంలో నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. కాగా 1999 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టు పద్ధతి ద్వారా ఉద్యోగాల నియామకం చేపట్టారని అన్నారు. కానీ ఏ ప్రభుత్వం ఉద్యోగుల సర్వీసులను గుర్తించి వారిని ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగులుగా ఇప్పటి వరకూ తీసుకోలేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేస్తానని దానిలో భాగంగా అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత ్సరాలైనా 2014 జూన్ 2వ తేదీకి ముందు అయిదేళ్ల సర్వీసు కలిగిన 10,117 మందిని కాంట్రాక్టుఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేయటం ఆ ఉద్యోగుల కుటుంబాల్లో సిఎం జగన్ ఆనందం నింపారని కేసన కొనియాడారు. మంత్రి వర్గ సమావేశంలోతీరుకున్న మరో ముఖ్యమైన నిర్ణయం ఇప్పటి వరకు వైద్యరంగంలో స్వయంప్రాదికన పనిచేయుచున్న రాష్ట్ర వైద్యవిధాన పరిషత్‌ను రద్దుచేసి ప్రభుత్వ నిర్వహణలోని వైద్య ఆరోగ్య శాఖలోకి తీసుకొచ్చిన ఫలితంగా 14,655 మందికి వైద్యవిధాన పరిషత్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడతారని, ఇక నుంచి వీరికి ప్రభుత్వం జీతభత్యాలు ఇతర అలవెన్సులు అందుతాయని ఫలితంగా ఆయా కుటుంబాల్లో హర్షం వ్యక్తమవుతుందన్నారు. అదేవిధంగా 998 క్వాలిఫైడ్ టీచర్లు 4,072 మందిని నియమించారని, మిగిలిన 2,688 మంది క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగులు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపేలా చూడాలన్నారు. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు 10,117 మందిని క్రమబద్ధీకరించి వారికి సమాజంలో గౌరవం కల్పించిన ప్రభుత్వం క్వాలిఫైడ్ టీచర్ల విషయంలో కూడ అమలు చేయాలని ఆయన కోరారు.

## శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

**తాడేపల్లి, జూన్ 11, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ బత్తుల దేవానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వేసవికాలంలో నిర్వహించిన విజ్ఞాన తరగతుల ఆవశ్యకతను వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను చదవడంతో పాటు లైబ్రరీలోని పుస్తకాలను కూడా చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ కార్యదర్శి సిహెచ్ దీక్షితులు, ఎం భాగ్యరావు, విజయ కాలేజీ డైరెక్టర్ ప్రగడ రాజశేఖర్ శర్మ, గ్రంధాలయ శాఖ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగించుకోవాలి

**కొల్లివర, జూన్ 11 ప్రభాతవార్త:** చిన్నతనం నుండి విద్యార్థులు గ్రంధాలయాన్ని సద్వినియోగించుకోవాలని గ్రంధాలయాధికారి సుబ్బారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర పరిధిలోని గుదిబండివారిపాలెం శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు కూడా గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేసారు. అదేవిధంగా గ్రంధాలయాధికారి సాంబశివనాయక్ ఆధ్వర్యంలో మున్నంగి, తూములూరులో గ్రంధాలయాధికారి సత్యమ్మ ఆధ్వర్యంలో గ్రంధాలయాల్లో వేసవి విజ్ఞాన శిభిరాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పిల్లి రాధిక, తూములూరు ఉప సర్పంచ్‌లు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, గ్రామ పెద్దలు భీమవరపు సీతారామిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సిఎం పర్యటనకు ఉపాధి కూలీలు తప్పనిసరిగా హాజరు కావాలి

**పెదకూరపాడు, జూన్ 11 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉన్నందున ఉపాధి కూలీలందరూ తప్పనిసరిగా హాజరు కావాలని లగడపాడు ఎఫ్‌ఏ వేమవరపు రామస్వామి కోరారు. గ్రామంలో సోమవారం ఉదయం బస్సులను ఏర్పాటు చేయనున్నారని, ఉపాధి కూలీలందరూ బస్సులో ఎక్కి సిఎం వచ్చే ప్రదేశానికి వెళ్ళాలని సూచించారు. ఈ సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్క ఉపాధి కూలీల తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.



## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

**క్రోసూరు, జూన్ 11 ప్రభాతవార్త :** క్రోసూరు గ్రంథాలయ అధికారి అధ్యక్షతన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం ఆదివారం జరిగింది. మన్నెం సాంబయ్య, సుభాని, మూర్తి కార్యక్రమంలో పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి రోజూ గ్రంథాలయాలకు వెళ్ళి పుస్తక పఠనం చేయాలని సూచించారు. విజ్ఞాన శిబిరాలు బాలబాలికలకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు ఆటపాటలలో ముందుండాలని సూచించారు.



## ముగిసిన వేసవి బ్యాడ్మింటన్ క్యాంప్

**సత్తెనపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :** వావిలాల బ్యాడ్మింటన్ వేసవి క్యాంప్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ.రఘుపతి హాజరై క్యాంప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో క్రీడాకారులు మంచి ఉత్సాహంతో పాల్గొని శిక్షణ పొందారన్నారు. తరచుగా సేవా సంస్థలు ఇలాంటి క్యాంప్‌లను నిర్వహించడం ద్వారా క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్రీడాకారులు ఇలాంటి శిక్షణా శిబిరాలకు హాజరై తమలోని నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ చంద్రవాసు, ఎడ్యుకేట్ ది సొసైటీ అధ్యక్షులు షేక్.అన్సారీ, వావిలాల బ్యాడ్మింటన్ స్టేడియం అధ్యక్షులు డాక్టర్ జి.శ్రీధర్, కోశాధికారి సూర్యనారాయణ, కార్యదర్శి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రధానం

**రాజుపాలెం, జూన్ 11 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గత నెల రోజులకు పైగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాలు చదవడం, కథలు చెప్పడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం, క్యారమ్స్ ఆడటం వంటి పోటీలను నిర్వహించారు. శిక్షణా తరగతులలో విద్యార్థులు పాల్గొని వినియోగించుకున్నట్లు గ్రంథాలయ అధికారి కె.యస్.యస్.ప్రసాద్ తెలిపారు. ముగింపు సందర్భంగా వివిధ రకాల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ సూపరింటెండెంట్ టి.వి.సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. గ్రంథాలయాల ద్వారా నేర్చుకున్న విజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులు పరిమిత విజ్ఞానవంతులు కావాలన్నారు. కార్యక్రమంలో ఎం.వెంకటేష్, ఎస్.ఏ.సత్తార్, టి.చంద్రమౌళి, కె.రోశయ్య, జె.రవిబాబు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

**పెదకూరపాడు, జూన్ 11 ప్రభాతవార్త :** పెదకూరపాడు, జూన్ 11 ప్రభాతవార్త : చిన్నారులకు చదువు పట్ల ఆసక్తిని కలిగించేందుకు వేసవి శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు రాధాకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రంథాలయంలో వారోత్సవాల చివరి రోజున విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని గ్రంథాలయ అధికారి వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్‌హైస్కూల్ ఉపాధ్యాయులు కె.రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వేసవి సెలవులు విద్యార్థులను చదువులో ప్రోత్సహించటానికి, మానసిక ఉల్లాసాన్ని అందించే అంశాలలో, వారిలో ఆటలు పాటలతో నైపుణ్యం పెంపొందించడం కోసం ఇలాంటి వేసవి శిక్షణా తరగతులు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాత్యాయిని, యశోద తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఆర్యవైశ్య నాయకులతో ఎమ్మెల్యే అన్నాబత్తుని భేటీ

**తెనాలి, జూన్ 11, ప్రభాత వార్త :** పట్టణంలోని కొత్తపేటలో గల సువర్ణ రెసిడెన్సీ నందు తూనుగుంట్ల రాఘవేంద్రరావు క్యాంపస్‌లో పట్టణంలోని వ్యాపార ప్రముఖులతో ఆదివారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార సంస్థల వారికి ఉన్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమావేశంలో పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

**తెనాలి, జూన్ 11, ప్రభాత వార్త :** స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో గత నెల 28నుండి ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రంధాలయ పాలకురాలు కావూరి రమాదేవి అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో విశ్రాంత గ్రంధాలయ పాలకుడు మొవ్వా సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో చిత్రలేఖనం, కథలు, కధనాలు, సృజనాత్మక కృత్యాలను బాలబాలికలకు నేర్పించడం హర్షించ దగిన విషయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బాలబాలికలకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు ఆఫీసర్ రాయపాటి శివనాగేశ్వరరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు షేక్ అహ్మద్ హుస్సేన్, బాలసాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, గ్రంధాలయ సిబ్బంది లావణ్యసుధ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## శనివారం అర్ధరాత్రి ఆకస్మాత్తుగా వీచిన గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు

**తెనాలి, జూన్ 11, ప్రభాత వార్త :** తెనాలి పట్టణం పరిసర గ్రామాల్లో శనివారం రాత్రి అకస్మాత్తుగా వీచిన పెనుగాలులకు 40విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. చాలా చోట్ల విద్యుత్ వైర్లు తెగి పడి షుమారు రూ.10లక్షల వరకు ఆస్థి నష్టం సంభవించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది ఒక ప్రణాళికా బద్ధంగా ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా 20మంది విద్యుత్ సిబ్బంది, మరో 20మంది కాంట్రాక్టు సిబ్బందితో పూర్తి సమయాన్ని కేటాయించి 24గంటలలోపే ప్రధాన ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం తిరిగి పునరుద్ధరించారు. మరెక్కడైనా విద్యుత్ అంతరాయం ఉంటే వెంటనే విద్యుత్ కార్యాలయాన్ని తెలియజేసి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించుకోవాలని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి.చిరంజీవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేత

**భట్టిప్రోలు, జూన్ 11, ప్రభాత వార్త :** ప్రభుత్వం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్దులకు ఎంతగానో దోహదపడుతుందని గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మయి చెన్నయ్య అన్నారు. గత నెల 8నుండి నేటి వరకు ప్రతిరోజు క్రమశిక్షణతో కూడిన శిబిర స్థానిక మాటూరు రామారావు గ్రంధాలయంలో నిర్వహించారు. ఆదివారం జరిగిన ముగింపు సభకు గ్రంధాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ సెలవులు సందర్భంగా ఆటకాయితనంగా సంచరించకుండా టీవీలు, సినిమాలు, సెల్‌ఫోన్ల వంక ఆకర్షితం కాకుండా శిబిరాలు ఉపయోగపడుతున్నాయన్నారు. బిఆర్ అంబేద్కర్ తెలిపిన విధంగా చినిగిన చొక్కా ధరించిన మంచి పుస్తకం కొనుగోలు చేయాలన్నారు. సభలో స్పోకెన్ ఇంగ్లీష్, కథ చెప్పడం, కథ, రాయడం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన 22మందికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ ఐజయ్య, బొలిశెట్టి శ్రీనివాసులు తదితరులు విద్యార్దులు పాల్గొన్నారు.



## ఐలవరంలో రెండు పూరిల్లు దగ్ధం

**భట్టిప్రోలు, జూన్ 11, ప్రభాత వార్త :** మండలంలోని ఐలవరం దళితవాడలో అగ్ని ప్రమాదం జరిగి రెండు పూరిల్లు దగ్ధం అయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో గ్రామానికి చెందిన పంధగాని సుబ్బులు, పప్పల నాగరాజులకు చెందిన పూరి గృహాలు పూర్తిగా కాలిపోయాయి. బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. గ్రామ యువకులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా మంటలకు పూర్తిగా కాలిపోయాయి. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో శకటం వచ్చే సరికి మంటలు అదుపులోకి వచ్చాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



## తూములూరులో కన్నుల పండువగా శ్రీగంగానమ్మ కొలుపులు

**కొల్లివర, జూన్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూములూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీగంగానమ్మ కొలుపులను ఘనంగా నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీగంగానమ్మకు గ్రామస్తులు పాడిపంటలతో సౌభాగ్యవంతంగా వర్ధిల్లాలని కోరుతూ పూజలు చేసారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీగంగానమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కొందరు భక్తులు అడుగులు, మడుగులతో మేళతాళాలతో ఆలయానికి చేరుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. పెద్దలు..పిల్లలు..మహిళలు మెడలో గారెలు..బూరెలు దండలు వేసుకుని మొలకెత్తిన మూకుళ్ళతో మూకుమ్మడిగా తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి గంగానమ్మతల్లి చల్లగా చూడాలంటూ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్థానిక నాయకులతో కలసి పూజలు నిర్వహించారు. కొలుపులు సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.



## దక్షిణ మధ్యరైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యునిగా అంగిరేకుల

**గుంటూరు విద్య, జూన్ 11, ప్రభాతవార్త :** దక్షిణ మధ్యరైల్వే ప్రయాణికుల సం ప్రదింపుల కమిటీ సభ్యునిగా (జెడ్‌ఆర్‌యుసిసి) గుంటూరుకు చెందిన ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ నియమితులయ్యారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే డిజిఎం, జెడ్‌ఆర్‌యు సిసి సభ్య కార్యదర్శి కె.ముత్యాలనాయుడు నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ పదవిలో అంగిరేకుల నిర్ణీత కాలపరిమితైన రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. అంగిరేకుల దక్షిణ కోస్తా రైల్వే పాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. గతంలో గుంటూరు డివిజన్ రైల్వే ప్రయాణీకుల సంప్రదింపుల కమిటీ సభ్యునిగా పనిచేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జెడ్‌ఆర్‌యుసిసి సభ్యునిగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్ అనిల్‌కుమార్ లహోటి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. 4రా ష్ట్రాల విస్తీర్ణం కలిగిన దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో రైల్వే ప్రయాణీకుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



## ఆచార్య బి.హరిబాబుకు సాంబయ్య స్మారక పురస్కార ప్రధానం

**గుంటూరు కల్చరల్, జూన్ 11, ప్రభాతవార్త :**

ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య బి.హరిబాబును విద్యాప్రధాత సిహెచ్ సాంబయ్య స్మారక అవార్డుతో ఘనంగా సత్కరించారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్ సిహెచ్ సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్తాధ్వర్యంలో సాంబయ్య 34వ వర్థంతి సందర్భంగా ఆదివారం అవార్డు ప్రధానోత్సవ సభ జరిగింది. సభకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు అధ్యక్షత వహించారు. అతిధులుగ రాష్ట్ర స్కూల్ ఎడు య్కేషన్ డైరెక్టర్ (కో-ఆర్డినేషన్), పయ్యావుల పార్వతి, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆర్థికాధికారి కె.శ్రీనివాసరావు, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.శ్రీనివాసరావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత జాయింట్ రిజిస్ట్రార్ వాసా మాణిక్యాలరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, డిఎఆర్ సుబ్రహ్మణ్యం, హిందీ పండితుడు పారేపల్లి భార్గవ రామ దుర్గాప్రసాద్, చిటుమడుగుల చైతన్య తదితరులు పాల్గొని హరిబాబును సాంబయ్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్, కాకినాడ వారిచే శారదా ప్రసన్న రచనకు, సిహెచ్ మహేష్ దర్శకత్వం వహించిన ఏడారిలో వాన చినుకు నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## తొగట వీర క్షత్రియుల సంక్షేమానికి కృషి

**గుంటూరు కల్చరల్, జూన్ 11, ప్రభాతవార్త :** తొగట వీర క్షత్రియుల సమాజంలోని కుటుంబాల విద్యా సంక్షేమానికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శ్రీ చౌడేశ్వరీ తొగట వీర క్షత్రియ సేవా సంఘం నూతన అధ్యక్షులు అనంత మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లాలాపేటలోని శ్రీతొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో 202-24సంవత్సరాలకు నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా అనంత మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా పూజల అర్జున్, కోశాధికారిగా కాలా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా సోస చౌడేశ్వరరావు, నీలం చలమయ్య ఉప కార్యదర్శులుగా వీర్నాల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి మార్కండేయులు, కోశాధికారిగా కుమార్‌రాజు, కార్యవర్గ సభ్యులుగా గుండిగ ఆంథోని, శీలం మల్లికార్జునరావు లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో వెనిగళ్ళ కోటేశ్వరరావు, కనిగిరి రామారావు, పప్పులేటి ప్రసాద్, బి.కుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, మాధను ఉష, ఉద్యోగ సంఘ అధ్యక్షులు కనిగిరి శివ, నూతన గుంటూరు జిల్లా నుండి అన్ని మండలాల సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బహుజన,పీడిత ప్రజల నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్

**గుంటూరు కల్చరల్, జూన్ 11, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కలలు గన్న సమసమాజ నిర్మాణం కోసం అట్టడుగు ప్రజల సామాజిక ఆర్థికాభివృద్ధి కోసం బహుజన నాయకుడిగా మనువాద పార్టీలతో పోరాడుతున్న ప్రజా నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ అని అర్జెడి, భారతీయ పార్టీల ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ఉపాధ్యక్షులు ఇంజనీర్ బూరుగరత్నం పేర్కొన్నారు. బీహార్ మాజీముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ జన్మదిన సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని అర్జెడి, భారతీయ పార్టీల ఫ్రంట్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్ రత్నం మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా కుల, మత, ప్రాంతీయ విద్వేషాల నడుమ బిజెపి సారథ్యంలోని ఎన్డీఎ ప్రభుత్వం విద్వేష పూరిత పాలన సాగిస్తుందని విమర్శించారు. 50ఏళ్ళ క్రితం యంగ్ టర్కులుగా నితిష్, చంద్రశేఖర్, ఫెర్నాండేజ్, శరత్‌యాదవ్ తదితరులతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వీరోచిత పోరాటాలు చేశారన్నారు. దశాబ్ధాలుగా కులగణన జరపకపోవడం అధికార పార్టీ దురహంకారాన్ని చాటి చెబుతుందని విమర్శించారు. లౌకికవాద పీడిత, బహుజన ప్రజా ప్రభుత్వాలు ఏర్పడటం ద్వారానే 140కోట్ల ప్రజలకు సామాజిక న్యాయం చేకూరుతుందని చెప్పారు. ప్రజాభిమానం కోరుకునే పార్టీల ఐక్యత కోసం లాలూ ప్రసాద్, నితిష్‌కుమార్, మమత, స్టాలిన్, ఆప్, బిఎస్పీ, కాంగ్రెస్ తదితర పార్టీలతో భారతీయ పార్టీల ఫ్రంట్ త్వరలో "ఒకే పార్టీ, ఒకే అభ్యర్థి" నినాదంతో కేంద్రంలో అధికారం చేపట్టబోతుందని చెప్పారు. రాష్ట్రీయ జనతాదళ్ రాష్ట్ర నాయకులు ఏబేలు మాట్లాడుతూ రైల్వే శాఖమంత్రిగా లాలూ ప్రసాద్‌యాదవ్ రైల్వేలను మొదటిసారిగా లాభాల బాటలో నడపడంతోపాటు పర్యావరణానికి మేలుచేస్తూ మట్టి పిడతల్లో తేనీరు అందించడం ద్వారా కోట్లాది ప్రజల అభిమానాన్ని చూరకొన్నాడని చెప్పారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో వెనకబడిన కులాలకు, దళిత మైనార్టీలకు ఆర్థిక, సామాజిక న్యాయం ఉండాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్జెడి నాయకులు నల్లపు నీలాంబరం, ధనరాజ్, కొండ శేఖర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, గాయత్రి, షేక్ సలీమ్, భారత్ బచావో నాయకులు నవజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే స్ఫూర్తిగా పోరాడుతున్న ఎస్టీయు

**గుంటూరు విద్య, జూన్ 11, ప్రభాతవార్త :** ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే స్ఫూర్తిగా గత 76సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) అని ఎస్టీయు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఎస్టీయు 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టీయు భవన్ వద్ద ఎస్టీయు జెండాను సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9,1947న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనకి వ్యతిరేకంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అన్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలను రెండుకళ్ళుగా భావించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విశేష కృషిచేసిన సంఘం ఎస్టీయు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమళ్ళ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల పెద్దబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు షేక్ బాజీ, డిఏ జోసెఫ్, రాష్ట్ర, జిల్లా మరియు అన్ని మండలాల ఎస్టీయు నాయకులు పాల్గొన్నారు.



## కాకాని శివాలయంపై ఆరోపణలు తగదు

**పెదకాకాని, జూన్11, ప్రభాతవార్త:** నిజనిజాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు చేయటం తగదని సహాయకమీషనర్ యం.శ్రీనివాసురెడ్డి అన్నారు, అదివారం శివాలయంలో సహాయకమీషనర్ కార్యలయంలో ఎరాంపటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శివాలయంలోని క్యాంటిన్‌ను పాటదారుడైన రాఘవకి సోకాస్ నోటిసులు ఇచ్చినట్లు తెలిపారు. గతంలో షరీఫ్ వచ్చేవాడని. ప్రస్తుతంఅతను రావడం లేదాని తెలిపారు. దినిపై అసత్యఆరోపణ చేస్తున్నారని అన్నారు, శవాలపై చల్లిన బంతిపూలు అలంకరించారని, ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవానికి అసలు బంతిపూలు శివునికి అలంకరించారని. అట్లాంటపుడ్పుడు పడవేసిన బంతిపూలును అలంకరణకి ఆడుతున్నారని అనటం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం మంచిది కాదరి దేవాలయ స్థానాచాన్యులు కొత్తూరు సాంబశివరావు తెలిపారు, ఇవన్నీ అసత్య ప్రచారాలని భక్తులు అసత్యప్రచారాలు నమ్మవద్దని భక్తులను రెచ్చగొట్టే విధగా అనటం సబబు కాదని తెలిపారు, అంతేకాకుండా 2018లో నిర్మించారనియాగశాలను పగలగొడుతున్నట్టు వచ్చిన వార్తలు అసత్యమని అయన తెలిపారు ఈకీర్యక్రమంలో ప్రధాన అర్చకులు పాల్గొన్నారు

## ఎస్పీబి,సిరివెన్నెల లకు గాయనీ గాయకుల నివాళి

**గుంటూరు కల్చరల్, జూన్ 11, ప్రభాతవార్త :** తరతారలు మరచిపోలేని ముద్రను సమాజంలో మీద వేసి ఆబాలగోపాలాన్ని శోకసంద్రంలో ఉంచి మరో లోకానికి వెళ్ళిపోయిన శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం, సిరివెన్నెల సీతారామశాస్త్రి లను తెలుగు ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద గాయనీ గాయకులు నివాళులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఎస్పీబి, సిరివెన్నెల జయంతి కార్యక్రమాన్ని గాయనీ గాయకులు నిర్వహించారు. కార్యక్రమంలోమేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సిరివెన్నెల సీతారామశాస్త్రి లు కారణజన్ములని వారికి సరస్వతి కటాక్షం పుష్కలంగా లభించిందని వారు భౌతికంగా మనమధ్య లేకపోయినా వారి పాటలు అజరామరమని తెలుగుజాతి ఉన్నంతవరకు వారి కీర్తితోఅవి శాశ్వతంగా ఉంటాయన్నారు. బాలు, సిరివెన్నెల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాయనీ గాయకులు వారు పాడిన, రాసిన పాటలను కెవి నారాయణరావ, అబ్దుల్ గఫూర్, సాయిబాబు, రతా న్నజీ, భతర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, దయామణి, రామకృష్ణప్రసాద్‌లు అద్భుతంగా గేయాలు ఆలాపించి స్వరనీరాజనం అరి ్పంచారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## లెగసి వేస్ట్‌ను శుద్ధిచేసే ప్లాంటు ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని పోగుచేసి డంపింగ్ యార్డులో నిల్వఉన్న లెగసి వేస్ట్‌ను శుద్ధిచేసే ప్లాంటును ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. పట్టణ పరిధిలో మొత్తం 1.68 వేల టన్నుల చెత్త,చెదారాలు వస్తున్నాయని అంచనా వేశారు. దీనిని విజయవాడకు చెందిన తరుణి ఎంటర్‌ప్రైజెస్ సంస్ధ శుద్ధిచేసేందుకు ప్రభుత్వం అప్పచెప్పింది. వారు శుద్ధిచేసే యంత్రాలను పట్టణ పరిదిలో మానుకొండవారిపాలెం గ్రామం వద్ద



ఓగేరువాగు సమీపంలో పురపాలక సంఘానికి ఉన్న 13.5 ఎకరాల స్థలంలో ఒక ప్రక్కన ఈ యంత్రాలను ఎర్పాటు చేశారు. ఈ యంత్రాల ద్వారా తడిచెత్తను, పొడిచెత్తను వేరుచేయడం జరుగుతుంది. వేరుచేసిన పొడిచెత్తను పవర్ తయారుచేయటానికి ఎనర్జిప్లాంట్‌కు పంపుతారు. ప్రాసెస్ చేసిన తడిచెత్త ద్వారా ఎరువును తయారుచేస్తారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకట రమణ, తరుణి ఎంటర్‌ప్రైజెస్ అధికారులు, ఇంజనీర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్,శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీర్లు, వైసిపి నాయకులు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## 47 మంది ఆర్యవైశ్య విద్యార్ధిని, విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** పట్టణంలోని నారా ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం ఆర్యవైశ్య విద్యార్దిని, విద్యార్దులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ10వేల వంతున 47మంది విద్యార్దిని,



విద్యార్దులకు మొత్తం రూ4,70,000 స్కాలర్‌షిప్‌ను నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంజి మోహన్ ఆర్యవైశ్య నాయకులు రాచుమల్లు బదరి నారాయణ మూర్తి, చిలకల చంద్రశేఖర్, శిఖాకొల్లి ఈశ్వర్, భవనాసి భూపతి, భవనాసి కోటేశ్వరారవు, మద్ది ఫణి, కొల్లిపర నాగేశ్వరారవు, తదితులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ ఎ వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. వెంకటేశ్వర్లు పలు పత్రికలలో జర్నలిస్ట్‌గా పనిచేశారు. కాగా ఆయన ఆకస్మిక మృతిపట్ల ఎపిజెఎప్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు దండా గోపి, చిలకలూరిపేట ఎపిజెఎప్ అధ్యక్ష,కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు,



మురికిపూడి ప్రసాద్, ఎపియుడబ్లుజె నాయకులు షేక్ జిలాని, ఆలపాటి ఆంజనేయులు, గిరి, ఎపిఎంఎప్ ఇమ్మడి సురేంద్ర, సురేష్‌బాబు, పట్టణ ప్రముఖులు, పలు పార్టీల నాయకులు అన్నం శ్రీనివాసరావు, రావు సుబ్రహ్మణ్యం, పాత్రికేయ మిత్రబృందం తమ తీవ్ర సంతాపాన్ని తెలియచేశారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు, కమ్మవారిపాలెం గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ ్ధిక సహాయాన్ని అందించారు. 8మందికి ఒక్కొక్కరికి రూ10వేల చొప్పున రూ 80వేలు అందించినట్లు ఫౌండేషన్ ఛైర్మన్ షేక్



జాన్‌సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాష, సుబ్బారావు, షేక్ కరిముల్లా, జమ్మలమడక, ఆదిబాబు, కరీం, ఇమ్రాన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు రెడ్ జెర్సీలు పంపిణీ

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** పట్టణంలో ఉన్న ఆర్టిసి బస్టాండ్‌లో గ్యారేజ్‌లో పనిచేస్తున్న మెకానిక్‌లకు ఆదివారం చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలోరెడ్ జెర్సిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40మంది కార్మికులకు ఈ రెడ్



జెర్సిలను పంపిణీ చేసినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం రాంబాబు, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, క్లబ్ డైరక్టర్లు పోట్రు పూర్ణచంద్రరావు, తోటకూర వెంకటనారాయణ, గొట్టిపాటి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో గత 40 రోజులుగా బాలల కోసం నిర్వహిస్తున్న వేసవి వినోదం శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చెన్నైకి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త డాక్టర్ బెల్లంకొండ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో ఉన్న సృజనాత్మక శక్తి వేసవి సెలవులలో వెలికి తీయవచ్చు నని



అన్నారు. ఇందులో భాగంగా విద్యార్దులకు శిక్షణలో వారు నేర్చుకున్న అంశాలపై పోటి నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పివి సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, చిన్న మస్తాన్, న్యాయవాది బైరా హనుమంతురావు, గ్రంధాలయ ఇన్‌చార్జి అధికారి నాగూల్ మీరావలి, సరోజని, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీత్‌షా గో బ్యాక్ అంటూ వామపక్ష నాయకుల నిరసన ప్రదర్శన

**చిలకలూరిపేట, టౌన్‌జూన్11, ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వామపక్ష నాయకులు అమిత్‌షా గోబ్యాక్ అంటూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఎపిని దారుణంగా వంచించిన బీజెపి నాయకులు రాష్ట్రంలో అడుగుపెడతారంటూ మండిపడ్డారు. విభజన హామీలను తుంగలో తొక్కి ప్రత్యేక హోదా విషయంలో ఎపికి బీజెపి అన్యాయం చేసిందని అన్నారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరంచేసిందని,



అదేవిధంగా పోలవరం విషయంలోను నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, షేక్ సుభాని, సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు,వామపక్ష పార్టీ నాయకులు నాయుడు శివకుమార్, లలితకుమారి, లూథర్, ఫైరోజ్, కొండలరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, వేముల కొండలరావు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## వైభవంగా గండిపోచమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**నాదెండ్ల, జూన్11, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో వేంచేసియేన్న గండి పోచమ్మ అమ్మవారి దేవస్ధాన వార్షికోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈనెల 10నుండి 16 వరకు ఈ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటి సభ్యులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను ఆదిపరాశక్తిక్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ నిత్యవిద్య ఆనంద భారతి స్వామి ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ వేడుకలను నిర వ్హిస్తున్నారు. ఈ సందర ్భంగా ఆదివారం పసుపు కొట్టే కార్యక్రమాన్ని మహిళలు ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాసరావు మరియు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై భారం

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్లు భారం మోపారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నాలుగేళ్ళలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయన్నారు. తాజాగా డిస్కమ్‌ల పేరుతో అప్పులు తెచ్చి ప్రజలపై ఇంధన సర్దుబాటు ఛార్జీలను వేస్తున్నారని తెలిపారు. రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోలు చేశారన్నారు. నాశిరకం పరికరాల



వలనే ఇటీవల విటిపిఎస్ బ్రేక్‌డౌన్ జరిగిందన్నారు. స్మార్ట్ మీటర్లలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. టిడిపి వారు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్‌లను వినియోగించుకొని ఉంటే విద్యుత్ సమస్యలు వచ్చేవికావని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

## దొండపాడులో టిడిపి మేనిఫెస్టో ప్రచారం

**నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త :** మండలంలోని దొండపాడు గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పర్యటించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి మిఠాయిల ను పంచిపెట్టారు. ఆంజనేయస్వామి ఆలయంలో



టిడిపి మేనిఫెస్టో ప్రతులను ఉంచి పూజలు చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ హామీలను, పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితమన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని, ఏడాదికి రూ.15 వేలు మహిళలు ఇస్తారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తారని తెలిపారు. 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రాము, కుమ్మెత కోటిరెడ్డి, కొట్టా కిరణ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

**నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త :** సత్తెనపల్లిరోడ్డులో ఆదివారం పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరామ అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షులు ప్రవల్లిక సత్యం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ నిడమనూరి సురేంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతి ఆదివారం సత్తెనపల్లిరోడ్డులో కూలీలు, పేదవారికి



అన్నదానం చేయడం సంతోషమన్నారు. అదే విధంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చే ఫిర్యాదుదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని నిడమనూరి సురేంద్ర తెలిపారు. అధ్యక్షులు ప్రవల్లిక సత్యం మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న మిత్రులకు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

**నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో గత 35 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రముఖులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, ఐ.త్యాగరాజు, ఈదర గోపిచంద్



కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు 35 రోజుల పాటు డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్, ఆత్మరక్షణ, వ్యవసాయం, భౌగోళికశాస్త్రం, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం తదితర అంశాలలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను వారు అభినందించారు. కార్యక్రమంలో రఘురాం, ఎం.కాంచన, అబ్దుల్ రహీం, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న కలెక్టర్ కార్యాలయాల ఎదుట చేనేత సమస్యలపై ధర్నా

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** చేనేత ఐక్యకార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో చేనేత కార్మిక సమస్యలపై ఈనెల 19వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను జిల్లా కలెక్టర్లకు అందచేయాలని చేనేత సంఘ నాయకులు ఆదివారం పట్టణంలోని మార్కండేయనగర్‌లో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. దీనికి సంబందించిన కరపత్రాలను నాయకులు సమావేశంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కసూ ్రి వెంకటేశ్వర్లు, నాయకులు కె ప్రాన్సిస్, పరమేశ్వరరావు, డి మనోహర్, కాకుమాను రమేష్, జి శ్రీనివాసరావు, పోలయ్య, అన్నప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్ధిక సహాయం

**సత్తెనపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని 25వ వార్డులో అనారోగ్యంతో బాధ పడుతున్న రెండు కుటుంబాలకు ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. పసుమర్తి మోహన్‌రావు, కొప్పురావూరి రత్తయ్యలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. నిరుపేదలైన వీరికి తగిన ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో సమాచారం తెలుసుకున్న కొత్త రామకృష్ణ విరాళాలు సేకరించి రూ.40 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదలకు తనవంతు సహాయంగా మిత్ర బృందంతో కలిసి ఆర్థిక సహాయం అందజేశామని, ప్రతి నెల కుటుంబానికి సరిపడ సరుకులను



అందజేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాది దివ్వేల శ్రీనివాసరావు, కుమార్, వంకా అనీల్, పొట్టి రాజేశ్వరరావు, చెక్క రవికుమార్, పెరుమాళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పరామర్శ

**అమరావతి, జూన్ 11 ప్రభాతవార్త :** ఎస్‌టియు నాయకులు ఆదివారం కంటి ఆపరేషన్ చేయించుకున్న ఉపాధ్యాయులు బలుసుపాటి సత్యనారాయణ, పూర్ణ సుధాకరరావు, కె.బాలస్వాములను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు వారికి పండ్లు అందజేశారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మరియదాసు, ఎన్.ఐజాక్, మాణిక్యాలరావు, బాలస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా జ్యేష్ట లక్ష్మి సమేత శనీశ్వరస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం

**వినుకొండ, జూన్11, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని జ్యేష్ఠ లక్ష్మి సమేత శనీశ్వరస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున స్వామివారికి సుప్రభాత సేవ, 11 రకాల అభిషేక ద్రవ్యాలతో నాలుగు పుణ్య నదుల పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వం చారు. అలాగే 24 గంటలపాటు



అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, ప్రజలు వేలాదిగా వచ్చి స్వామిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు రాము, శ్రీనివాసరావు, సాయికుమార్, అశోక్‌రెడ్డి, వర ప్రసాద్, రాఘవరావు, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు యూత్ ప్రెసిడెంట్‌గా చంద్రబాబు నియామకం

**వినుకొండ, జూన్11, ప్రభాతవార్త:** మాలమహానాడు నూజెండ్ల మండల కమిటీ యూత్ ప్రెసిడెంట్‌గా మండలంలోని కమ్మంపాడు గ్రామానికి చెందిన మాలపాటి చంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా దారా చెన్నయ్యలు నియమితులయ్యారు. ఈ మేరకు



నియోజకవర్గ కార్యవర్గం సభ్యులు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కొమ్మతోటి సుధాకర్, బడుగు సాల్మన్, బి. నాగేశ్వరరావు, కె. వెంక ట్రావు, శ్రీనివాసరావు, రాజేష్, సామ్యూల్, పౌలు తదితరులు పాల్గొన్నారు.

## గోకనకొండలో అక్రమ క్వారీ మూసి వేయాలి

**వినుకొండ, జూన్11, ప్రభాతవార్త:** మండలంలోని గోకనకొండ గ్రామంలో స్వస్తిక్ ఎక్స్‌పోర్ట్స్ పేరిట ప్రకాశం జిల్లా అద్దంకి ప్రాంతానికి చెందిన కోట శ్రీనివాసరావు అనే వ్యక్తి అక్రమ క్వారీయింగ్‌కు పాల్పడుతున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని క్వారీ బాధిత కమిటీ కన్వీనర్ గద్దల మరియబాబు డిమాండ్ చేశారు. సర్వే నంబరు 418 ప్రభుత్వ భూమిలో భారీ యంత్రాలతో వందలాది లారీలతో నిత్యం పేలుడు సామాగ్రితో గ్రానైట్‌ను వెలికి తీస్తున్నారని దీంతో సమీప ఎస్సీ, బీసీ కాలనీల్లో నివాస గృహాలకు ముప్పు



వాటిల్లుతుందని ఆయన వాపోయారు. అదే విధంగా పేలుళ్ళ వల్ల పశువులు, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని తక్షణమే అధికారులు స ్పందించి అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని లేదంటే భారీ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## ఘనంగా రేణుకమ్మ తల్లి కొలుపులు

**శావల్యాపురం, జూన్11, ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు గ్రామంలో పారా రేణుకమ్మ తల్లి కొలుపులు ఘనంగా నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్ళు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

## గోవిందరెడ్డి సేవా కార్యక్రమాలు అదర్శనీయం

**ఎమ్మెల్యే పీఆర్కే**

**మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః** అనాధల కోసం స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన స్టూడెంట్ హోం నూతన భవన నిర్మాణాన్ని ఎమ్మెలేనయ పీఆర్కే ఆదివారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలు, పేదల కోసం గోవిందరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనాథ చిన్నారులు, వృద్ధులు, యాచకులు, అంధుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుమార్లు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ఘనత గోవిందరెడ్డికి దక్కుతుందన్నారు. నూతన భవనంలో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే పీఆర్కే రూ. 5 లక్షలను అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పీఆర్కేకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గోవిందరెడ్డి సేవా కార్యక్రమాలను వక్తలు కొనియాడారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు తన వంతు సాయంగా రూ. 25 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్, హెచ్‌ఎం అందుగుల చంద్రయ్య, కౌన్సిలర్లు రామాంజిరెడ్డి, చవ్వా బాలస్వామిరెడ్డి, గట్ల కోటిరెడ్డి, మెట్టు వీరారెడ్డి, కొండా రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన సదస్సులు

**మాచవరం, జూన్ 11 ప్రభాతవార్తః** మండలంలోని మోర్జంపాడులో శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన సదస్సులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన



విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కరణం రామకృష్ణ, గ్రంథాలయ అధికారిణి విజయ్‌బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డులకు నగదు చెల్లించవద్దు

**మాచవరం, జూన్ 11 ప్రభాతవార్తః** ఆయుష్మాన్ భారత్ కార్యక్రమానికి సంబంధించి కొన్ని గ్రామాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా, వైద్య, ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా కొందరు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు రూ. 50 వసూలు చేసి ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది.. కార్డుల పంపిణీకి జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు అందలేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చక్రవర్తి చెప్పారు. ప్రభుత్వం ఈ కార్డులను ఉచితంగా అందిస్తుందని, ప్రైవేటు సంస్థలకు నగదు చెల్లించవద్దని సూచించారు. ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే కార్డుల పంపిణీలో పాల్గొనవద్దని సిబ్బందిని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**మాచర్ల క్రైం, జూన్ 11 ప్రభాతవార్తః**రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు వద్ద ఆదివారం జరిగింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు కారులో నలుగురు వెళ్తుండగా శిరిగిరిపాడు వద్ద అటవీశాఖా వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గరితోపాటు అటవీశాఖ వాహనం డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులైన 108 వాహనంలో మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## వీరనరసింహారెడ్డి శతదినోత్సం సందర్భంగా అఖిలేష్‌కు షీల్డ్ బహుకరణ

**చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త:** హిందుపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని రామకృష్ణ ధియేటర్ యజమానికి వీరనరసింహారెడ్డి షీల్డ్‌ను బాలకృష్ణ బహుకరించారు. నందమూరి బాలకృష్ణ నటించిన వీరనరసింహారెడ్డి చిత్రం 100 రోజులు రామకృష్ణ ధియేటర్‌లో ఆడిన సందర్భంగా ఈ షీల్డ్ బహుకరించినట్లు అఖిలేష్ తెలిపారు.





## ఓజి కొత్త షెడ్యూల్‌లో పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా నటిస్తున్న సినిమాల్లో 'ఓజి' కూడ ఉంది.. పవన్‌కు పెద్ద అభిమాని అయిన సుజీత్ తీస్తున్న ఈ భారీ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ మూవీలో కోలీవుడ్ స్టార్ నటిప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ప్రొడ్యూసర్ డివివి దానయ్య దీన్ని భారీస్థాయిలో అత్యధిక వ్యయంతో నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో పవన్‌కల్యాణ్ పపవర్‌పుల్ పాత్రలో కన్పించను న్నారు. ప్రస్తుతం వేగంగా షూటిగ్ జరుపుకుంటున్న ఓజీ మూవీ తాజాగా షెడ్యూల్ హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభమైంది.. అయితే ఇప్పటిక ఇతర నటీనటులతో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కాగా పవన్ ఈ షెడ్యూల్‌లోకి ఎంట్రీ ఇచ్చారు.. ఈచిత్రంపై అటు పవన్ ఫ్యాన్స్ లోనూ, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది.

## భారీమొత్తంలో 'జైలర్' కేరళ రైట్స్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం జైలర్. .ఈ మూవీని సెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్నారు.. దీనికి అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు.. ఈ భారీ యాక్షన్ మాస్‌మూవీలోతమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్‌లాల్, నాగబాబు, శివరాజ్‌కుమార్, సునీల్, జాకీష్రాఫ్ తదితరులు కీలకపాత్రలు చేస్తున్నారు. ఇటీవల షూటింగ్ మొత్తం పూర్తిచేసుకున్న జైలర్ ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. తాజాగా జైలర్ మూవీ యొక్క కేరళ రైట్స్ ను భారీమొత్తంలో శ్రీ గోకులం మూవీస్ దక్కించుకున్నట్టు తెలిసింది.. రజనీకాంత్ మార్క్ యాక్షన్ తో ఆకట్టుకునే కథ, కథనాలతో దర్శకుడు నెల్సన్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని , త్వరలోనే మూవీ నుంచి ఒక్కొక్కటిగా అప్‌డేట్స్ ను రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు.



## రోజురోజుకీ భారీ అంచనాలు!



పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్‌తో బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెర కెక్కించిన భారీ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'. ఈ చిత్రంలో కృతిసనోన్ హీరో యిన్‌గా నటించింది.. ఈ మూవీ భారతీయ ఇతిహాస గాథ రామాయణం ఆధారంగా తెరకెక్కింది.. ఇక ఆదిపురుష్ లో ప్రభాస్ రాఘవగా కృతి సనన్ జానకిగా నటిస్తు న్నారు.. శేషుగా సన్నీసింగ్, భజరంగీగా దేవదత్త నాగే కన్పించనున్నారు.. కీలకమైన లంకేశ్ పాత్రలో సైఫ్ ఆలీ ఖాన్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రెట్రో ఫైల్స్, టిసిరీస్ ఫిలింస్ సంస్థలు నిర్మించాయి.. ఆదిపురుష్ నుంచి ఇటీవల రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్, రెండు ట్రైలర్లు అందరినీ ఆకట్టుకున్నాయి.. ముఖ్యంగా తాజాగా రిలీజ్ చేసిన ఫైనల్ ట్రైలర్‌లో యాక్షన్, విజువల్ అంశాలు మరింతగా ఆకట్టుకోవటంతో అవి మూవీపై ఉన్న అంచనాలు అమాంతం పెంచేశాయి.. మొత్తంగా అయితే ఆదిపురుష్ మూవీపై ప్రస్తుతం అంచనాలు అంతకంతకూ పెరగ టంతో జూన్ 16న భారీస్థాయిలో ఆడియెన్స్ ముందుకు రానున్న తమ మూవీ తప్పకుండా అంచ నాలకు మించి అందరికీ ఆకట్టుకుంటుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.

## ఓటిటిలో ఆకట్టుకుంటున్న 'కస్టడీ'

అక్కినేని యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతిసనన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'కస్టడీ' వెంకట్ ప్రభు ఈచిత్రాన్ని తెరకెక్కిం చారు.. తెలుగుతోపాటు తమిళలోకూడ ఏకకాలంలో విడుదలైంది.కాగా ఈసినిమాఓటిటి రిలీజ్‌కోసం




ఎదురుచూసిన ప్రేక్షకులకు ఫైనల్‌గా బిగ్‌డేవచ్చేసింది.. తాజాగా ఈచిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది.. ఒరిజినల్ తెలుగు, తమిళ్ సహా మలయాళ,కన్నడ భాషల్లో డబ్అయ్యి మొత్తం నాలుగు భాషల్లో ఈచిత్రం ఇపుడు ఓటిటి ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది.. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. అరవింద్‌స్వామి, వెన్నెల కిశోర్ తదితరులు కీలకపాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

## విజయ్ 'లియో'లో బాలీవుడ్ స్టార్?

కోలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్నమోస్ట్ అవైటెడ్ సినిమా ఏదన్నా ఉందంటే అది దళపతి విజయ్ నటిస్తున్న లియో.. అనే చెప్పాలి.. ఈ సాలిడ్ ప్రాజెక్టును దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా సినిమాగా చేస్తున్నారు. దీనిపై మంచి హైప్ నెలకొంది..




లోకేష్ తన గత చిత్రం విక్రమ్‌లో క్రేజీ క్యాస్టింగ్‌ను పెట్టిన ఆయన ఈసినిమాలో కూడ ఊహించని నటులను తీసుకుంటున్నారు.. ఈచిత్రానికి ఆల్‌రెడీ బాలీవుడ్ నుంచి స్టార్ నటుడు సంజయ్‌దత్‌ను కీలకంగా తీసుకోగా, తాజాగా మరో ప్రముఖ బాలీవుడ్ స్టార్‌ను కూడ తీసుకుంటున్నట్టు తెలిసింది.. ఆయన ఎవరో కాదు. ఎన్నోచిత్రాలు హాలీవుడ్ నుంచి డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన చిత్రం టెనెట్‌లో కన్పించిన నటుడు డెంజిల్ స్మిత్ అని తెలిసింది. ఆయన ఈచిత్రలో కీలకపాత్ర చేస్తున ్నట్టు తెలిసింది. మొత్తానికి లియో మాత్రం అంతకంతకూ భారీగా వెళ్తోందని అంటున్నారు.

## పఠాన్: రష్యాలో రికార్డు రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ హీరోగా స్టార్ హీరోయిన్ దీపికాపదుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పఠాన్.. షారూఖ్ నుంచి సెన్సేషనల్ కంబ్యాక్‌గా నిలిచిన ఈచిత్రం బాలీవుడ్ హిస్టరీలోనే భారీ హిట్ అయ్యింది.. ఇక అక్కడ నుంచి మాసివ్ కంబ్యాక్‌గా ఈ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఫస్ట్ రూ.వెయ్యి కోట్ల గ్రాసర్‌గా కూడ నిలిచింది.. ఈ భారీ హిట్‌మూవీని వరల్డ్‌వైడ్‌గా మరింతస్థాయిలో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మెయిన్‌గా రష్యా సహా పలు కామన్వెల్త్ దేశాల్లో ఈచిత్రం ఇపుడు రికార్డు రిలీజ్ కి రాబోతోందని తెలిసింది. మరి ఈ జూలై 13న ఈచిత్రం రష్యాలో ఏకంగా 3వేల స్క్రీన్స్‌కు పైగా రిలీజ్ చేస్తున్నట్టు తెలిసింది.



న్యూ ఫోటో షూట్
తాప్సీ పన్ను

## హిందీ వెర్షన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డేట్

నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన టైంట్రావెల్ సోషియో ఫాంటసీ మూవీ 'బింబిసార'.. గత ఏడాది మంచి అంచనాలతో రిలీజ్ అయి బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్‌రామ్ స్వయంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. కేథరిన్ థ్రెస్సా, సంయుక్తా మీనన్ హీరోయిన్స్‌గా నటించారు. అటు ఓటిటిలోకూడ అందరి నుంచి మంచి స్పందన అందుకుందీ చిత్రం. కాగా ఈ సోషియో ఫాంటసీ డ్రామా హిందీ




వెర్షన్ జూన్25న జీ సినిమాలో రాత్రి 8గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది..ఈ విధంగా డబ్బింగ్ వెర్షన్ల ద్వారా తెలుగు నటీనటులకు ఉత్తరాదిలో మంచి గుర్తింపు వస్తోందని అంటున్నారు.. ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌పై ఇప్పటికే ఆడియెన్స్‌లో మంచిక్రేజ్ ఉంది.. ఈ సీక్వెల్‌ను తెరకెక్కించిన అనంతరం ఇతర భాషల్లో కూడ విడుదల చేస్తారేమో తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి కీరవాణి సంగీతం అందించారు.

## అనుకున్న షెడ్యూల్ ప్రకారమే రిలీజ్‌కు సన్నాహాలు

టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్‌స్టార్ హీరో, రణ్ బీర్ కపూర్‌నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ యానిమల్.. ఈచిత్రం ఈ ఏడాది ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.. అయితే ఈసినిమా వాయిదా పడుతున్నట్టు గత కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది. తాజాగా దీనిపై




మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈచిత్రం అనుకున్న టైమ్‌కి థియేటర్లలోవిడుదల కానుంది.. అందుకు అనుగుణంగా షూటింగ్‌ను వేగవంతంగా పూర్తిచేస్తున్నారు. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. అనిల్‌కపూర్, బాబీ డియోల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో మేకర్స్ విడుదల చేయనున్నారు.

## ఎన్టీఆర్ 'దేవర' ముచ్చట్లు

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా సినిమా 'దేవర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం నుంచి వచ్చిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో సినిమా షూట్‌ను శరవే గంగా కంప్లీట్ చేస్తున్నారు.. ఇక ఈసినిమా షూట్‌పై లేటెస్ట్ అప్‌డేట్ అయితే తెలుస్తోంది. ఈసినిమాలో ఓ భారీ షెడ్యూల్ అయితే ఇపుడు స్టార్ట్ అయ్యింది.. ఇక ఈ షెడ్యూల్ యాక్షన్ షెడ్యూల్‌కాగా, ఇందులో ఎన్టీఆర్ సహా బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాయాక్షన్ సీక్వెన్స్‌లను హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇపుడు అలాగే ఓ స్టన్నింగ్ సీక్వెన్స్‌ను అయితే డిజైన్ చేశారని తెలిసింది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈసినిమాను నిర్మిస్తున్నాయి.



## ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మాదిరిగా నాకు 'రంగబలి' నిలుస్తుంది: నాగశౌర్య

టాలీవుడ్ యువ హీరో నాగశౌర్య హీరోగా ప్రస్తుతం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న తాజాచిత్రం 'రంగబలి'.. నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో నూతన నటి యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి పవన్ సిహెచ్ సంగీతం అందిస్తు న్నారు.. ఈ చిత్రం గురించి హీరో నాగశౌర్య చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. హీరో ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మూవీ ఒకింత ప్రత్యేకమని చెప్పాలని, అందులో ఆయన ప్రత్యేకమైన, సహజ మైన బాడీ లాంగ్వేజ్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే అన్నారు. అదేవిధంగా రంబలి మూవీలో నా పాత్రకు కూడ విభిన్నమైన బాడీ లాంగ్వేజ్ చూపించానని ఆయన అన్నారు.మేం అందరం ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డామని, తప్పకుండా రిలీజ్ తర్వాత రంగబలి మీ అందరినీ ఆకట్టు కుంటుందనే నమ్మకం ఉందని అన్నారు.



## యువహీరో కిరణ్ అబ్బవరం న్యూలుక్

టాలీవుడ్ యువ నటుల్లో కిరణ్ అబ్బవరం ఒకరు. ఇటీవల వినరోభాగ్యము విష్ణు కథ. మీటర్ వంటిసినిమాలతో మంచి సక్సెస్‌లు అందుకున్నారాయన.. ప్రేక్షకుల నుంచి బాగా క్రేజ్ కూడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం ఆయన చేస్తున్న మూవీ రూల్స్ రంజన్. 'నీ మనసునాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి సిని మాలకు పనిచేసిన రథీనం కృష్ణ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈసినిమాలో నేహాశెట్టి హీరో యిన్‌గా నటిస్తోంది.. స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, సాయి సూర్య మూవీస్ బ్యానర్లపై ఎఎం రత్నం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. విష యం ఏంటంటే.. తాజాగా కిరణ్ అబ్బవరం ఒక డిఫరెంట్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ట్రీమ్ చేసిన గడ్డం , స్టైలిష్ హెయిర్‌తో ఎంతో కూల్‌గా అందంగాకన్పిం చారు. కాగా ఆయన తన



సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో ఈసరికొత్త పిక్స్‌ను పోస్ట్‌చేశారు.. ఈ పిక్స్‌కి అందరి నుంచి మంచి స్పందన వస్తోంది.. ఆయన రాబోయే సినిమాల కోసం ఈ విధంగా డిఫరెంట్ లుక్‌లో సిద్ధమవు తున్నట్టు తెలిసింది.

## బిడ్డలతో స్టార్‌భామ ఫొటోలు వైరల్

దక్షిణాది స్టార్ హీరోయిన్ నయనతార, అమె కవలలు ఉయిర్, ఉలాగ్‌లు కలిసి ఉన్న ఫొటోలు చాలా ముచ్చట గొలుపు తున్నాయి. నయనతార తన పిల్లలను చూస్తూ ఆనందంతో ఉంది. నయన్ భర్త, ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ తాజాగా వారి మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసంద ర్భంగా ఫొటోలను అభిమా నుల తో పంచుకున్నారు.. ఎన్ ఉయిగోడా ఆధారం నీంగాల్ధనేయ్యాయ్.. (నా జీవితానికి నిదర్శనం నువ్వే) అంటూ నోట్ పెట్టా రాయన.. నయన్‌న ఉద్దేశించి విఘ్నేష్ ఇలా రాశారు. హ్యాపీ ఫస్ట్ ఇయర్ మ్యారేజ్ యానివర్సరీ.. లవ్‌యు తంగమే (బంగారం) అందరి ప్రేమ, ఆశీర్వాదాలతో మా జీవితాన్ని ప్రారంభించాం.. చాలా దూరం వెళ్లాఇ.. 2022లో ఈ రోజున మహాబలిపురంలో నయన్, విఘ్నేష్ పెళ్లిచేసుకున్నారు. గత ఏడాది అక్టోబర్ లోఈ జంట తమ కవలలు పుట్టినట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. సరో గసీ ద్వారా ఈ కవలలకు జన్మనిచ్చిందామె.



# ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం

## నేడు నియంతృత్వానికి వ్యతిరేక పోరాటం: రామ్‌లీలా మైదాన్ మహార్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జూన్ 11:** అవినీతికి వ్యతిరేకంగా 12 ఏళ్లక్రితం ఇదే మైదానంలో ఉద్యమించామని, ఇపుడు కొత్తగా ఒక నియంతను తొలగించేందుకు మళ్లీ ఉద్యమిస్తున్నామని, ఆనాడు అవినీతికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఫలితాలు సాధించామని, నేటి ఉద్యమంలో కూడా ఖచ్చితంగా విజయం సాధిస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆది వారం ఢిల్లీలోని రామ్‌లీలామైదాన్‌లో వేలాదిగా హాజరయిన పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వం అధికారాలను కేంద్రం దోపిడీచేస్తోందని, ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తెచ్చి అధికారాలపై ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచే ఆమ్ ఆద్మీపార్టీ ఆవిర్భవించిందని, ఇపుడు ఒక నియంత పరిపాలననుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి కల్పించేందుకు మళ్లీ పోరాటం ప్రారంభించినట్లు వివరించారు. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రామ్‌లీలామైదాన్ ఒక పవిత్రమైన వేదిక అని అదే వేదికపైనుంచి మళ్లీ ఒక నియంతను తొలగించేందుకు పోరాటం ప్రారంభించామన్నారు. తిరిగి మళ్లీ ప్రజాస్వామ్య వ్యవస్థను తీసుకువచ్చేందుకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకురావడంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలిచింది ఏపార్టీ అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే అధికారాలు ఉంటాయని స్పష్టంగా చెప్పినప్పటికీ



కేంద్రం న్యూఢిల్లీ అధికారాలన్నీ తమవద్దనే కొనసాగేటట్లు ప్రత్యేకార్డినెన్స్‌ను తెచ్చిందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. ఇపుడు సుప్రీంకోర్టు తప్పుచేసిందా? అని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి నిబంధనలకు కట్టుబడి పనిచేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆయన ఏ ఒక్కరిమాట పట్టించుకోకుండా ఆర్డినెన్స్‌ను తెచ్చారన్నారు. ప్రధానిమోడీ తెచ్చిన ఆర్డినెన్స్‌తోనే ఢిల్లీలో నియంతృత్వం కొనసాగుతున్నదని తేలిందని, ఈ ఆర్డినెన్స్‌ద్వారా ప్రజలే అత్యున్నత వ్యక్తులు కాదని ప్రధానిమోడీ సర్కారు తేల్చిచెప్పిందని, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనని చెపుతోందని ఆయన ఎద్దేవాచేసారు. ఢిల్లీలోప్రజలు వారికి ఇష్టం వచ్చిన పార్టీకి ఓట్లువేసి గెలిపించుకోవచ్చని, అయితే ఢిల్లీని మాత్రం కేంద్రమే పరిపాలిస్తుందని విమర్శించారు. కేవలం ఢిల్లీతోనే ఆగిపోదని, దేశంలోని ఇతర ప్రాంతాలు రాష్ట్రాలకు కూడా ఇటువంటి ఆర్డినెన్స్‌లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇదే ఆర్డినెన్స్‌లు రేపు మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లలో వచ్చినా ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు. గడచిన 21 ఏళ్లుగా ప్రధానిమోడీ అధికారంలో ఉన్నారని, గుజరాత్ సిఎంగా 12ఏళ్లు, ప్రధానిగా తొమ్మిదేళ్లు పనిచేసారని, కానీ తాను కేవలం ఎనిమిదేళ్లపాటు ఢిల్లీ సీఎంగా పనిచేస్తున్నానని అన్నారు. ఢిల్లీలో ఎనిమిదేళ్ల సిఎంగా తాను ఎక్కువచేసానో లేక 21 ఏళ్లలోప్రధానిమోడీ ఎక్కువచేసారో అధ్యయనంచేయాలని కోరారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎన్నో ఏర్పాటుచేసానని, ప్రజలకు ఉచితంగా వైద్యం అందించానని, చిన్నారులకు ఉత్తమ విద్యను చేరువ చేసామని, ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేసారు. అయితే మోడీ మాత్రం తాను ఉచితాలను అనుచితంగా పంపిణీచేస్తున్నట్లు విమర్శించారన్నారు. మోడీజి మొత్తం దేశాన్ని, మొత్తంకేంద్ర ప్రభుత్వాన్ని ఆయన స్నేహితునికి అప్పగించారని ఆరోపించారు. దేశరాజధాని సంక్షేమం కోసం వారుచేస్తున్న కృషిని అడ్డగించేందుకే డిప్యూటిసిఎం మనిష్ సిసోడియా, సత్యేంద్రజైన్‌ను అరెస్టుచేసారన్నారు. కానీ పార్టీకి వందమంది సిసోడియాలు, వందమంది జైన్లు వస్తారన్నారు. త్వరలోనే వారు విడుదలవుతారని, ప్రజలకు మంచిచేస్తారన్నారు.

అలాగే ర్యాలీలో ప్రధానిమోడీ డిగ్రీపైనా ఆయన ప్రస్తావన చేసారు. కొందరు సాధువులు ఆయన కుటుంబీకులకు చెప్పారని మీవాడు పెద్దరాజు అయిపోతాడని చెప్పారని ఆయన ఎద్దేవాచేసారు. ఇపుడు ఆరాజు పెద్దనోట్లరద్దుతెచ్చి దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీసా రన్నారు. కొందరు రెండువేల నోట్లు తీసుకురమ్మని కోరితే తెచ్చారని, ఇపుడు కొందరు అడిగారని రెండువేల నోట్లను రద్దుచేసారని, కొన్నాళ్ల తర్వాత మరికొన్ని నోట్లు రద్దుచే యాలనికోరితే అవికూడా చేస్తారని ఆయన ఎద్దేవాచేసారు. రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ కూడా ఆప్ మహార్యాలీలో పాల్గొన్నారు. ప్రధాని మోడీకి, కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.



## ఇమ్రాన్‌పై మరో భూ ఆక్రమణకేసు

### మాజీ ప్రధానిపై ఇప్పటివరకూ 140 కేసులు

**ఇస్లామాబాద్, జూన్ 11:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌పై మరో భూకుంభకోణం కేసు నమోదయింది. ఐదువేల కానాల భూమి అంటే 625 ఎకరాల భూమిని అత్యంత తక్కువధరలకే చట్టవిరుద్ధంగా దేశంలోని పంజాబ్ ప్రావిన్స్‌లో కొనుగోలుచేసారని ఆరోపణలు వచ్చాయి. దీనితో 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై మొత్తం 140 కేసులు నమోదయ్యాయి. ప్రధానిగా ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన తర్వాత గత ఏడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకూ భారీ సంఖ్యలోకేసులు నమోదుకావడం గమనార్హం. ఖాన్‌పై నమోదయిన కేసుల్లో ఎక్కువశాతం ఉగ్రవాదం, ప్రజల్లో హింసాత్మక వాదం రెచ్చగొట్టడం, ఆరాచకం దాడులు, దైవదూషణలు, హత్యాయత్నం, అవినీతి, మోసం వంటి కేసులే ఎక్కువ నమోదుచేసారు. పంజాబ్‌లోని అవినీతి వ్యతిరేకసంస్థ ఈకేసులు ఎక్కువభాగం నమోదయ్యాయి. ఇమ్రాన్ సోదరి ఉజమా ఖాన్ ఆమె భర్త పంజాబ్ మాజీ సిఎం ఉస్మాన్ బుజదార్‌లను కూడా ఈకేసులో నిందితులుగా నమోదుచేసారు. ఖాన్‌తోపాటు ఇతర అనుమానితులు 625 ఎకరాలబూమిని కారుచౌక ధరలకు కొనుగోలుచేసారని, పాకిస్థాన్ రూపాయిల్లో 13కోట్లకే కొనుగోలుచేసారని వాస్తవ ధర 600 కోట్ల రూపాయలుగా ఉందని అవినీతినిరోధకశాఖ ఏస్ వెల్లడించింది. రాజకీయ పరపతిని ఉపయోగించి 500కానాల భూమిని స్థానికులనుంచి లాక్కున్నారని, మూడేళ్లనుంచి అక్కడే ఉంటున్నవారిని ఖాళీచేయించి మరీ ఆక్రమించారని ఆరోపించింది. ఈ కేసులో ఉజ్మా,ఆమెభర్తను లాహోర్‌లోని జమన్‌పార్క్‌ప్రాంతంనుంచి అరెస్టు చేయాలని చూసారు. అయితే వారు తప్పించుకున్నారని, ఈకేసులో కీలక నిందితురాలు ఉజ్మా పేరిట ఐదువేల ఎకరాలభూమి ఉందని ఏస్ వెల్లడించింది. క్రికెట్ నుంచి రాజకీయాల్లోకివచ్చిన ఇమ్రాన్‌ఖాన్‌ప్రధానిగా పదవిచేపట్టి అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆయనపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం కేవలం అమెరికా నేతృత్వంలో జరిగిన కుట్ర అని రష్యా, చైనా, ఆఫ్ఘనిస్థాన్‌లపై స్వతంత్ర విదేశాంగ విధానం అవలంభించడంవల్లనే తనను గద్దెదించారని ఇమ్రాన్ అప్పట్లో ఆరోపణలు చేసారు.



## మళ్లీ కైసర్‌గంజ్ నుంచే ఎంపిగా పోటీచేస్తా

## కేంద్రంలో బిజెపికే మళ్లీ అధికారం

### కొందరు తిడుతున్నారు..మరికొందరు పొగుడుతున్నారు

### గోండా ర్యాలీలో రెజ్లింగ్‌చీఫ్ ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్

**గోండా(యుపి), జూన్ 11:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రాజకీయ జీవితంలో బిజీ అయ్యాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నరేంద్రమోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లపాలన విజయంతంగా పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహాసంకల్ప్ దివస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. 2024లో కూడా తాను ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్‌నియోజకవర్గంనుంచే పోటీచేస్తానని చెప్పారు. బాధ, కన్నీరు, మోసం, ప్రేమలపై ఒక కవితను కూడా చెప్పిన బ్రిజ్‌భూషణ్ ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తునన రెజ్లర్ల పేర్లు ప్రస్తావించకుండానే పరోక్షంగా మాట్లాడారు. కొన్నిసార్లు కన్నీళ్లనే తాగాల్సి రావచ్చని, బాధను అనుభవించాల్సి ఉంటుందని, విషాన్నే మింగాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, అన్నీభరిస్తేనే సమాజంలో మనుగడ సాగించగలమని నాప్రేమకు దక్కిన ప్రతిఫలం ఇదే అన్నారు. కొందరు నన్ను తిడుతున్నారు. పొగుడుతున్నారు. నాపేరే నిత్యం పలుకుతున్నారు అంటూ సాగిన ఈ కవితను 2024 ఎన్నికలకోసం బిజెపి నిర్వహించిన మహాసంపర్క్ అభియాన్‌సభలో బ్రిజ్‌భూషణ్ వినిపించారు. 2024లోకూడా కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపియేనని బ్రిజ్‌భూషన్ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో దేశం కోల్పోయిందంతా ప్రధాని మోడీ తీసుకువస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో 78వేల చదరపు కిలోమీటర్ల భారత భూమి పాకిస్థాన్ ఆక్రమించిందని, ఆనాడు జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానిగా ఉన్నారన్నారు. చైనా 1962లో దాడిచేసి 33వేల చదరపు కిలోమీటర్లు ఆక్రమించిందని, 19072లో పాకిస్థానీ ఖైదీలు సుమారు 92వేలమందిని భారత్ పట్టుకుందని బ్రిజ్‌భూషణ్ గుర్తుచేసారు. వీరందరిని అప్పగించేందుకు మాభూమిని మాకు అప్పగించాలన్న డిమాండ్‌పెడితే ఖచ్చితంగా మన భారత భూమి మనకు లభించేదని అనానరు. కాంగ్రెస్‌కు బదులుగా ప్రధానిమోడీ ఉండి ఉంటే కచ్చితంగా భారత్‌నుంచి ఆక్రమించిన భూమి మళ్లీ తిరిగి వచ్చేదన్నారు. కాశ్మీర్‌లో ప్రత్యేక అధికరణాలు రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం భవనాలు, రోడ్లు, వైద్యకళాశాలలు, యూనివర్సిటీలు, దేశీయంగానే రక్షణరంగ ఉత్పత్తి వంటివి వృద్ధిచెందుతున్నాయని పేర్కొన్నారు. అంతకుముందు ఐదో తేదీ ర్యాలీని నిర్వహించతలపెట్టినా భద్రతా కారణాల రీత్యా పోలీసులు అనుమతులు నిరాకరించడంతో గోండాలో ఈ ర్యాలీని నిర్వహించారు.

## ఒకే వేదికపై 2153 జంటలకు వివాహాలు

### మహావీర్ గోశాల సంస్థాన్ మహా కార్యక్రమం

**జైపూర్, జూన్ 11:** రాష్ట్రంలోని బారన్‌జిల్లాలో మహావీర్ గోశాల కల్యాణ్ సంస్థాన్ నిర్వహించిన సామూహిక వివాహాలు గిన్నిస్‌బుక్ ప్రపంచ రికార్డులకెక్కింది. ఒకేరోజు ఒకే వేదికపై 2153 జంటలకు సామూహిక పద్ధతిలో వివాహాలుజరిపించారు. సమాజంలోని పేద వర్గాలకు చెందిన వధూవరులను ఒకే వేదికపై ఒక్కటి చేసారు. వీరిలో అత్యధికశాతం 12 గంటల్లోనే జంటలు కాగా మరికొందరు 24 గంటల్లోనే దంపతులుగా మారారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ వివాహ వేడుక ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. మొత్తం 2143 జంటలు వివాహం జరిపించినట్లు సంస్థాన్ తెలిపింది.



రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్‌గెహ్లోత్, రాష్ట్ర మంత్రి గోసంరక్షణ శాఖ పర్యవేక్షకుడు ప్రమోద్‌జైన్ భయా లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 4286 మంది హిందూ, ముస్లిం మతాలకు చెందినవారు వివాహాలుచేసుకునేందుకు ఇక్కడకు వచ్చారు. వధూవరులు ఇద్దరూ పూలదండలు మార్చుకోవడంద్వారా ఈ వేడుకలు ప్రారం భం అయ్యాయి. వాటిలోపసుపు, ఎరుపు, గులాబీ పూలనను కూడా దండలుగా పంపిణీచేసారు. పూలదండలు మార్చుకున్న తర్వాత వీరిని రక్షణగా మండపం ప్రాంతానికి తీసుకువచ్చారు. ఆ తర్వాత వారు ఏడడుగులు నడిచి పెళ్లిప్ర మాణాలు చేసారు. ప్రతి జంటకు ఒక పురాణ వేదపండితుడి ఆధ్వర్యంలో వారి వారి ఆచారాలకు అనుగుణంగా పెళ్లి జరిపించారు. హిందూ పురోహితులు గాయత్రి పరివార్‌నుంచి రాగా ముస్లిం వధూవరులకోసం సమీప ప్రాంతాల్లోని ఖ్వాజీలను ఆహ్వానించారు. పెళ్లి పూర్తయిన తర్వాత రాజస్థాన్‌ప్రభుత్వం వీరికి సర్టిఫికేట్లు జారీ చేసింది. వారికి ప్రభుత్వం తరపుననే కాకుండా జైన్‌సంస్థాన్ తరపున ఆభరణాలు, టెలివిజన్, వంటపాత్రలు, రిఫ్రిజిరేటర్ వంటివి బహు మతులుగా వచ్చాయి. ఎక్కువమంది బారన్ జిల్లానుంచే వచ్చారు. 2002 నుంచి మహావీర్‌గోశాల కల్యాణ్‌సంస్థాన్ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కేవలం ఆరుగంటల్లోనే ఈ సామూహిక వివాహాల తంతును పూర్తిచేసారు. 24 గంటల్లో అత్యధికసంఖ్యలో వధూవరులు దంపతులుగా మారడం జరిగింది. గతంలో 963 మందికి ఇదే తరహాలో వివాహాలుజరిపించారు.



## నాలుగునెలల్లో నాలుగువేలకు పైగా మహిళల కిడ్నాప్


### పెరూలో అంతుచిక్కని అదృశ్యాలు

**లిమా,జూన్ 11:** పెరూ దేశంలో ఈఏడాది జనవరినుంచి ఏప్రిల్ మధ్యకాలంలోనే 3400 మంది మహిళలు అదృశ్యం అయ్యారని ఆదేశ అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. ఆమహిళలకు ఏమయింది, వారంతా ఎక్కవ ఉన్నారు. 2023 మొదటి నాలుగునెలల్లోనే 3406 మంది ఆచూకీ తెలియడంలేదని ఫిర్యాదులు అందినట్లు అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. వారిలో కేవలం 1902 మంది ఆచూకీ మాత్రమే తెలిసిందని, ఇప్పటికీ 1504 మంది ఆచూకీ లభించలేదని ఒక నివేదిక ప్రకటించారు. పెరూలో ఈ మహిళల గల్లంతు అంశం ఇపుడు తీవ్రస్థాయిలో ఉంది. దేశంలో మహిళలపరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఈ అదృశ్యం సంఘటనలు స్పష్టంచేస్తున్నట్లు అంబుడ్స్‌మన్ డిప్యూటీ ఇసాబెల్ ఓర్టిజ్ వెల్లడించారు. ఇలాంటి వాటిని పునరావృతంకాకకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి ఏటా ఇలాగే మహిళలు కనిపించకుండాపోతున్నారని డిప్యూటి వివరించారు. 33 మిలియన్ల జనాభా ఉన్న దేశంలో మహిళలపైనే ఎక్కువ అరాచకాలు జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆచూకీ తెలియని మహిళల్లో ఎక్కువభాగం కిడ్నాప్‌కు గురవుతున్నారని అన్నారు. 2022లో 5380 మంది మహిళలు ఎక్కువమంది టీనేజర్లు, బాలికలే దృశ్యం అయ్యారని, 2021లో నమోదయిన కేసులకంటే 9.7శాతం తక్కువ నమోదయి కొంత ఉపశమనం కలిగించిందని, అయినా కూడా ఇప్పటికీ మహిళల కిడ్నాప్‌లు అత్యంత ఎక్కువ సంఖ్యలోపెరూలో చోటుచేసుకుంటున్నాయన్నారు. వివిధ మహిళా ఎన్‌జిఒల వివరాలను బట్టిచూస్తే పోలీసులు, ప్రాసిక్యూటర్ కార్యాలయం అదికారులు దర్యాప్తులు సక్రమంగా చేయడంలేదని, పైగా ఈ మహిళలు వారంతట వారే స్వచ్ఛందంగా వెళుతున్నట్లు చెపుతున్నారని ఆరోపించారు.

## బ్రిటన్‌లో మండిపోతున్న ఎండలు

### సైనిక కవాతులో స్పృహతప్పిన ముగ్గురు సైనికులు

**లండన్, జూన్ 11:** బ్రిటన్ రాజధాని లండన్‌లో ఎండలు మండిపోతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు చేరుకోవడంతో సైనికులు కూడా ఆ వేడికి తాళలేక స్పృహ తప్పి పడిపోతున్నారు. బ్రిటన్‌లో వార్షిక ట్రూపింగ్ ది కలర్ సందర్భంగా యువరాజు విలియమ్స్ ఎదుట సైనికులు పరేడ్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు సైనికులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. చక్రవర్తి అధికారిక పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జూన్‌లో లండన్‌ట్రూపింగ్‌ది కలర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందుకోసం వార్షిక కవాతును కూడా నిర్వహిస్తారు. అందులోభాగంగానే ప్రిన్స్ విలియమ్స్ ఎదుట రిహార్సల్స్ చేస్తున్నారు. అదేసమయంలో వేడి ఎక్కువ ఉండటంతో ఆ వేడికి తాళలేక ముగ్గురుసైనికులు కుప్పకూలినట్లు బ్రిటన్‌మీడియా ప్రకటించింది. ప్రిన్స్ విలియం సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ట్వీట్‌చేసారు. ఈ ఉదయం కల్నల్ రివ్యూలో పాల్గొన్న ప్రతి సైనికుడికి కృతజ్ఞతలు అని ట్వీట్‌చేసారు.



సైనికులు విధినిర్వహణలోభాగంగా కవాతు సమయంలో ఉన్ని ట్యూనిక్స్, బేర్ స్కిన్ టోపీలు ధరించడంతో ఎండకు తాళలేకపోయారు. దీనితో స్పృహకోల్పోయిన ఆసైనికులకు వైద్యులు తక్షణ చికిత్స అందించారు. కాగా జూన్17న అంగరంగవైభవంగా జరిగే ఈ కార్యక్రమాన్ని కింగ్ ఛార్లెస్3 పర్యవేక్షిస్తారు.

## మణిపూర్ అల్లర్లలో 50 వేలమంది నిరాశ్రయులు

### 349 శిబిరాల్లో ఆవాసం, ఇప్పటికీ ఇంటర్నెట్ బంద్, మిలిటెంట్ల ఏరివేత కొనసాగింపు

**ఇంఫాల్, జూన్ 11:** మణిపూర్‌లో రెండుజాతులమధ్య రగులుతున్న వైరం కారణంగా విధ్వంస కాండ పతాకస్థాయికి చేరింది. రంగంలోకి ఆర్మీ దళాలు, అస్సాం రైఫిల్స్ దిగి హింసాకాండనున అదుపులోకి తీసుకువస్తున్నా నాలుగైదు జిల్లాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది.ఇప్పటివరకూ సుమారు 50వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 349 పునరావాస శిబిరాలను వీరికోసం ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర సమాచార మంత్రి డా.ఆర్‌కెరంజన్ వెల్లడించారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, కీలక ప్రాంతాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మిలిటెంట్ల ఏరివేత కొనసాగుతోందన్నారు. 53 ఆయుధాలు, 39 బాంబులను రికవరీచేసామన్నారు. అల్లర్లకారణంగా జాతీయ రహదారులు స్తంభించి పోయి నిత్యావసర సరుకులు రావడం గగనం అయినందున ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ధరలను అదుపుచేసేందుకు తక్షణ కార్యాచరణ అమలు చేస్తున్నామని,ఎన్‌హెచ్37ద్వారానే నిత్యావసరాలను రవాణాచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 35 వేల మెట్రిక్ టన్నుల నిర్మాణరంగ సామగ్రి, ఇంధనం, ఇతర నిత్యావసర ఉత్పత్తులను మణిపూర్‌కు తెచ్చామన్నారు. 2376 ట్రక్కుల్లో వీటిని రవాణా చేసినట్లు తెలిపారు. మొత్తం 242



బ్యాంకుశాఖల్లో 198శాఖలు పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌లు ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరక 990 ఆయుధాలు, 13,526ఆయుధ సామగ్రి ఇతర ఉత్పత్తులను ప్రభుత్వానికి అప్పగించినట్లు రంజన్ తెలిపారు. ఆయుధా లఅప్పగింతకు డ్రాప్పుఆక్స్‌లు ఏర్పాటుచేసామని ఇంపాల్ ఈస్ట్ ఎమ్మెల్యే ఇంటివద్దనే డ్రాప్‌బాక్స్ ఏర్పాటుచేసారన్నారు. దీనితో గుట్టుచప్పుడు కాకుండా మొత్తం 130 ఆయుధాలను అధునాతన ఆటోమేటిక్ రైఫిళ్లను కూడా అప్పగించినట్లు రంజన్ వెల్లడించారు. ఎమ్మెల్యే ఎల్‌సుశీంద్రో మైటీ ఇంటి వద్దనే ఒక పెద్ద షెడ్డు ఏర్పాటుచేసారని, తస్కరించుకుపోయిన ఆయుధాలన్నింటినీ ఇక్కడే ఉంచినట్లు తెలిపారు. మైటీతెగలు తమను ఎస్టీజాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఘర్షణలు మొదలయ్యాయి. కుకీ తెగలు వీరిని చేర్చడంపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నారు. అక్కడినుంచే హింసతో మణిపూర్ మొత్తం అట్టుడికిపోతోంది.

## అణువనరులు శక్తివంతమైతేనే ఒప్పందాల అమలు సాధ్యం

### ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమైనీ

**దుబాయి, జూన్ 11:** దేశంలోని అణు వనరులు పటిష్టంగా ఉంటేనే టెహరాన్ వివాదాస్పద అణు వ్యవహారంపై పశ్చిమదేశాలతో ఒప్పందం ఆచరణ సాధ్యమవుతుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖొమైనీ అన్నారు. పశ్చిమ దేశాలతో అణుఒప్పందం చేసుకోవడంలో తప్పేమీ లేదని, మన దేశంలోని అణు ఉత్పత్తిరంగ మౌలికవనరులు శక్తివంతంగా ఉంటేనే అది సాధ్యం కాగలదని ఆయన అన్నారు. ఐక్యరాజ్య సమితి అణుభద్రత వలయంలోనే టెహరాన్ అణు కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుందని ఖొమైనీ అన్నారు. గత యేడాది సెప్టె ంబరు నుంచి ప్రతిష్టంభనలో ఉన్న అణుసంపన్న ఆరుదేశాలతో కూడిన 2015 నాటి ఇరాన్ అణుఒప్పందాన్ని పునరుద్ధరించే విషయమై ఇరాన్–అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ విషయంలో అసమంజసమైన డిమాండ్లతో రెండువైపులా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయే తప్ప ఆశించిన ఫలితాలు లేవన్నారు. అమెరికా అప్పటి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో 2018లో అమెరికా అణు ఒప్పందం ఉపసంహరణకు ప్రతిచర్యగా 2019లో ఇరాన్ కూడా అణు ఒప్పందంలోని నియమనిబంధనల ను ఉల్లంఘించడం మొదలుపెట్టింది. అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయడానికి బదులుగా టెహరాన్‌లో అణ్వాయుధాలను అభివృద్ధిని కష్టతరం చేసేలా 2015నాటి ఇరాన్ అణు ఒప్పందం ఇరాన్‌ను చెందిన యురేనియం శుద్ధి కార్యకలాపాలకే పరిమితం చేసింది.

అయితే తాము అణ్వాయుధాలను సమకూర్చుకోవాలనుకుం టున్నట్లు వచ్చిన ఆరోపణలను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికా, ఇరాన్ మధ్యంతర ఒప్పందానికి చేరువవుతున్నట్లు వచ్చిన ఓ నివేదికను కూడా ఈసందర్భంగా రెండు దేశాలు నిరాకరించాయి. ఇరాన్‌పై ఉన్న అంతర్జాతీయ ఆంక్షల ఉపసంహరణకు బదులుగా టెహ్రాన్ తన అణుకార్యకలాపాలను నియంత్రించుకుంటుందని, ఈ మేరకు ఆ రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందం జరిగిందన్న నివేదికలు, ప్రచారాన్ని రెండు దేశాలు కూడా ఖండించాయి.

## నాభార్యపై వందమందికిపైగా దాడిచేసి హింసించారు

### జిల్లా ఎస్‌పికి జమ్ముకాశ్మీర్ నుంచి ఆర్మీజవాను ఫిర్యాదు

**చెన్నై, జూన్ 11:** రాష్ట్రంలోని తిరువన్నామలై జిల్లాలో తన భార్య నడుపుకుంటున్న షాపుపై కొందరు ఆగంతకులు దాడిచేసి విధ్వంసంచేసారని, అంతేకాకుండా తన భార్యను అర్ధనగ్నంగా చేసి సుమారు వందమందికిపైగా ఆమెపైకి లంఘించి విపరీతంగా కొట్టారని ఒక ఆర్మీజవాను తమిళనాడు డిజిపి, జిల్లా ఎస్‌పిలకు ఫిర్యాదుచేసాడు. అంతేకాకుండా ఆర్మీజవాను రూపొందించి విడుదలచేసిన వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక రిటైర్డ్ ఆర్మీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ త్యాగరాజన్, ఈ వీడియోను షేర్‌చేసారు. ఆర్మీజవాన్ హవల్దార్ ప్రభాకరన్ తన భార్యకు జరిగిన ఘోర అవమానాన్ని ఈ వీడియోలో వివరించాడు. ప్రస్తుతం ఆతడు జమ్ముకాశ్మీర్‌లో విధులునిర్వహిస్తున్నాడు. యతమిళనాడులో తన భార్య ఒక షాపును నిర్వహిస్తోందని, 120 మందికిపైగా అకారణంగా ఆమెను దాడిచేసి అర్ధనగ్నంచేసి మరీ కొట్టారని ఆరోపించారు. తాను ఇప్పటికే ఎస్‌పికి ఫిర్యాదుచేసానని, ఈకేసులో తాను న్యాయంచేస్తానని హామీ ఇచ్చారన్నారు. దుండగులు కత్తులతో వీరంగంచేస్తూ నా కుటుంబసభ్యులను బెదిరిస్తున్నారని తమిళంలో రికార్డుచేసిన వీడియోలో స్పష్టంచేసాడు. కందవాసాల్‌పోలీసులు ఈసంఘటనలో ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసారు. ఈ సంఘటనను పూర్తిగా ఎక్కువచేసి చూపిస్తున్నారని అన్నారు. జవాన్ భార్యతో వీరికి ఒక భూమి లీజు వివాదంపై ఘర్షణ జరిగిందని, రేణుగంబాల్ దేవాలయంకు చెందిన ఈభూమిలో లీజుపై ఈతని భార్య షాపును నిర్వహిస్తోందన్నారు. సొమ్ము తీసుకుని ఈ భూమిని తిరిగి ఇచ్చే ఒప్పందం ఫిబ్రవరిలోనే జరిగిందని,



జవాను భార్య, ఆమె తల్లి ఈ స్థలాన్ని ఖాళీచేసేందుకు తిరస్కరించారని, దీనితో ఘర్షణ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఈ మహిళను జవాను చెపుతున్నరీతిలో హింసించలేదన్నారు. అలాగే బిజెపి తమిళనాడు చీఫ్ కె అన్నామలై ఒక ప్రకటన విడుదలచేస్తూ తాను హవల్దార్‌తో మాట్లాడానని, జమ్ముకాశ్మీర్‌లో దేశరక్షణ విధులు నిర్వహిస్తున్న జవాను కుటుంబానికే రక్షణ లేకుండాపోయిందని ఆరోపించారు. వెల్లూరు ఆసుపత్రిలో చేరిన ఆమెనుపరామర్శించి ఆకుటుంబానికి తమపార్టీఅండగా నిలుస్తుందని ప్రకటించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 140, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,788

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్11:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 140 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,788కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,447మంది కోలుకోగా 2450 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,891 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,512కి చేరగా,80,20,803మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,719కి చేరింది.అందులో 68,33,476మంది కోలుకున్నారు.71,935మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,88,524కిచేరింది.అందులో 40,48,091మంది కోలుకున్నారు. 40,356 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,540కి చేరింది. అందులో 35,72,439మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 69.02 కోట్లమందికి వైరస్

### 68.90 లక్షలమంది మృతి

**జెనీవా, జూన్ 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచం మొత్తం 69.02 కోట్లమందికి కరోనాసోకి 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,616 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.64 లక్షలమంది చనిపోయారు. మరో 5640 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోటకుపైగా నమోదుకాగా మరో 24.12 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,211 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండా మరో 1.47 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.46 లక్షలమంది చని పోయారు. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,80,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44 కోట్లకుపైగా నమోదుకాగా 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,38,314 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# బిజెపి రాష్ట్రాల్లో పరిస్థితులు సరిచేసుకోండి

## నడ్డాకు సూచించిన మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వమని మాజీ మంత్రి, ఎంఎల్ఏ, వైకాంగ్రెస్ పార్టీ కీలక స్పోక్స్ మెన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిన్న కాళహస్తి బహిరంగ సభలో చేసి విమర్శలపై నాని తీవ్రంగా స్పందించారు.ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ ఏపీలో సీఎం జగన్ నాయకత్వంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు,అగ్రవర్ణపేదల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇప్పటి వరకు సరాసరి రూ.2,16,000 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో వేసామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నాలుగేళ్ళగా ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు.ఇలా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన ప్రభుత్వం ఏదనా ఉందంటే అది వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనన్నారు.నడ్డా మాట్లాడుతూ తాము చూసిన ప్రభుత్వాల్లో అత్యంత అవినీతిమైన ప్రభుత్వం వైకాంగ్రెస్ పార్టీ విమర్శించడాన్ని బట్టి చూస్తేనే ఆయనకు రాష్ట్రం విషయంలో ఎంత అవగాహన ఉందో అర్ధమైందన్నారు.ఢిల్లీ నుంచి ఏపీకి వచ్చి ఎవ్వరో చెప్పిన మాటలను బట్టీపట్టి మాట్లాడటం సరికాదన్నారు.ఒక పార్టీకి జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్ని నాని వ్యాఖ్యానించారు. మేము గట్టిగా ప్రశ్నించి అడుగుతున్నాం, ఏపీలో జరుగుతున్న అభివృద్ధి మీ పార్టీపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా జరుగుతుందా ?అన్నారు.ఏపీలో ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోయినా అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు.పైసా లంచం ఇచ్చే అవసరం లేకుండా మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. కర్ణాటకలో మీ ప్రభుత్వ అవినీతిని ప్రజలు గమనించారు,కాబట్టే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు.ఇవాళ పరిస్థితి చూస్తుంటే బీజేపె కాస్తా టీజేపిగా మారినట్లు కనిపిస్తోం దన్నారు. ఏదీ మాట్లాడినా ఆలోచించి మాట్లాడాల న్నారు. నడ్డాగారు మీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో పరిస్థితులు సరిచేసుకొండంటూ నాని వ్యాఖ్యా నించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏపీలో భారతీయ జనతా పార్టీ ఒక్క స్థానంలో కుడా విజయం సాధించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో విపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నాయి. పార్ల మెంట్‌లో మోత మోగిస్తున్నాయి, కేంద్ర ప్రభు త్వంపై అనేక ఆరోపణలు చేస్తున్నాయి. ఓ నడ్డా గారూ ,మీకు చేతనైతే మీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలపై విపక్షాలు సమాధానం చెప్పండంటూ పేర్ని నాని తీవ్రంగా విమర్శించారు.ఏపీ నేతల మాటలు కోటలు దాటుతాయని ,చేతలు మాత్రం తక్కువని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యాలు చేయ డంపై నాని స్పందిస్తూ హరీశ్‌కు చేతలు తక్కువనే కేసీఆర్ పక్కన పెట్టారన్నారు.ఏపీకి చెందిన ఇద్దరు నేతలు తీరు కారణంగా ఆ రాష్ట్రం ఇప్పుడు బొర్లా పడిందని హరీశ్ రావు మాట్లాడటం అతని అజ్ఞానానికి, చేతగాని తనానికి నిదర్శనమన్నారు. హరీశ్ రావు ఇలాగే సీఎం జగన్ గురించి మతితప్పి మాట్లాడితే తీవ్ర స్థాయిలో బుద్ధి చెబుతామన్నారు. హరీశ్‌రావు సర్టిఫికేట్ తమకు వద్దన్నారు.



# ఓవైపు కోతలు.. మరోవైపు వాతలు

## బిల్లులు ముట్టుకుంటే షాక్ : మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



వెంకటాపురంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టే పరిస్థితి వచ్చిందని, మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా విద్యుత్ చార్జీలు పెంపుపై వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ నివాసంలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి హయాంలో విద్యుత్ చార్జీలు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో ఒక్కసారి ప్రజలు చూసుకోవాలన్నారు. సీఎం జగన్‌రెడ్డి చర్యలతో విద్యుత్ రంగం కుదేలైందన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని విమర్శిం చారు. ప్రజలపై భారం మోపుతూ నాలుగేళ్లతో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం అవినాష్‌రెడ్డి, విజయసాయిరెడ్డి కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా విద్యుత్ రంగంలో చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు పెద్ద స్కామ్ అని రూ.10వేలు ఖరీదులేని ఈ మీటర్లను రూ.31 వేలకు కొనుగోలు చేయడం దారుణమన్నారు. మీ ధన దాహం వల్ల విద్యుత్‌చార్జీల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు కూడా ఊరూరా తిరుగుతూ విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నాలుగేళ్లలో 50 వేల కోట్లు ప్రజల నుంచి విద్యుత్ రూపంలో ముక్కు పిండి వసూలు చేశారన్నారు. పక్కనున్న రాష్ట్రాల్లో పెరగని విద్యుత్ చార్జీలు ఒక్క ఏపిలోనే ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. ఓవైపు విద్యుత్ చార్జీలు పెంచడమే కాకుండా, అప్రకటిత విద్యుత్‌కోతలతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ ప్రభుత్వాన్ని సాగనంపకపోతే, భవిష్యత్తులో ఇలాంటి భారాలు మరిన్ని మోయాల్సి వస్తుందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.

# ఆలయాలకు పూర్వవైభవానికి కృషి

## చండీహోమం మండపాన్ని పరిశీలించిన చైర్మెన్

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత పురాతన కాలం నాటి అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.ఆదివారం ఆయన ఆలయంలో పునర్నిర్మాణం జరుపుకున్న చండీ,రుద్రహోమ మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. వీటిని రూ.18లక్షలతో మరమ్మత్తులు చేసారు. గతంలో దక్షిణ ద్వారం పక్కనే ఉన్న చండీ,రుద్రహోమాల మండపాలను 50మంది జంటగా కూర్చొని హోమాలు జరుపుకునే విధంగా ఆధునీకరించారు. ఈ పనులు దాదాపు పూర్తి కావచ్చింది.సుమారు 25రోజుల్లో పనులు పూర్తి చేసారు.కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ మండపంలో గాలి వెలుతురు బాగా వచ్చేవిధంగా తీర్చి దిద్దామన్నారు. గతంలో ఇరుకు మండపంలో ఎంతో ఇబ్బంది పడుతూ పూజలు జరుపుకునే వారు. కనీసం ఐదారు జంటలు కూడా కూర్చోలేక పోయే వారని కానీ ప్రస్తుతం ఏకకాలంలో 50జంటలు ఇక్కడ హోమాలు జరుపుకునే అవకాశం కల్పించామన్నారు.

**నాలుగు ఆలయాలకు కుంభాభిషేకాలు:** ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణ నలుమూలల్లో ఉన్న నాలుగు ఆలయాలు, చక్రేశ్వరస్వామి, చల్లేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి ఆలయాల మరమ్మత్తులు పూర్తి అయ్యాయని వాటికి కుంభాభిషేకం జరుపుటకు సన్నాహాలు చేస్తున్నామని చైర్మెన్ వివరించారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద మండపాన్ని పడగొట్టి కొత్త మండపం నిర్మాణానికి మూడు ఇళ్ల స్థలాలను సేకరించాల్సి ఉందని ప్రతిపాదన అంచనాలను కమిషనర్ కార్యాలయానికి పంపామని వారి అనుమతి కోసం ఎదురు చూస్తున్నామన్నారు. నాలుగు ఆలయాలకుంభాభిషేకానికి సంబంధించి ప్రధానర్చాకులు సంబంధం గురుకుల్‌ను కోరా మన్నారు. ఆయన సుహూర్తం సూచిస్తే నాలుగు ఆలయాలకు ఒకేసారి కుంభాభిషేకం జరిపిం చుటకు సన్నాహాలు చేస్తున్నామని శ్రీనివాసులు వివరించారు.



చండీహోమ మండపాన్ని పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జన జాతర

## అధిక స్థాయిలో పూజలు: అభిషేకాలకు రద్దీ, పరిశీలించిన ఇఒ సాగర్‌బాబు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న ఇఓ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్తజనులు సతమతమయ్యారు. అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేలు దాటాయి. ఇక అభిషేకాలు వందదాటాయి. సాధారణ, ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా సుమారు 4వేలు దాటింది.

**బససదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటంలేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. అధికారులు అందించిన సమాచారం మేరకు నిత్యకళ్యాణం 5జరిగితే స్వామి అమ్మవార్ల అభిషేకంలకు 90మంది మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు27 రాహుకేతుదోష నివారణ పూజలు 5097 శ్రీఘ్రదర్శనం, ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు ద్వారా 3058మంది అధికారికంగా అధికారులు అందించిన సమాచారంమేరకు 30వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు వివరించారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆలయం నుంచిసుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

# బెజవాడలో దారుణం

## లేడీ బాక్సింగ్ కోచ్‌పై యువకుల దాడి, వారిపై మాచవరం పోలీసులు కేసు నమోదు

**విజయవాడ క్రైం,జూన్ 11,ప్రభాతవార్త:** బెజవాడలో మరో దారుణం వెలుగు చూసింది. లేడీ బాక్సింగ్ కోచ్‌పై ఒక హోటల్‌లో యువకులు మద్యం మత్తులో దాడికి తెగబడ్డారు. వారిని వారించడానికి వచ్చిన మరో కోచ్‌తోపాటు ఆమె సహాయకునిపై కూడా సదరు యువకులు దాడికి తెగబడటంతో సహాయకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఫిర్యాదు మేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. దీని కోసం లయోలా కళాశాలకు టెక్నికల్ ఆఫీసర్‌గా కృష్ణాజిల్లా పెనమలూరు మండలం, వణుకూరుకు చెందిన బాక్సింగ్ కోచ్ గూడూరు రమ్య వచ్చారు. వీరికి బస నిమిత్తం కళాశాల ఎదురుగా ఉన్న ఒక హోటల్‌లో గదిని కేటాయించారు. ఈనెల 9న కళాశాలకు వెళ్లేందుకు హోటల్ గది నుండి బయటకు వస్తున్న బాక్సింగ్ కోచ్ రమ్యతో పక్కగదిలో ఉన్న 6గురు యువకులు అసభ్యంగా ప్రవర్తించారు. ఆమె ప్రతిఘటించడంతో దాడికి దిగారు. ఇది చూసి వారిని వారించేందుకు యత్నించిన మరో లేడీ కోచ్,ఆమె సహాయకుడైన వినయ్‌పై కూడా వారు దాడికి తెగబడ్డారు. అతనిని గాజు డోర్‌కు కొట్టడంతో తలకు బలమైన గాయం అయ్యింది. అనంతరం రమ్యపై దాడికి తెగబడ్డారు. హోటల్ సిబ్బంది వచ్చి ఘర్షణను నివారించి దాడికి తెగబడ్డ 6గురు యువకులను పోలీసులకు అప్పగించారు.

యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గ్రహించారు. కేసు నమోదు చేసిన మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులు దీనిని గోప్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తోంది.

# బాపురంలో జంట హత్యలు

## అత్త, భార్యను కడతేర్చిన అల్లుడు కేసు నమోదు చేసిన పోలీసులు

**కౌతాళం, జూన్11, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని బాపురం గ్రామానికి చెందిన తలారి హనుమంతమ్మ, ఆమె కుమార్తె మహాదేవిలను అల్లుడు బోయ రమేష్ అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బాపురం గ్రామానికి చెందిన బోయ తలారి హనుమంతమ్మ (45), బాపురం గ్రామంలో తలారిగా పనిచేస్తుంది. ఆమెకు ఒక్కగానొక్క కుమార్తె మహాదేవి(25) బాపురం వలంటీర్‌గా పనిచేస్తుంది. గత ఐదు సంవత్సరాల క్రితం మహాదేవిని ఈర్లదిన్నె గ్రామానికి చెందిన దస్తగిరికి ఇచ్చి వివాహం చేశారు. వ్యక్తిగత కారణలతో కొంతకాలానికే వారు విడిపోయారు. మహాదేవి రెండో వివాహం కర్ణాటక రాష్ట్రం టెక్కలకోటకు చెందిన బోయ రమేష్‌తో గత నెల రోజులక్రితం హచ్చోల్లి మఠంలో పెద్దలు వివాహం జరిపించారు. అయితే పెళ్లి అయ్యాక టెక్కలకోటలో ఉండాలని రమేష్ మహాదేవిని అడగగా గొడవ మొదలయ్యింది. తాను వలంటీర్‌గా బాపురంలో పనిచేస్తున్నాఉ ఇక్కడే కాపురం ఉండాలని ఆమె చెప్పగా, ఇరువురి మధ్య గొడవ పెద్దదయ్యింది.



సంఘటన జరిగిన ప్రాంతంలో మృతదేహాలను పరిశీలిస్తున్న ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

ఈనెల 9వ తేదీన రాత్రి గొడవ పడగా, బంధువులు సర్ది చెప్పి వెళ్లారు. అదేరోజు రాత్రి ఈ విషయంలో గొడవ పడి రమేష్ తన భార్య మహాదేవిని, అత్త హనుమంత్మని బలమైన వస్తువుతో తలలపై కొట్టి చంపాడు. శనివారం తలారి హనుమంతమ్మ అన్న అయిన అయ్యప్ప, ఆమె బంధువులు వారికి ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో ఇంటికి చేరుకున్నారు. ఇంటి కిటికీలో నుంచి చూడగా ఇరువురు నేలమీద పడి ఉండడం చూసి తాళం పగలగొట్టి చూడగా హనుమంతమ్మ, మహాదేవి రక్తపుగాయాలతో పడి ఉన్నారు. ముద్దాయి రమేష్‌పై అనుమానంతో కౌతాళం పోలీసులకు హనుమంతమ్మ అన్న అయ్యప్ప ఫిర్యాదు చేశాడు. సంసారం పెట్టే విషయంలోనే ఇరువురి మధ్య గొడవ జరిగిందని ఫిర్యాదు చేయగా కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

# విద్యను మించిన బలమైన శక్తి మరొకటి లేదు

## టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :**ఎవరినైనా అత్యంత ప్రతిభాశీలులుగా, ప్రభావ వంతులుగా చేయగలిగిన శక్తి విద్యకు మాత్రమే ఉన్నదని, విద్యార్థులు చదువులపట్ల అత్యంత శ్రద్ధ వహించటం ద్వారా ఉన్నతమైన స్థానాలకు ఎదగవచ్చునని టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిఆల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీమార్కండేశ్వరస్వామి వారి దేవాలయ వీధిలో గత 40 రోజులుగా వేసి సందర్భంగ అక్షర ప్రగతి ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ వేసవి విజ్ఞాన శిబిరం ఉచిత శిక్షణా తరగతుల ముగింపు సభను ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని విలువైన సందేశాన్ని అందించారు. ఫౌండేషన్ ఏర్పాటుచేసిన పరీక్షల ప్యాడ్స్, కలాలు, జామె ట్రీ పెట్టెలను బాలలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో దాతలు లిటిలేంజిల్స్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరీక్షల ప్యాడ్స్ వితరణగా అందజేసిన యాపిల్ శ్రీనివాస్, ఫౌండేషన్ ఆర్గనైజర్లు రచ్చా శ్రీను, గోసిక శ్రీను, గంజి కొండలు, శ్రీనివాసరావు, ప్రవచన పాంచజన్య డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, విశ్వభారతి డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జెల్లా తిరుపతిరావు, స్థానిక నాయకులు మేకా వెంకటేశ్వర్లు, రచ్చా రామారావు, రచ్చా వెంకట్, పాత్రికేయులు మెటికల శ్రీనివాసులు, అల్లి రవిచంద్, యలదండి శ్రీనివాసరావు, బేతు రంగా తదితరులు పాల్గొన్నారు.



అక్షర ప్రగతి ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**మిగులు విద్యుత్ రాష్ట్రాన్ని లోటుగా మార్చిన సిఎం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో సమస్యలను అధిగమిస్తూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో కూడిన పరిపాలనతో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దితే నేటి అసమర్థ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి లోట్ విద్యుత్‌తో, కరెంట్ కోతలతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఈపరిస్థితుల్లో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబూనటం దుర్మార్గమని, తక్షణమే విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకుని ప్రజలకు భారం పడకుండా చూడాలని టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛారిజ, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2022లో తొలిసారిగా పవర్‌హాలిడే ప్రకటించిందన్నారు. 2022 ఏప్రిల్‌లో రోజుకు 40-50 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడిందన్నారు. కరెంటుకోతలతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్కువ ఓల్టేజి విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు గం.9ల ఉచిత విద్యుత్ ఇస్తానని జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని అమలు పర్చటంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కనీసం మూడు, నాలుగు గంటల కరెంటు కూడా సరఫరా జరుగటంలేదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు కారణంగా 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతోందన్నారు. ప్రతి ఎస్‌సి, ఎస్‌టి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయారన్నారు. విద్యుత్‌ను యూనిట్ నాలుగు రూపాయల నుండి ఏడు రూపాయల వరకు పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని, అసలు రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందా అంటూ ఎద్దేవా చేశారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, గొట్టే నాగరాజు, మారేపల్లి శౌరి, షేక్ మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

# ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :**ఎన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65)పై ఘోర ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఎలక్ట్రీషియన్ షేక్ బాబా కాలుకోల్పోయి చికిత్స పొందుతూ మృతి చెందగా మరొక యువకుడు నరేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. శనివారం రాత్రి ఈప్రమాదం జరిగింది. రామాపురం క్రాస్ రోడ్ నుండి షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి బైక్‌పై వస్తుండగా హైవేపై ఆర్‌టిఓ చెక్‌పోస్టు వద్ద రోడ్‌పక్కనగల ఐరన్ బోర్డును బైక్ ఢీ కొట్టటంతో ఇరువురు యువకులు ఎగిరిపడ్డారు. అప్పుడే వెనుకనుండి వస్తున్న లారీ బాబా కాలు మీదుగా పోవటంతో కుడికాలు తొడవరకు తెగిపోయి ఇరువై అడుగుల దూరంలో పడి పోయింది. పక్కనగల నరేష్‌కు గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో బాబాను ప్రభుత్వవైద్యశాలకు చేర్చగా చికిత్సపొందుతూ విజయవాడకు తరలిస్తున్న క్రమంలో కన్నుమూశాడు. బాబా కుటుంబ సభ్యులు,బంధువులు శోకసంద్రమంలో మునిగిపోయారు. చిల్లకల్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ బివి రామారావు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**లారీని ఢీకొట్టిన తెలంగాణ ఆర్టీసి లగ్జరీబస్సు**

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని హైవేపై వెంకటసాయి ఫుడ్‌ప్లాజా సమీపంలో జగ్గయ్యపేటకు వస్తున్న లారీని వెనుకభాగంలో తెలంగాణ ఆర్టీసి లగ్జరీబస్సు ఢీకొట్టింది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈప్రమాదంలో ముగ్గురు ప్రయాణీకులు గాయపడగా వారిని విజయవాడ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మిగిలిన ప్రయాణీకులను వేరొక బస్సుఏర్పాటుచేసి హైదరాబాద్‌కు పంపారు. టిఎస్ ఆర్టీసి బస్సు వైజాగ్ నుండి మియాపూర్ వెళ్తుండగా ఈప్రమాదం జరిగింది. డ్రైవర్‌పై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎస్ఐ బివి రామారావు తెలిపారు.


# మొదటి ఘాట్‌లో మళ్లీ టెంపో బోల్తా: తప్పిన పెనుప్రమాదం

**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరుని దర్శనం ముగించుకుని తిరుమల నుంచి తిరుపతికి తిరుగుప్రయాణమైన తమిళనాడు భక్తుల వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆదివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. మొదటిఘాట్‌లో తిరుపతికి దిగుతున్న టెంపోవ్యాన్ తమిళనాడు భక్తులతో ప్రయాణిస్తుండగా నాల్గవ మలుపువద్ద డ్రైవర్ వాహనాన్ని అదుపుచేయలేక బోల్తాపడింది. చిన్నపాటి గోడను ఢీకొంది. వ్యాన్‌లో వున్న ఏడుమంది భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. అంబులెన్స్‌చేరుకునేలోపు భక్తులు అలిపిరికి చేరుకున్నారు. బ్రేక్‌ఫెయిల్‌కావడంతో ఈప్రమాదం జరిగిందని తెలుస్తోంది. వ్యాన్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



## ఘాట్‌లో ప్రమాదాల నివారణకు

# 14న మహాశాంతి హోమం



**తిరుమల,జూన్ 11 ప్రభా తవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో వరుసగా జరుగుతున్న వాహనాల ప్రమాదాల నివారణకు టిటిడి ఇక మంచి కార్యక్రమానికి పూనుకుంది. ఇందుకోసం ముహూర్తం ఖరారుచేసింది. వరుసగా మొదటి ఘాట్‌లో జరుగు తున్న వాహనాల ప్రమాదాలను నివారించడానికి ఈనెల 14వతేదీ బుధవారం ఉదయం టిటిడి ఆధ్వర్యంలో తిరుపతికి దిగే మొదటిఘాట్‌లోని 7వ మైలువద్ద ప్రసన్న ఆంజ నేయస్వామి విగ్రహం వద్ద మహాశాంతి హోమం జరిపించనుంది. భక్తులైన యాత్రికుల భద్రత, మానవాళి శ్రేయస్సుకు 14వతేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ హోమం నిర్వహించేలాచూస్తారు. రెండు ఘాట్ రోడ్లలో భక్తుల శ్రేయస్సు, భద్రతకోసం టిటిడి ఈ విశిష్టహోమాన్ని జరిపి స్తోంది. నియంత్రణ లేని వేగంతో ప్రతిరోజూ తిరు మలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహ నాల ప్రమాదాలు వరుసగా జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌ల ను,రక్షణగోడలను ఢీకొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగి పోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో మొదటిఘాట్‌లో రక్షణగోడలు ఎత్తుపెంచడం, క్రాష్ బారియర్స్ ఏర్పాటు వంటివి చేపట్ట డంతోబాటు మహాశాంతి హోమం జరిపించేందుకు సిద్ధమైంది.

# రాష్ట్రంలో కళాకారులకు సమున్నత ప్రోత్సాహం



కవులను సన్మానించి జ్ఞాపికలను అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచందు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

- 500 మంది కవులతో రచించిన సురవరం తెలంగాణం
- మూడో కవితా సంపుటి ఆవిష్కరించిన మంత్రి
- సాహిత్యం ద్వారా ఉద్యమస్ఫూర్తిని అందించిన
- సాహితీవేత్తలు, కవులు, రచయితలు
- కవి సమ్మేళనంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం కవులకు, కళాకారులకు సమున్నత స్థానం కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణరాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... క్రియాశీల ఉద్యమకారుడు , గొప్ప కవి రచయిత బహుముఖ ప్రజ్ఞాశాలి మన సురవరం ప్రతారెడ్డి అని మంత్రి కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కవులకు, కళాకారులకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించిందని, అందుకే మన కవులు, కళాకారులను గుర్తుంచుకుని వారిని సన్మానం చేసుకోవడానికి నేడు సాహిత్య దినోత్సవం జరుపుకుంటున్నామని, తెలంగాణలో కీర్తిశేషులైన దిగ్గజ కవులు, రచయితలతో పాటు సమకాలిన కవులను సన్మానం చేసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యయమంలో ఎందరో సాహితీవేత్తలు, కవులు, రచయితలు వాటి సాహిత్యం ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని అందించారన్నారు. రాజకీయ సాంఘీక సంపాదకుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా రచయితగా క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. ప్రాథమిక హక్కుల గురించి పోరాడాడని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని ఆయన అన్నారు. తెలంగాణలో కవులే లేరు అన్న నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకుని గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని రచించారన్నారు. తెలుగు కవి, సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి అని ఆయన రచించిన విశ్వంభరా కావ్యం ప్రసిద్ధి చెందిందని, ప్రాచీన నాగరికత నుండి ఆధునిక నాగరికత వరకు విశ్వంభరా కావ్యంలో పొందుపరిచి ఉన్నట్లు మంత్రి సూచించారు. అంతకుముందు ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఇతర ప్రముఖులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం 500 మంది కవులతో రచించిన సురవరం తెలంగాణం 3వ కవితా సంపుటిని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ... సాహితీవేత్తలు, రచయితలు, కవులు భాషకు గుర్తింపుచేస్తు, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ఆర్థిక సామాజిక రంగాల అభివృద్ధికి సాహితీవేత్తలు తమ కవితలతో రచనలతో ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తారని ఆయన అన్నారు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనలు సురవరం ప్రతారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ నుండి అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శన, బాల భవన్ చిన్నారులతో వ్యవసాయ కళాశాల విద్యార్థులతో, వైద్య కళాశాల విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అంతకుముందు కవులు తమ కవితా గానంతో అలరించారన్నారు. 55 మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కవులకు ప్రశంసపత్రాలను, జ్ఞాపికలను అందజేసి వారిని సన్మానించినట్లు తెలిపారు.

ముందుగా బతుకమ్మ , డప్పు వాయిద్యాలు చెక్క భజన, గంగిరెద్దు వంటి వివిధ కళా ప్రదర్శనల ద్వారా మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచందు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డీఈవో గోవిందరాజులు, డీఐఈవో జాకీర్ హుస్సేన్, డాక్టర్ వీరయ్య, బలరాం, సురవరం ప్రతాపరెడ్డి, సి.నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు కృష్ణమోహన్‌రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, సూరి పేట వెంకటేశ్వర్‌రెడ్డి, చెన్నయ్య, రావుల పాటి సీతారం, సాహితీవేత్తలు , కవులు, రచయితలు, జిల్లా అధికారులు, వైద్య, వ్యవసాయ కళాశాలల విద్యార్థులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెంచ్ ఓపెన్ విజేత నొవాక్ జెకోవిచ్

### 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో నంబర్‌వన్ టైటిల్

**పారిస్:** సెర్బియా టెన్నిస్ యోధుడు, నొవాక్ జొకోవిచ్ కొత్తరికార్డు సృష్టించాడు. ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడోసారి సాధించాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోనొవాక్ జొకోవిచ్ 7-6, 6-3, 7-5తో నార్వే ఆటగాడు క్యాస్పర్ రూడ్‌పై ఘనవిజయం సాధించాడు. మూడు గంటల 13 నిమిషాలపాటుసాగిన ఈ పోరులో నొవాజ్ జొకోవిచ్ వరుస సెట్లలో క్యాస్పర్‌రూడ్‌పై గెలిచాడు. దీనితో పురుషుల సింగిల్స్ విభాగంలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌ముందువరకూ కూడా అత్యధిక గ్రాండ్ స్లామ్ టైటిల్స్ నెగ్గిన పురుషుల జాబితాలో స్పెయిన్ బుల్‌రాఫెల్ నడాల్‌తోకలిసి సంయుక్తంగా తొలిస్థానంలో నిలిచాడు. అయితే ఫ్రెంచ్ ఓపెన్ 2023ని నెగ్గడంతో 23 గ్రాండ్‌స్లామ్‌టైటిల్స్‌తో జొకోవిచ్ కొత్తచరిత్ర లిఖించాడు. నాడాల్ 22 టైటిల్స్‌తో రెండోస్థానంలోను, ఫెదరర్ 20 టైటిల్స్‌తోమూడోస్థానంలోను ఉన్నాడు. టైటిల్‌పోరును క్యాస్పర్ దూకుడుగా ఆరంభించాడు. ఆరంభంలోనే జొకోవిచ్‌సర్వీస్‌ను బ్రేక్‌చేసి లీడ్‌లోకి వచ్చాడు. అయితే తర్వాత జొకోవిచ్‌కూడా రూడ్‌సర్వీస్‌నుబ్రేక్‌చేసి స్కోరును సమంచేసాడు. తర్వాత ఇరువురుకూడా తమ సర్వీస్‌లను నిలుపుకోవడంతో మ్యాచ్‌ట్రైబ్రేక్‌కు దారితీసింది. తొలిసెట్‌లో రూడ్ అద్భుతంగా ఆడాడు. అయితేబ్రేక్‌పాయింట్స్‌ను సాధించలేకపోయాడు. ట్రైబ్రేక్‌లో జొకోవిచ్ అదరగొట్టాడు. రూడ్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా గెలిచి తొలిసెట్‌ను సొంతంచేసుకున్నాడు. టోర్నీలో జొకోవిచ్ ఒక్క అనవసర తప్పిదం కూడా చేయలేదు. ఇక రెండోసెట్‌నుంచి జొకోవిచ్ అదరగొట్టాడు. తొలిగేమ్‌లోనే రూడ్ సర్వీస్‌నుబ్రేక్‌చేసాడు. తర్వాత తన సర్వీస్‌లను నిలబెట్టుకుంటూ రెండోసెట్ సొంతంచేసుకున్నాడు. ఇక మూడోసెట్‌లోనూ ఇదే దూకుడుచూపించి ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచాడు. క్యాస్పర్‌రూడ్‌కు ఇది మూడో ఫైనల్ ఓటమికావడం గమనార్హం. రెండు సార్లుఫ్రెంచ్‌ఓపెన్; ఒకసారి యుఎస్ ఓపెన్ ఫైనల్‌లోరూడ్ తన ప్రనత్యర్థుల చేతుల్లో ఓడిపోయాడు. ఇక జెకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌ను పదిసార్లు గెలిచాడు. ఫ్రెంచ్‌ఓపెన్‌ను మూడుసార్లు గెలిస్తే వింబుల్డన్‌ను ఏడుసార్లు గెలుచుకున్నాడు. యుఎస్ ఓపెన్‌ను మూడుసార్లు సొంతంచేసుకున్నాడు. ఓవరాల్‌గా 23 టైటిల్స్‌తో పురుషుల సింగిల్స్ విభాగంలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన రెండోప్లేయర్‌గా సెరెనా విలియమ్స్‌తోకలిసి సంయుక్తంగా ఉన్నాడు. సింగిల్స్ విభాగంలో ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ మార్గరెట్ కోర్ట్ 24 గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌తో అత్యధిక టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా ఉన్నాడు.

## ప్రజాదర్బార్ ప్రచార ఆర్భాటమనడం మంత్రి కెటిఆర్ అవివేకానికి నిదర్శనం

- టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రజాదర్బార్ ప్రచార ఆర్భాటమని దాని అవసరం ఏమిటని, దాంతో ప్రజలకు ఒరిగేది ఏమిటి ఉండదని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడం ఆయన అవివేకానికి, అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఒకన ప్రకటన విడుదల చేశారు. మంత్రి కెటిఆర్ దుందుడుకు తనంతో మాట్లాడటం మానుకోవాలన్నారు. కెసిఆర్ ఒక ఆకు చదివితే, తాను రెండు ఆకులు చదివినట్లు మాట్లాడటం ఆయనకు అలవాటు అన్నారు. ప్రజాదర్భార్‌లో ప్రజలు కేవలం తమ పనులకే వస్తారనుకోవడం తప్ప దురభిప్రాయం అన్నారు. మిడిమిడి జ్ఞానముంతో మాట్లాడటం కంటే తగతంలో పిఎం, సిఎంల ప్రజా దర్భార్ల ద్వారా జరిగిన మేలను పరిగణలోకి తీసుకుని మాట్లాడాలన్నారు. ఎంతో మంది మేధావులు, వివిద రంగాలలోని నిష్ణాతులు ప్రజా దర్భారులో తమ సూచనలు, సలహాలు సిఎంకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఉన్న సిఎంలకు ప్రజా దర్భారుల ద్వారా ప్రజల నాడీ తెలుసుకోవడానికి, తమ ప్రభుత్వాల పనితీరు తెలుసుకోవడానికి, సరిదిద్దుకోవడానకి తద్వారా నూతన విధానాల అంకురార్పణ చేయడానికి దోహదపడేదన్నారు. కెసిఆర్ తనకు తాను సర్వజ్ఞుడిగా సర్వాంతర్యామిగా భావిస్తారు. ప్రజా దర్బారులు, అన్యుల సూచనలు అవసరం లేదని, ఆయన భావించవచ్చు. ఇది ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. గత జిహెచ్ఎంసి ఎన్నికల ముందు ప్రతివెయ్యి మందికి ఒక మరుగుదొడ్డి నిర్మించాలని, తాను ఆదేశిస్తే ఎక్కడిపడితే అక్కడ మరుగుదొడ్లు నిర్మాంచారని, అందులో 70శాతం పనిచేయడంలేని వంత్రి కెటిఆర్ ఇటీవల ఒక సమావేశంలో వెల్లడించారన్నారు. మున్సిపల్ మంత్రి ఆదేశించినా తాను వాటి నిర్మాణాన్ని ఎందుకు పర్యవేక్షించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. జంట నగరాల రహదారులపై హడావుడిగా వెలిసిన నాణ్యత లేని ఆ మరుగుదొడ్లు కెటిఆర్‌కు కనిపించడంలేదా? మంత్రిగా ఆయనకు బాధ్యతలేదా అంటూ ప్రశ్నించారు.

## మహావీర్ ఆస్పత్రికే స్థలం హక్కు పత్రాలు

### అందించిన మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** పేద ప్రజలకు మహావీర్ హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రశంసించారు. ఆదివారం మాసాబ్‌ట్యాంక్‌లో మహావీర్ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ లీజు స్థలంలో నిర్వహిస్తున్న హాస్పిటల్ స్థలాన్ని ఆ హాస్పిటల్‌కే కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన పత్రాన్ని మంత్రులు తలసాని, మహ మూద్ అలీలు హాస్పిటల్ చైర్మన్ మహేందర్ రాకాజీ, వైస్ చైర్మన్ సునీల్ కపాడియాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ 1974లో ప్రారంభించిన ఈ హాస్పిటల్‌లో పేదప్రజలకు అతి తక్కువ చార్జీలతో వైద్యపరీక్షలు, ఆపరేషన్‌లు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఒక్క ఈ హాస్పిటల్ మాత్రమే కాకుండా జైనసంఘ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి అండగా నిలుస్తున్నారని చెప్పారు. మహావీర్ హాస్పిటల్‌లో దేశంలో ఎక్కడా లేనివిధంగా 62 డయాలసిస్ మిషన్‌లు ఉన్నాయని, ఇక్కడ కేవలం 300 రూపాయలు మాత్రమే చార్జీ చేయడం జరుగుతుందని, ప్రైవేటులో 2వేల వరకు ఛార్జీ చేస్తారని పేర్కొన్నారు.



లీజు స్థలాన్ని మహావీర్ ఆస్పత్రికే కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన పత్రాన్ని ఆస్పత్రి చైర్మన్ మహేందర్ రాకాజీ, వైస్‌చైర్మన్ సునీల్ కపాడియాలకు అందజేస్తున్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీ

ఈ విధంగా ఎంతో సేవ చేస్తున్న మహా వీర్ హాస్పిటల్ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి 30 సంవత్సరాల నుండి లీజు చెల్లిస్తూ వస్తున్న మహావీర్ హాస్పిటల్ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఈ స్థలాన్ని వారికే కేటాయించామని మంత్రి వివరించారు.

అదేవిధంగా జైన సంఘ్‌కు ఆత్మ గౌరవ భవనం నిర్మాణం కోసం ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ విజ్ఞప్తిని మన్నించి హాస్పిటల్‌కు స్థలం కేటాయించడం పట్ల హాస్పిటల్ నిర్వాహకులు సిఎం కెసిఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, హాస్పిటల్ చైర్మన్ మహేంద్ర రాకాజీ, వైస్‌చైర్మన్ సునీల్ కపాడియా, సునీల్ వహేడే, మోతీలాల్, ఆశ, గింసిలాల్ జైన్, సుశీల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## నిప్పులు చెరుగుతున్న పప్పులు

### భారీగా పెరిగిన ధరలు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** సామాన్యులపై పప్పులు నిప్పులు చెరుగుతున్నాయి. కొంటే చేతులు కాలేటట్టు చేస్తున్నాయి. పప్పన్నం తిందామంటే మంట రేపుతోంది. వంట నూనెల ధరలు తగ్గు ముఖం పట్టాయని సంతోషిస్తున్న సగటు జీవిపై ఇప్పుడు పప్పుల భారం భారీగా పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో 20 రోజుల క్రితం వరకూ కిలో 120 రూపాయలు ఉన్న కంది పప్పు ధర ఇప్పుడు ఏకంగా 140 రూపాయల నుండి 150 రూపాయలకు పెరిగింది. అలాగే మినప గుండ్ల ధర కిలోకు 130 రూపాయలకు చేరగా, మినపప్పు రేటు మరింత పెరిగింది.

మసూర్ దాల్ కూడా కిలో 70 రూపాయల నుండి ఏకంగా 100 రూపాయలకు పైగా పలుకుతోంది. వేరుశెనగ (పల్లీలు) రేటు కూడా 90 రూపాయల నుండి 130 రూపాయలకు ఎగబాకింది. ఇక సూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ షాపింగ్‌ల ద్వారా ప్యాకేజ్డ్ కంది పప్పు ధర అర కిలోకే 90 రూపాయల నుండి 95 రూపాయల ధర పలుకుతోంది. అంటే అటు ఇటుగా కిలో 200 రూపాయలుగా ఉంటోంది. అలాగే ఆర్గానిక్ పేరుతో ప్యాక్ చేసిన కంది పపుపన ధర 250 రూపాయల వరకూ అమ్ముడు పోతోంది. ఈ విధంగా పప్పు ధాన్యాలు, పల్లీల ధరలు పెరిగిపోవడంతో వంటింట పప్పులు ఉడకని పరిస్థితి ఏర్పడిందని సామాన్యులు వాపోతున్నారు.

# సాహిత్యం, సాహితీవేత్తలకు పెద్దపీట

- సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- కన్నులపండువగా తెలంగాణ సాహిత్య దినోత్సవ కవిసమ్మేళనం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నిరంగాల్లో అభిరుచి, పట్టు కలిగివుండడమే కాకుండా ఎంతో సాహిత్యప్రియుడని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటుచేసి సాహిత్యానికి, కవులు, రచయితలు, సాహితీమూర్తులు, వాగ్గేయకారులకు ప్రాచుర్యం, ప్రోత్సాహం అందిస్తూ భాషా ప్రాంతీయత, కుల మతాలకు అతీతంగా సాహిత్యానికి, సాహితీవేత్తలకు పెద్దపీటవేస్తూ పురస్కారాలతో ప్రముఖులను ఘనంగా సన్మానించి గౌరవించుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, ఆబ్కారీ శాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ గుర్తుచేశారు. మూడువారాల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తెలంగాణ సాహిత్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయిలో సాహిత్య దినోత్సవం సందర్భంగా తెలుగు, ఉర్దూ కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, ఆయా జిల్లాల్లోని కవుల కవితల ఆధారంగా ఉత్తమ కవులను ఎంపికచేసి త్వరలో హైదరాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఉత్తమ కవులను సన్మానించడం జరుగుతుందని ప్రకటించారు.



ప్రఖ్యాత కవులు ఆచార్య ఎన్.గోపి, సలావుద్దీన్ నయ్యలను ఘనంగా సన్మానిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మహమూద్‌అలీ, మామిడి హరికృష్ణ, గౌరీశంకర్, గోరటివెంకన్న, దీపికారెడ్డి తదితరులు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ సాహిత్య దినోత్సవం-తెలుగు, ఉర్దూ కవిసమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ, గౌరవ అతిథులు ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ ఉల్లా, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఖాజా ముజీబుద్దీన్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి, తెలంగాణ అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అయాచితం శ్రీధర్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి తెలుగు, ఉర్దూ పద్యకవితా, వచన కవితా గానాలతో కవిసమ్మేళానాన్ని, ఉర్దూ ముషాయిరాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించిన అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మహ్మూద్‌అలీ తదితర అతిథులతో కలిసి ప్రముఖ తెలుగు కవి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య ఎన్.గోపి, ఉర్దూకవి సలావుద్దీన్ నయ్యర్‌లను ఘనంగా సన్మానించారు. అలనాటి నుండి నేటివరకున్న మహాకవులను జిల్లాలవారీగా పేరుపేరునా గుర్తు చేసు కుని నివాళులర్పించారు. గంగా జమున తహజీబ్‌గా సాగిన ఆయా వందమంది తెలుగు, ఉర్దూ కవులు కవితాగానాలతో కవిసమ్మేళనం కన్నుల పండువగా వెల్లివిరిసి వీనులవిందుచేసి ఆహుతులను తన్మయుల్ని చేశాయి.

## సోషల్ మీడియాలో అప్సర పెళ్లి ఫొటోలు వైరల్

### గతంలోనే ఆమెకు వివాహమైంది!..

### భర్తతో విభేదించి విడిపోయింది

### ఆ దిశగా పోలీసుల విచారణ

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), జూన్ 11, ప్రభాత వార్త :** సరూర్‌నగర్‌లో జరిగిన అప్సర హత్య కేసు మరో మలుపు తిరిగింది. బంగారు మైసమ్మ దేవా లయ పూజారి వెంకట సాయికృష్ణ ఈ నెల 3న అప్సరను హత్య చేసి సరూర్‌నగర్ ఎమ్మార్వో వెనక ఉన్న సెప్టిక్ ట్యాంకులో మృతదేహాన్ని పడేసిన విషయం విదితమే. అప్సర గర్భవతి అని నిందితుడు వెంకట సాయికృష్ణ పోలీసుల విచారణలో తెలిపారు. కాగా, వైద్యుల రిపోర్టు కోసం ఎదురు చూస్తున్నారు. అప్సర గర్భవతియా, కాదా అనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించగా, మృతురాలు అప్సరకు గతంలోనే వివాహమైందని సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్ కావడం పోలీసులకు తలనొప్పిగా మారింది. తమిళనాడుకు చెందిన వ్యక్తితో పెళ్లి జరిగిందని, భర్తతో విభేదాల వల్ల హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నివాసం ఉంటున్నది. ఈ నేపథ్యంలోనే పూజారి వెంకటసాయికృష్ణతో ప్రేమాయణం నడిపి వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో నిందితుడు ఆమెను హత్య చేసేందుకు పూనుకున్నట్లు పోలీసుల విచారణలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారా వస్తున్న వివిధ రకాల ఫొటోలు నిజమైనవా, సృష్టించినవా అనేది ప్రశ్నార్థకంగా మారింది. పెళ్లయిన పూజారితో అప్సర మళ్లీ పెళ్లికి ఎందుకు సిద్ధపడిందనేది స్థానికంగా చర్చనీయాంశమైంది. అప్సర పెళ్లికి సంబంధించిన ఫొటోల గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



భర్తతో అప్సర (ఫైల్)

**సైకోలావ్యవహరించేవాడు..**

దేవాలయంలో పూజారి వెంకటసాయికృష్ణ సైకోగా వ్యవహరించేవాడని దేవాలయం సిబ్బంది తెలిపారు. రామాలయంలో, శివాలయంలో పూజారిగా పనిచేసిన సమయంలోనూ దేవాలయ యజమానులకు తెలియకుండా అక్రమ వసూళ్లకు పాల్ప డ్డారని వారు తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్నారనే రామాలయంలో అతన్ని వెళ్లగొట్టారని వివరించారు.

**హత్య చేయడం సరైనది కాదు: అరవింద్**

తమ దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పూజారి వెంకటసాయికృష్ణ భక్తురాలు అప్సరను హత్య చేయడం సరైనది కాదని ఆలయ చైర్మన్ ఆకుల అరవింద్‌కుమార్ తెలిపారు.పూజారి ఇటువంటి తలవంపు పనిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు.

## హిమాలయాలకు పాకిన మంత్రి కెటిఆర్ తల పొగరు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** చిన్నదొర కెటిఆర్‌కు తలపొగరు హిమాలయాలకు పాకిందని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. ప్రజాదర్బార్ పెట్టవద్దట! ప్రజల సమస్యలు ముఖ్యమంత్రికి చెప్పుకోవద్దట! అంటూ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్లా చేస్తే వ్యవస్థలో లోపం ఉన్నట్లే అన్నారు. లోపం వ్యవస్థలో కాదు కెటిఆర్, మీ చేతకాని పాలనే తెలంగాణకు పెద్ద లోపం అన్నారు. ప్రజాదర్బారు చేయాలంటే ప్రజలకు మంచి చేస్తామన్న నమ్మకం ఉండాలన్నారు. ప్రజా సమస్యలు తీర్చాలని మంచి మనస్సు ఉండాలన్నారు. ప్రజల మధ్య దర్బార్ పెట్టాలంటే దమ్ముదైర్యం ఉండాలన్నారు. అది లేకనే తొమ్మిది సంవత్సరాలుగా ఫాంహౌజ్‌కు పాలనకు పరిమితమైందన్నారు. అందుకే మీరు ఎక్కడ పర్యటికే అక్కడ మీ కార్లు వెంబడించి జనం కొడుతున్నారన్నారు. ఎక్కడి మీటింగ్ పెడితే అక్కడ నిల దీస్తున్నారు, మీరు చేతగాని దద్దమ్మలు అని తిడుతున్నారన్నారు. రాష్ట్ర సంపదను పందికొక్కులా మెక్కుతూ, జనం ఏమైపోతే మాకెందని చూస్తే దద్ద మ్మలు అన్నారు. పెన్షన్, రేషన్ కార్డు, పాస్‌బుక్‌లో పేరుమార్పుకోసం ముఖ్య మంత్రి వద్దకు రావొద్దట అన్నారు. దర్బారు పెడితే మీ దోపిడీలు బయట పడతాయని భయమని, మీ అవినీతిపై ప్రజలు ప్రశ్నిస్తారని వణుకు అందుకే ప్రజాదర్భారుకు మొహం చాటేసి, దొర ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యాడన్నారు.

## తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దళితులకు పెద్దపీట

- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** తొమ్మిది సంవత్సరాల మోడి పాలనలో దళితులకు పెద్ద పీట వేశారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం 12 మంది ఎస్సీ ఎంపిలకు కేంద్ర మంత్రి వర్గంలో చోటు కల్పించిందని, ఎస్సీ సమాజాన్ని అధికారంలో భాగస్వామ్యం చేసిందన్నారు. ఎస్సీలను వ్యాపారవేత్తలుగా చేసే లక్ష్యాలతో నరేంద్రమోడి ప్రభుత్వం స్టాండప్ ఇండియా పథకం ద్వారా 31.12.2022 నాటికి రూ.472కోట్ల రూపాయలను రుణాలు మంజూరు చేయగా, 1823 మంది స్సీలను దిగ్గజ వ్యాపారవేత్తలను చేసిందన్నారు. ఉపాధి అకవాశాలను మెరుగుపరిచి ఎస్సీల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ముద్ర యోజన పథకం దనఖవరా రూ.209.65కోట్ల రూపాయల ముద్ర రుణాలు అందించి 12, 466 మంది ఎస్సీ యువకులను వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్యేలు ఎవరెవరు కమిషన్లు తీసుకున్నారో వారే పేర్లు తన దగ్గర ఉన్నాయని స్వయంగా ప్రకటించి కెసిఆర్ అవినీతిఎమ్మెల్యేల లిస్టు ఇప్పటికీ ఎందుకు బయట పెట్టలేదన్నారు. ఈ రాష్ట్రంలో నేటికి 18లక్షల దళిత కుటుంబాలలో ఇంకా సుమారు 11 లక్షల కుటుంబాలు అంగుళం భూము లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని మూడు ఎకరాల భూమి ఇస్తే ఎస్సీలు సమాజంలో గౌరవం పొందుతారని ఎస్సీలను అగౌరపరచాలనే ఉద్దేశ్యంతో కెసిఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి పథకాన్ని అంతం చేశారన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రతి దళిత కుటుంబాన్ని మేల్కొలుపుతూ మోడి సుపరిపాలన, కెసిఆర్ విధానాలు తెలియజేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షులు గటూరు అంబేడ్కర్, గద్దల అంజిబాబులు పాల్గొన్నారు.



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా

# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌గా ఆస్ట్రేలియా




## జూనియర్ ఆసియాకప్ భారత్ కైవసం

### దక్షిణకొరియాకు షాక్ ఇచ్చిన భారత్ హాకీ జట్టు

**టోక్యో:** జపాన్‌లోజరిగిన మహిళల జూనియర్ ఆసియాకప్ హాకీ ఫైనల్‌లో భారత్ సంచలనం నమోదుచేసింది. అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ బాలికలు ఫోర్‌టైమ్ ఛాంపియన్స్ దక్షిణకొరియాకు సాక్ ఇచ్చారు. తుదిపోరులో టీమిండియా 2-1 గోల్స్‌తేడాతో దక్షిణకొరియాను కంగుతినిపించి తొలిసారి ఆసియాకప్ టైటిల్‌ను సొంతంచేసుకుంది. అన్నూ 22వ నిమిషంలో గోల్‌చేసి భారత్‌కు ఆధిక్యం అందించగా తతర్వాత దక్షిణకొరియా తరపున 25వ నిమిషంలో పార్క్ సియో ఇయాన్ గోల్‌చేసి స్కోరును సమంచేసింది.తర్వాత రెండో అర్ధభాగం 41వ నిమిషంలో నీలమ్‌డ్రాగ్‌ప్లిక్‌ద్వారా గోల్‌చేసి మరోసారి భారత్‌కు ఆధిక్యం అందించింది. దీని తర్వాత దక్షిణకొరియా విశ్వప్రయత్నాలుచేసినా భారత్ బాలికలు మంచి డిఫెన్స్‌తో వారిని కట్టడిచేసారు. రెండో అర్ధభాగం చివరినిమిషం వరకూ మ్యాచ్ రసవత్తరంగాసాగింది. అయినా సౌత్‌కొరియా బాలికలకు ఫలితం దక్కలేదు. దీనితో జూనియర్‌విభాగంలో భారత్ అమ్మాయిలు తొలిసారి ఆసియా ఛాంపియన్లుగా నిలిచారు. డబ్ల్యుటిసి 2023 ఫైనల్‌లోభారత్‌క్రికెట్‌జట్టు ఓటమితో దిగాలుగా ఉన్న అభిమానులకు హాకీ అమ్మాయిలు ఊరటనిచ్చారు. భారత్ మహిళల జూనియర్ హాకీ టీమ్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి.

## ఇవేం కెమెరాలు.. ఐపిఎల్ ఎంతో బెటర్

### గిల్ ఔట్‌కావడంపై స్పందించిన రోహిత్

**లండన్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోశుభమన్‌గిల్ ఔట్ అయిన తీరుపై టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. అంపైర్ తప్పుడు నిర్ణయం కారణంగానే గిల్ ఔట్ అయ్యాడని తెలిపాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఉపయోగించిన కెమేరాల్లో అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్ చూపించే టెక్నాలజీ లేకపోవడం ఏమిటని అసహనం వ్యక్తంచేసాడు. ఆదివారొంముగిసిన ఫైనల్‌లో సమిష్టిగా విఫలం అయిన టీమిండియా 209 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయి రన్నరప్‌గా నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత మీడియాతో మాట్లాడిన రోహిత్ గిల్ వివాదాస్పద రీతిలో ఔట్ కావడంపై స్పందించాడు. ఐపిఎల్‌లో 10 భిన్న కోణాల్లోచూపించే కెమేరాలున్నాయని,గిల్‌క్యాచ్‌ను అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్‌లో ఎందుకు చూపించలేదో ఇప్పటికీ అంతుబట్టడంలేదని రోహిత్ అసహనం వ్యక్తంచేసాడు. డబ్ల్యుటిసి విజేతను ఒక్కమ్యాచ్‌తో నిర్ణయించడం సరికాదన్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో ఈ ఛాంపియన్‌షిప్ విజేతను తేల్చడమే సరైన పద్ధతి అని అన్నాడు,. మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో డబ్ల్యుటిసి ఫైనల్‌నిర్వహించడం సరైన పద్ధతి. గడచిన రెండేళ్లలో మేం విదేశాల్లో మంచి విజయాలుసాధించాం. కనీసం 20 నుంచి 25రోజులు శిక్షణకు అవసరం అవుతుందని రోహిత్ పేర్కొన్నాడు. గతంలో ఇంగ్లండ్‌పర్యటనలో ఈవ్యవధి లభించడంతో విజయాలు రాబట్టామని, డబ్ల్యుటిసి ఫైనల్‌కు జూన్ నెల ఒక్కటే లేదని, ఇంగ్లండ్‌లోనే నిర్వహించాలనే రూల్‌కూడా ఏమీలేదన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా ఈమ్యాచ్‌నిర్వహించవచ్చున్నాడు. ఐసిసి ట్రోఫీ గెలవడంకంటే గొప్ప విషయం మరోటిలేదని, ఈ ఓటమితో జట్టులో ఉన్న ప్రతి ఒక్కరూ తీవ్రనిరాశకు గురయ్యారన్నాడు. గత తొమ్మిదేళ్లుగా కీలకమ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతున్నామని, వన్డేప్రపంచకప్ కోసం భిన్నంగా ఆలోచించాలని, టీమ్ ఎంపికపై సీరియస్‌గా ఫోకస్‌పెట్టాల్సిన అవసరం ఉందని రోహిత్‌శర్మ అన్నాడు.

## 209 పరుగుల తేడాతో భారత్ ఓటమి




**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్‌పై ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. అనేక మలుపులు తిరుగుతూ కొనసాగిన ఓవల్ టెస్టు చివరిరోజు భారత్ విజయానికి 280 పరుగులు అవసరం కాగా ఆస్ట్రేలియా విజయానికి ఏడు వికెట్లు అవసరం అయ్యాయి. మూడు వికెట్ల నష్టానికి 164 పరుగులతో ఐదోరోజు ఆటప్రారంభించిన టీమిండియా 234 పరుగులకే కుప్పకూలింది. దీనితో 209 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి టైటిల్ గెలుపొందిన రెండోజట్టుగా రికార్డులకెక్కింది. తొలిసెషన్‌లోనే భారత బ్యాటర్లు చేతులెత్తేయడం గమనార్హం. చివరిరోజు టీమిండియా విజయానికి 280 పరుగులు అవసరం కాగా కోహ్లీ, అజింక్యరహానె క్రీజ్‌లో ఉండటంతో భారత్ విజయంపై ధీమాతో ఉంది. పోరాడితే కనీసం మ్యాచ్‌డ్రా అవుతుందనిభావించారు. కానీ తొలిగంటలోనే భారత్ ఓటమి ఖాయం అయింది. ఒకే ఓవర్‌లో విరాట్‌కోహ్లీ 49 పరుగులవద్ద, రవీంద్రజడేజాను ఎలాంటిపరుగులు చేయనీయకుండానే స్కాట్ బోలాండ్ ఔట్‌చేసి భారత్‌ను దెబ్బతీసాడు. అజింక్య రహానె క్రీజులో ఉండటం ఓవల్‌లో అర్ధసెంచరీల హ్యాట్రిక్‌సాధించిన శార్దూల్‌ఠాకూర్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉండటంతో భారత అభిమానుల్లో ఏదో మూలన ఆశలున్నాయి. కానీ స్టార్క్ బౌలింగ్‌లో రహానె 46 పరుగులవద్ద వికెట్‌కీపర్ అలెక్స్ కేరీకి క్యాచౌట్ అయ్యాడు. ఆ కాసేపటికే శార్దూల్‌ఠాకూర్‌కూడా డకౌట్‌గా వెనుదిరగడంతో ఆసీస్ విజయం ఖాయమైంది. లియాన్ బౌలింగ్‌లో బంతిని గాల్లోకి లేపిన భరత్ (23) ఆతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి తొమ్మిదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లియాన్‌నాలుగు వికెట్లు పడగొట్టగా స్కాట్‌బోలాండ్‌కు మూడు, మిచెల్‌స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి.

ఓవల్ టెస్టులో టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఒదశలో 73 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయిన ఆస్ట్రేలియాను స్మిత్ 121, ట్రావిస్ హెడ్ 163 పరుగులతోభారీ భాగస్వామ్యం తెచ్చారు. దీనితో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులుచేసింది. బదులుగా భారత్ 296 పరుగులకే కుప్పకూలింది. ఒదశలో 71 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియాను జడేజా 48, రహానె 89, శార్దూల్‌ఠాకూర్ 51 పరుగులతో ఆదుకున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 270/8వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. దీనితో భారత్‌ముందు 444 పరుగుల లక్ష్యం వచ్చిపడింది. భారీ లక్ష్యఛేదనలో టీమిండియా ఘోరంగా విఫలం అయింది. దీనితో ఐసిసి ట్రోఫీలన్నీ నెగ్గిన తొలిజట్టుగా ఆసీస్ రికార్డు సాధించింది. ఇప్పటికే ఐదుసార్లు వన్డేప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలను, ఒక టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా డబ్ల్యుటిసి ట్రోఫీ కూడా గెలిచి మొత్తం తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఛాంపియన్‌గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ జట్టుగా నిలిచింది. ప్యాట్ కమిన్స్ టెస్ట్‌కెప్టెన్సీ తీసుకున్నాక ఆసీస్ వరుస విజయాలతో దైసుకెళ్లింది. యాషెస్ సిరీస్‌ను 4:0తో కైవసంచేసుకున్న ఆసీస్ టెస్ట్‌ల్లో నంబర్‌వన్ టీమ్‌గా నిలిచింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలవడంతోపాటు పాకిస్థాన్‌ను తన సొంతగడ్డపై ఓడించింది. ఇక భారత్‌పరంగా చూస్తే తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఘోరంగా ఓటమి పాలయింది. వీటిలో నాలుగుసార్లు ఫైనల్‌లో ఓడిన భారత్, మరో నాలుగుసార్లు సెమిఫైనల్‌లో వెనుదిరిగింది. ఒక్కసారే లీగ్‌దశలో ఇంటిదారిపట్టింది.

## హైబ్రిడ్‌మోడల్‌కు అంగీకారం

### శ్రీలంకలో పాక్,భారత్ మ్యాచ్‌ల నిర్వహణ

### ఐసిసి ప్రతిపాదనకు తలొగ్గిన పాక్‌బోర్డు




**దుబాయి:** ప్రపంచ క్రికెట్‌లో భారత్ పాకిస్థాన్‌మ్యాచ్‌లకు ఎంతోక్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రెండు ఈవెంట్లలో ఈ రెండు జట్లమ్యాచ్‌లను చూసే ఛాన్స్ ఉంది. కానీ ఇరుదేశాల క్రికెట్‌బోర్డుల సందిగ్ధత వల్ల వేదిక మారాల్సి వస్తోంది. తమ దేశంలోని వేదికలపై ఆసియా కప్‌లో భారత్ ఆడకపోతే తాము ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించబోమని పాకిస్థాన్ పేర్కొంది. పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను బిససిఐ అంగీకరించలేదు. దీనితో ఇరుజట్లమధ్య మ్యాచ్‌ను చూడలేమన్న భావన ఫ్యాన్స్‌లో కలిగింది. అయితే వాటన్నింటినీ పటాపంచలుచేస్తూ ఆసియా కప్, ప్రపంచకప్ టోర్నీల్లో ఇరుదేశాలపోరును చూసేఛాన్స్ కలిగింది. ఆసియా కప్‌కోసం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌కు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై ఎసిసి ఛైర్మన్, బిసిసిఐ కార్యదర్శి జైషా మంగళవారం అధికారికంగాప్రకటిస్తారని అంచనా. ఆసియాకప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌లు శ్రీలంక వేదికగాను, మిగిలిన మ్యాచ్‌లనుపాకిస్థాన్‌లోను నిర్వహించేలా పిసిబి ప్రతిపాదనను తొలుత భారత్ సహా అన్నిదేశాలు వ్యతిరేకించాయి. పాక్‌లేకుండానే ఎలంకలో అన్ని మ్యాచ్‌లు నిర్వహించేందుకు బిసిసిఐ మొగ్గుచూపించింది. అదేవిధంగా ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించేందుకు పాక్‌కుఎలాంటి ఇబ్బం దులు లేవని పిసిబి వర్గాలుతెలిపాయి. ఐసిసి సిఇఒ జెఫ్ అలార్డిస్ ఛైర్మన్‌గ్రెగ్ బార్‌క్లే ఇటీవల పిసిబిఛైర్మన్ నజంసేథీతో భేటీ అయిన సంగతి తెలిసిందే.ఎలాంటి షరతులులేకుండా ప్రపంచకప్‌లో పాల్గొనేలా పిసిబిని ఒప్పించడంలో ఐసిసి సఫలీకృతం అయింది. హైబ్రిడ్‌మోడల్‌ను తొలుత పాక్‌మినహా ఎక్కువదేశాలు ఆమోదించలేదు. ఒమన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ పంకజ్ ఙ్మి ఆధ్వర్యంలో పరిష్కారం లభించింది. పాకక్ష్,నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతాయి. అలాగే భారత్ పాకిస్థాన్‌పోరుతోపాటు సూపర్‌ఫోర్‌లోని మ్యాచ్‌లను శ్రీలంకలోని పల్లెకేలె లేదా గాలె మైదానంలో నిర్వహించేందుకు అంగీకారం లభించిందని ఆసియా క్రికెట్‌బోర్డు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోటీలు సెప్టెంబరులో జరుగుతాయి.

## ఇంత చెత్తగా ఆడితే ఎలా గెలుస్తాం?

### హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్




**లండన్:** ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఓటమికి ఎలాంటి సాకులు లేవని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. మ్యాచ్‌జరిగిన ఐదురోజులు టీమిండియా బెస్ట్‌క్రికెట్ ఆడలేకపోయిందన్నాడు. జట్టు చెత్తప్రదర్శనే ఓటమికి ప్రధాన కారణం అన్నాడు.మ్యాచ్ తర్వాత తమ ఓటమిపై స్పందించిన ద్రవిడ్ ఓటమికి ఎవరినీ నిందించాల్సిన పనిలేదని, ఆస్ట్రేలియా మంచి ఆటతీరుతో ఛాంపియన్గఆ నిలిచిందని అన్నాడు. తమ జట్టు అన్నివిభాగాల్లో ఫెయిల్ అయిందన్నాడు. ఈ వికెట్‌పై 444 పరుగుల లక్ష్యం ఛేదించడం చాలా కష్టం అని అయితే గత రెండేళ్లలో కఠినపరిస్థితులనుంచే పుంజుకుని విజయాలందుకున్నామని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఈ తరహా భారీ లక్ష్యాలను ఛేదించాలంటే భారీ భాగస్వామ్యంకూడా అవసరమని, మాజట్టులో పెద్దప్లేయర్లు ఉన్నా ప్రత్యర్థి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వలేదన్నాడు. ఓవల్‌పిచ్ 469 పరుగులుచేయాల్సిన పిచ్ ఏమాత్రం కాదని, తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్ సక్రమంగా లేదని, సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్‌చేసినా కాస్త వైడ్‌గా వ్యడం ప్రత్యర్థికి కలిసొచ్చింది. పిచ్‌పై గడ్డి ఉండటంతో పాటు మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతోనే టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్నట్లుచెప్పాడు. మంచి ఆరంభమే వచ్చిన ఆ తర్వాతనే చేతులెత్తేసినట్లు చెప్పాడు. మాస్థాయికి తగ్గట్టు ఈ మ్యాచ్‌లో ఆడలేకపోయామని గత ఐదురోజుల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపించలేకపోయామని హెడ్‌కోచ్ అన్నాడు.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 30th June 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14